సాహితీ
గత వారంతో పుస్తకాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 252, పేజీలు : 12 వెల : 6.50

**శరద్‌పవార్ పిటిషన్‌పై 13న సుప్రీంలో విచారణ** 9లో

**నేను అధ్యక్షుడిగా ఉంటే ఇజ్రాయెల్‌పై దాడి జరిగేది కాదు: ట్రంప్**



# దిగ్బంధంలో గాజా

**సరిహద్దుల్లో ఆగని పోరు**

**ఇజ్రాయెల్‌కు అండగా అమెరికా, బ్రిటన్, ఇటలీ, జర్మనీ**

**గాజాస్ట్రిప్, ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతంలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం**

**ఇరువైపులా 1600 మందిపైగా మృతి**

**జెరూసలెం, అక్టోబరు 10:** పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ దాడులతో ఇజ్రాయెల్ ఉక్కిరిబిక్కిరవుతోంది. రెండు దేశాల మధ్య నెలకొన్న యుద్ధం తీవ్ర రూపం దాల్చుతోంది. హమాస్ దాడిని ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్ చేసే అన్ని ప్రయత్నాలకు తాము అండగా ఉంటూ మద్దతు ఇస్తామని అమెరికా సహా యూకె, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ దేశాలు తాజాగా ప్రకటించాయి. దాడులు, ప్రతిదాడులతో రెండు దేశాల్లోని ప్రభావిత ప్రాంతాలు దద్దరిల్లుతున్నాయి. ప్రధానంగా గాజా స్ట్రిప్, ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతంలో యుద్ధ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఇప్పటికే రెండు వైపులా 1,600 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు వేల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు. యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు పలు దేశాలు మద్దతు ప్రకటించాయి. ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా ≫2

# మహిళా, శిశుసంక్షేమానికి పెద్దపీట

## వ్యవసాయం, పాడి రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహార పంపిణీపై ప్రత్యేకదృష్టి: సిఎం జగన్




**విజయవాడ,అక్టోబరు10ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీ,శిశు సంక్షేమ కార్యక్రమాల అమలును అత్యంత ప్రాధాన్యతాంశంగా భావించాలని సిఎం జగన్ స్పష్టం చేసారు,మహిళా వ్యవసాయ కార్మికులు,పాడి ఆధారిత స్త్రీ శ్రామికులు, గృహిణిల ఆరోగ్య విషయంలో సంబంధిత అధికార యంత్రాంగం దృష్టిపెట్టాలన్నారు. ముఖ్యంగా శిశువుల ఆరోగ్య విషయంలో అంగన్ వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు.జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో జరుగుతున్న హెల్త్‌క్యాంపులపై వారికి అవగాహన కల్పించాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా రూపొందించిన క్రమంలో పిల్లలను ఎక్కువగా వీటిలో చేర్చాలన్నారు. ఇక్కడ పిల్లలలోని సృజనాత్మకంశాలకు ప్రాధాన్యతను ఇచ్చే దిశలో చర్యలుండాలన్నారు. వ్యవసాయం, పాడి రంగంలో మహిళల ఆలోచన విధానాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సిఎం జగన్ రాష్ట్రంలో స్త్రీ, శిశుసంక్షేమ కార్యక్రమాలపై నిరంతరం దృష్టిపెడుతున్నారు.ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ పలుమార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంలో సిఎం జగన్ ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్లమాధ్యమం కీలకంగా బోధన చేస్తామన్నారు.ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత, నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పోరేట్ విద్యా సంస్థలకన్నా మెరుగైన విద్యాపరిజ్ఞానాన్ని అందించే స్థితిలో పటిష్ఠంగా ఉంటాయన్నారు..అంగన్‌వాడిల్లో నాడు,నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకిత భావంతో వ్యవహరించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహరపంపిణీపై నాణ్యత, పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతుంది, లేనిది తెలుసుకోవడానికి ప్రత్యేక యాప్‌లను రూపకల్పన చేయాలన్నారు.తద్వారా సుస్థిర ప్రగతి లక్ష్యాలను సాధించవచ్చని అధికారులు గుర్తించాలన్నారు. అంగన్‌వాడీల్లో టాయిలట్ల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ≫2



# చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ 13కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో సుప్రీం కోర్టులో శాసన సభలో విపక్షనేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసి క్వాష్ పిటిషన్‌పై విచారణ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. అదే రోజు వాదనలను పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ధర్మాసనం నిర్ణయించింది.నేటి విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే,అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్ధ లూథ్రా సుదీర్ఘవాదనలు వినిపించారు.17-ఏ ప్రకారం చంద్రబాబును గవర్నర్ అనుమతిలేకుండా అరెస్ట్ చేయకూడదని వాదించారు. సిఐడితరపున ముకుల్ రోహత్గీ వాదించారు.చంద్రబాబు తరపు న్యాయవాదులు హరీష్ సాల్వే,అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్ధ లూథ్రాలు తమ వాదనల్లో 17ఏ సెక్షన్‌కు సంబంధించిన వివిధ అంశాలు,మరి కొన్ని విషయాలు, వివిధకేసుల్లో వచ్చిన తీర్పులను ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు.రఫేల్ కొనుగోళ్లపై యశ్వంత్



సిన్హా వేసిన పిటిషన్, అనంతరం దాఖలైన పలు కేసులపై వచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. రఫేల్ కేసులో జస్టిస్ కేఎం జోసెఫ్ ఇచ్చిన తీర్పుతో సహా వివిధ రాష్ట్రాల హైకోర్టు తీర్పులను కుడా ఈ సందర్భంగా చంద్రబాబు న్యాయవాదులు ధర్మాసనంకు వివరించారు. ఈ కేసులో సిఐడి తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు విన్పించారు.

2018మేలో ఈ కేసులో మెమో దాఖలు చేసారు. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు,అందుకు సంబంధించిన వివరాలు, డాక్యుమెంట్లు అన్నింటిని ముకుల్ రోహత్గీ ధర్మాసనం ఎదుట ఉంచారు. 2018 చట్ట సవరణ తరువాత చంద్రబాబును ఎఫ్ఐఆర్‌లో చేర్చినప్పటికి ఆ అంశాన్ని ప్రతీకార చర్యగా చూడకూడదన్నారు.చట్ట సవరణ కన్నా ముందు చంద్రబాబు కేసు ఉన్నందున ఈ అంశంలో17-ఏ వర్తించదన్నారు.జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం చంద్రబాబు, సిఐడి తరపు న్యాయవాదుల వాదనలను విన్నది.అనంతరం జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం కేసు విచారణను ఈ నెల 13కు వాయిదా వేసినట్లు ప్రకటించింది.ఆరోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఈ కేసులో వాదనలు వింటామని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం తెల్చిచెప్పింది.

**స్కిల్‌స్కామ్‌లో బెయిల్‌పై విచారణకు న్యాయమూర్తి నిరాకరణ** 2లో

# బాబు పిటి వారంట్ల విచారణ వాయిదా

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్‌రోడ్డు,ఫైబర్‌నెట్‌లో చంద్రబాబు పిటి వారెంట్లుపై విచారణనే విజయవాడ ఎసిబి కోర్టు వాయిదా వేసింది. ఇప్పటికే స్కిల్‌స్కామ్ కేసులో నిందితునిగా ఉన్న చంద్రబాబు నెలరోజులకుపైగా రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను.సిఐడి దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లు ఎసిబి కోర్టు నిన్న డిస్మస్‌చేసింది. ఇదే సందర్భంలో ఎసిబి కోర్టులో ఇన్నర్‌రింగ్ రోడ్డుఫైబర్‌నెట్ కేసుల్లో పిటి వారెంట్లును దాఖలు చేసింది.చంద్రబాబు ఈ రెండు ఆర్థిక నేరాల్లో కీలకంగా వ్యవహరించారని సిఐడి పిటిషన్లులో ఆరోపించింది. ఆయనను విచారించాల్సిన అవసరతను వివరించింది.మంగళవారం ఈ పిటిషన్లుపై విచారణ జరుగవలసి ఉంది.అయితే న్యాయమూర్తి వ్యక్తిగత కారణాలతో శెలవుపై వెళ్లారు.దాంతో పిటి వారెంట్లుపై విచారణను బుధవారానికి వాయిదా వేసారు,.ఇన్నర్‌రింగ్ రోడ్డుఫైబర్‌నెట్ కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించారు.అయితే వాటిని ఎపి హైకోర్టు సోమవారం కొట్టివేసింది.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు ఎసిబి కోర్టు బెయిల్ పిటిషన్ డిస్మిస్ చేయడంతో ఆయన తరపు న్యాయవాదులు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు ≫2

**ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో విచారణాధికారి మార్పు** 2లో

# ఇన్నర్ రింగ్‌రోడ్ కేసు లోకేష్‌ను ప్రశ్నించిన ఇడి

## నేడు మళ్లీ విచారణ



**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్ మంగళవారం సిఐడి విచారణకు హజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యలో లంచ్‌బ్రేక్‌తో సాయంత్రం అయిదుగంటల వరకు లోకేష్ సిఐడి కార్యాలయంలో అధికారులు విచారించారు,ఈ కేసులో నారా లోకేష్‌ను సిఐడి అదికారులు వరుస ప్రశ్నలనువేసి రాబట్టుకునే ప్రయత్నం చేసినట్లు సమాచారం.లోకేష్ న్యాయవాది సమక్షంలో జరిగిన ఈ విచారణలో ఆయన సిఐడి అధికారులతో తనకు తన కుటుంబానికి ఈ వ్యవహరంలో సంబంధం లేదని మొదట్లోనే ఖరాఖండిగా తెల్చిచెప్పారు. అయితే కొన్ని డాక్యుమెంట్ల పైన ఆయన సంతకాలను చూపి,పలు అంశాల్లో ఆయన ప్రమేయానికి సంబంధించిన అంశాలకు సంబంధించి లోకేష్ బదులు ఇచ్చే సందర్భంలో తడబడినట్లు సమాచారం. సిఐడి వేస్తున్న ప్రశ్నలకు తడబడిన లోకేష్ ఒక దశలో తన న్యాయవాదులను సంప్రదించి వారి సలహాలను అనుసరించి జవాబులు ఇచ్చినట్లు సమాచారం. ఐఆర్ఆర్‌కేసులో లోకేష్ ఏ-14గా లోకేష్ ≫2

# ఇడి విచారణకు హాజరైన నవదీప్

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** సంచలనం రేపిన టాలీవుడ్ డ్రగ్స్ కేసులో నటుడు నవదీప్ మంగళవారం కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఎదుట హాజరయ్యారు. ఇంతకు ముందు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) ఎదుట నవదీప్ హాజరవడం తెలిసిందే. అక్కడ నమోదైన కేసులో ఇడి విచారణ చేబట్టగా దీనికి సంబంధించి మరిన్ని వివరాలను సేకరించేందుకు ఈడీ అధికారులు నవదీప్‌కు తాఖీదులు ఇచ్చి మంగళవారం నాడు విచారణకు రావాలని ఆదేశించడం విదితమే. ఇడి తాఖీదులనేపథ్యంలో నవదీప్ మంగళవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఇడి కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఇడిఅధికారులు నవదీప్‌ను ప్రశ్నించారు. నవదీప్‌కు ముగ్గురు నైజీరియన్లలో సంబంధాలున్నాయని ఆరోపణలు రావడం తెలిసిందే. ఇదే సమయంలో రాంచంద్ అనే వ్యక్తి నుంచి నవదీప్ డ్రగ్స్‌ను ఖరీదు చేసినట్లు అభియోగాలు రావడం విదితమే. ఈ అంశాలతో పాటు మనీలాండరింగ్ కోణంలోనూ ఇడి అధికారులు పది గంటల పాటు నవదీప్‌ను విచారించారు. విచారణ సందర్భంగా నవదీప్‌కు సంబంధించిన మూడు బ్యాంకు ఖాతాలతో పాటు ఫోన్‌లో వున్న వివరాలను, నంబర్లను ఇడి అధికారులు సేకరించారు. దీంతో పాటు గతంలో అతను నడిపిన పబ్‌కు సంబంధించిన వివరాలు, అప్పట్లో జరిగిన లావాదేవీలు, భాగస్వాముల వివరాలను ఇడి అధికారులు సేకరించారు. నైజీరియన్ల డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులతో పాటు మనీలాండరింగ్ కేసుల్లోనూ నిందితులుగా వున్నట్లు తేలడం, వీరితో నవదీప్‌కు సంబంధాలు వున్నట్లు అభియోగాలు రావడంతో ఇడి విచారణకు ప్రాముఖ్యత ఏర్పడింది.




మంగళవారం మడకశిరలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న టిడిపి శ్రేణులు

# అభివృద్ధి నిల్.. అరాచకం ఫుల్

## కక్షసాధింపులే లక్ష్యంగా జగన్‌రెడ్డి నాలుగేళ్లపాలన: టిడిపి శ్రేణుల ధ్వజం

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 28వ రోజుకుచేరిన దీక్షలు

**అమరావతి, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అభివృద్ధి ప్రజల జీవితాల్లో అభ్యున్నతి లేని ఏకైక రాష్ట్రంలా ఆంధ్రప్రదేశ్‌ను జగన్‌రెడ్డి తయారు చేశారని, నాలుగేళ్లుగా కక్షసాధింపులు, దాడులు, దౌర్జన్యాలతోనే జగన్‌రెడ్డి పాలన సాగిందని టిడిపి శ్రేణులు ధ్వజమెత్తారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో రూపాయి అవినీతి నిరూపించలేక జగన్‌రెడ్డి ఆపసోపాలు పడుతున్నారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేయటం ముమ్మాటికీ కక్షసాధింపే అని అన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని లక్షలకోట్లు దోచుకుతిన్న జగన్‌రెడ్డి అందరూ తనలాగే వ్యవహరిస్తారని అనుకోవటం సిగ్గుచేటని టిడిపి శ్రేణులు హోరెత్తించారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 28వ రోజున రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో బయటకు రావాలని కోరుకుంటూ పూజలు చేశారు. ఏలూరు జిల్లా జికొత్తపల్లిలో గోపాలపురం పార్టీ ఇన్‌చార్జి, మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో శాంతియుత ఆందోళన చేపట్టారు.. రేపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగు యువత ఆధ్వర్యంలో మోర్తోట ముక్తేశ్వర ఆలయం వద్ద కృష్ణానదిలో జలదీక్ష చేపట్టారు.. దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పనవీడులో చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆభయ ఆంజనేయస్వామి వారికి పూజలు చేశారు. అనంతరం 'బాబుతో నేను' కరపత్రాలను అందజేశారు. శృంగవరపకోట నియోజకవర్గం లక్కవరపుకోట మండలం, ఖాసాపేటలో కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో బంగారమ్మతల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేవారు.. యలమంచిలి ≫2

# కృష్ణా జలాలపై పోరాడాలని సూచించిన చంద్రబాబు

**● బాబును జైల్లో పెట్టి బలహీన పరచాలనే జగన్ కుట్ర ● కక్షతోనే ఆయనపై అక్రమ కేసులు పెట్టారు ● జైల్లో చంద్రబాబుతో ములాఖత్ అనంతరం పిఎసి కమిటి చైర్మన్ పయ్యావుల కేశవ్**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 10, ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టులను, సాగునీటి రంగాన్ని ఈ ప్రభుత్వం నాశనం చేసో_ందన్న దానిపైనే చంద్రబాబు బాధపడుతున్నారని టిడిపి ఎమ్మెల్యే పిఎసి కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. కృష్ణా జలాల అంశంలో ప్రభుత్వ విధానంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరగనుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేసినట్లు పయ్యావుల కేశవ్ చెప్పారు. ఎపి తెలంగాణా రాష్ట్రాలకు కృష్ణా జలాల కేటాయింపుల పునం సమీక్ష అంశంపై పార్టీ గట్టి_గా పోరాడాలని చంద్రబాబు సూచించారని కేశవ్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబుతో నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి, పయ్యావుల కేశవ్ మంగళవారం సాయంత్రం 4గంటలకు ములాఖత్ అయ్యారు. అనంతరం కారాగారం బయట పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. జైల్లో ఉన్న చంద్రబాబును కళ్లెదురుగా చూడగానే బాదేసిందని చేయని తప్పుకు శిక్ష అనుభవించడం విన్నాను కానీ ఇప్పుడు కళ్లారా చూశాను. శిఖరం లాంటి వ్యక్తిని అలా చూసే సరికి బాధ కలిగిందన్నారు. కలిసిన వెంటనే క్షేమ సమాచారం, తన పరిస్థితి గురించి కాకుండా కృష్ణా జిల్లాల అంశంపై చంద్రబాబు మాట్లాడారని జైల్లో పెట్టి చంద్రబాబును వీక్ చేయాలి అని జగన్ పన్నాగం ఫలించలేదని ప్రస్తావించిన అంశాలు చూసిన తర్వాత అనిపించిందన్నారు. కృష్ణా జలాలపై పార్టీ యంత్రాంగం గట్టి పోరాటం చేయాలని అలసత్వం చేయకూడదని చంద్రబాబు చెప్పారని పార్టీ నేతలు ఎందుకు మీరు చొరవ చూపలేదని చంద్రబాబు ప్రశ్నించారన్నారు. కృష్ణా జలాలఅంశం ప్రజలు, రాష్ట్రానికి తీవ్రమైన నష్టం కలిగించేచర్య అని చంద్రబాబు అన్నారని తెలిపారు. కృష్ణా జలాల సమస్యలపై పార్టీ దృష్టి పెట్టాలని సూచించారని చంద్రబాబు తన మంచి చెడ్డల గురించి కాకుండా ప్రజల కోసం ఆయన మాటలు, ఆలోచనలు సాగుతున్నాయంటే మానసికంగా ఎంత దృఢంగా ఉన్నారో అర్థమవుతోందని, జైల్లో పెట్టి ప్రత్యర్థులు రాజకీయంగా, మానసికంగా దెబ్బ కొట్టాలని చూసినా చంద్రబాబు బలంగా తయారయ్యారని, రాష్ట్రంలో జరిగే పరిస్థితులను చంద్రబాబు అడిగి తెల్సుకుంటున్నారని, పార్టీకి కూడా దిశా నిర్దేశంతో పాటు ప్రజల సమస్యలపై పోరాడం ఆపొద్దని చెప్పారని, నన్ను జైల్లో పెడితే పెట్టారు కానీ ప్రజల సమస్యలపైనే మీ పోరాటం ఉండాలని సూచించారన్నారు.

చంద్రబాబు తనపై కేసుల గురించి ఆందోళన చెందడం లేదని రేపు కాకపోతే మరొకరోజైనా బయటకు వస్తానన్న ఆలోచనలో ఉన్నారని పార్టీ, రాష్ట్రం అనే ఆలోచనలోనే చంద్రబాబులో ఉన్న కాన్ఫిడెంట్ చూశాక మాలోనూ ధైర్యం వచ్చిందని కేశవ్ తెలిపారు. రాయలసీమ నుండి ఉత్తరాంధ్ర వరకూ ఏ ప్రాజెక్టునూ ఈ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లలేదని ఈ విషయంలో చంద్రబాబు పోరాడుతుంటే అరెస్టు చేశారని పయ్యావుల కేశవ్ అన్నారు. చంద్రబాబు పోరాటానికి వస్తున్న ప్రజా స్పందన చూసి అంగళ్లలో ≫2

**జనవరిలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు** 3లో



మంగళవారం న్యూఢిల్లీలోని ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియంలో ఆసియన్ గేమ్స్ పతక విజేతలతో ప్రధాని మోదీ

# అరాచకం ఫుల్

నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలో మాజీ ఎమ్మెల్యే పప్పల చలపతిరావు, యలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రిలేదీక్ష చేపట్టారు.. కర్నూలుపట్టణం నందికొట్కూరు రోడ్డులో గల వరసిద్ది వినాయకుని ఆలయంలో గౌరు చరిత వెంకటరెడ్డి దంపతులు పూజలు, అర్చన చేయించారు. రాజానగరంలో సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రత్యేక పూజలు చేశారు.. ఉంగుటూరు నియోజకవర్గ కేంద్రంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రెడ్డి సూర్యచంద్రరావు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం దీక్షా శిబిరం నుంచి వల్లూరమ్మ గుడి వరకు పొర్లుదండాలు పెట్టారు. అనకాపల్లిలో పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబికా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలోస్థానిక చర్చి, దర్గా, సాయిబాబా ఆలయంలోప్రత్యేక ప్రార్థనలు, దువా, పూజలు చేపట్టారు. పీలేరు టౌన్ తిరుపతి రోడ్డు చౌడేశ్వరి దేవి ఆలయంలో మండల టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ముత్యాలంపాడు శిఖామయంలో పోలిశెట్టూరు సత్యుడు బొండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు.. గుంతకల్లు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో వరసిద్ది వినాయకస్వామికి పూజలుచేయించి, వినూత్న రీతిలో ఆలయం మెట్టు మోకాళ్లపై నడిచి, గుంజీలు తీస్తూ నిరసన తెలిపారు.. నరసన్నపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దంపతులు మలగాం గ్రామంలోని చిన్నమ్మతల్లి, తూర్పు అమ్మతల్లి దేవత లకు సన్నాయి మేళంతో పెద్దఎత్తున ఊరేగింపుగా వెళ్లి మురాటలు సమర్పించి పూజలుచేశారు. తెనాలిలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో చిట్టిఆంజనేయస్వామి ఆలయంలో 'ప్రేయర్ బాబు' అనేకార్యక్రమంలో భాగంగా పూజలుర్పి హించారు. మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పూజలు జరిపించారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేశారు. రామాపురంలో టి.నగర్ శ్రీబాల త్రిపురసుందరి అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో (జోడు గుళ్లో) రాజమండ్రి రూరల్‌ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పూజలు జరిపారు. అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కైకవోలు జీవన్ హోమ్ చర్చిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. మచిలీపట్నం నియోజకవర్గంలో రిలేనిరాహార దీక్ష చేపట్టారు. కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పి ఫణికుమార్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల వెంకట కాంతారావు ఆధ్వరనయంలో నేతలు తలకిందులుగా నిలబడి నిరసన తెలిపారు.. మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వరనయంలో వడుసలమ్మదేవికి 101 కుండలతో పాదయాత్రగా వెళ్లి అభిషేకం చేశారు.

# శిశుసంక్షేమానికి పెద్దపీట

వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. సొంత భవనాల్లోనే కాకుండా అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీల్లో కూడా కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ మేరకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీల పిల్లల ఆరోగ్య పరిస్థితులపై విలేజ్ క్లినిక్కుల ద్వారా,ఆశా వర్కర్ల ద్వారా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ సచివాలయంలోని సంక్షేమ సహాయక కార్యదర్శి అంగన్‌వాడీల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలన్నారు.శారీరకంగా బలహీనంగా ఉన్న పిల్లలకు వైద్య సహాయమే కాకుండా,ఆ పిల్లకు పౌష్టికాహారం మరింత పెంపొందేలా తగిన ఆలోచన చేయాలన్నారు.దీని వల్ల రక్తహీనత,శారీరక బలహీనతలను మొదటి దశలోనే నివారించే అవకాశం ఉంటుందన్నారు.అంగన్‌వాడీలపై సూపర్‌వైజర్ల పర్యవేక్షణ జియోట్యాగింగ్ చేయాలన్నారు.స్త్రీల్లో అధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను అరికట్టాల్సివుంది.ఈ కార్యక్రమానికి సంబంధించి విశేష ప్రచారం జరుగాల్సిఉందన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ,వార్డు సచివాలయాల్లో,అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఈ పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు.పిల్లలకు ఇచ్చే ఆహారాన్ని అందించడం,శుభ్రతపై నిర్దేశించిన విధి,విధానాలతో ఎస్‌ఓపీ బుక్ అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు.ఇందుకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం.సంపూర్ణ పోషణ్ కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం జరుగాలన్నారు.తగిన ప్రచారలేక.విషయం తెలియక ఈ కార్యక్రమాల వినియోగం తగ్గకూడదన్నారు. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని, వదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80 లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనంతం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్డు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. స్త్రీ శిశు సంక్షేమాన్ని రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకుని పలు పథకాలు అమలు చేస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్ర కీలకమైందన్నారు.వ్యవసాయం,పాడితో సహ పలు రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం అధికంగా ఉందన్నారు.వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలన్నదే ఏపీ ప్రభుత్వం స్థిర నిశ్చయం అన్నారు.

# సూచించిన చంద్రబాబు

అల్లర్లు సృష్టించి కేసు పెట్టారు. తర్వాత నంద్యాలలో వేరే కేసులో ఆయనను అరెస్ట్ చేశారని కేశవ్ అన్నారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందడం వల్లే చంద్రబాబును కట్టడి చేయాలన్న ఆలోచనతో అక్రమంగా ప్రభుత్వం కేసులు పెట్టింది. టిడిపి నాయకత్వాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. ఎన్నికలకు ఆరు నెలలకు ముందు కేసులుపెట్టడాన్నిచూస్తే సమస్యలు సృష్టించేందుకే అన్న భావన ప్రజల్లో ఉంది. ఏపీని నీడ్స్ జగన్ అని ప్రచారం మొదలు పెట్టారని ప్రజలు కూడా వై అనే అడుగుతున్నారని పయ్యావుల అన్నారు. పోలవరం ముంచినందుకు, జాబ్ కేలండర్ ఇవ్వనందుకు రైతులను మట్టిలో కలిపినందుకు సాగునీటి ప్రాజెక్టును నీరుగార్చ చేసినందుకు వైఎస్ నీడ్స్ జగన్అంటున్నారు అని ప్రశ్నించారు. ప్రజలు ఎపి హేట్స్ జగన్ అంటున్నారు. వైజగ్ అనే గ్లోరిఫైడ్గా తనపైనానే జగన్ అనుమాన పడుతున్నారని కేశవ్ అన్నారు. ప్రతిపక్ష నేతలపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి అందర్ని వాళ్లలో బిజి అయ్యేలా చేయడమే జగన్ లక్ష్యం అని కేశవ్ అన్నారు. చంద్రబాబు అరెస్టు తనకు తెలియదని జగన్ అంటే నమ్మడానికి చంటి బిడ్డలు కూడా సిద్ధంగా లేరని చంద్రబాబును ఎందుకు అరెస్టు చేశారో స్కూలు పిల్లాడ్ని అడిగినా కక్షతోనే చేశారని చెపాడని చంద్రబాబు లోపల ఉన్నా రాష్ట్రాన్ని నడిపించగలడన్న నమ్మకం జనంలో ఉంది. పవన్ కళ్యాణ్ పైనా మానసిక దాడి చేసేం దుకు ప్రయత్నిస్తున్నారు. జైల్లో చంద్రబాబు భద్రతపై చర్యలు తీసుకోవాలి. దీనిపై కేంద్రాన్ని, న్యాయస్థానాన్ని కోరతామని పయ్యావుల కేశవ్ అన్నారు.


తెలంగాణ సిఎం కెసిఆర్ సతీమణి శోభ మంగళవారం తిరుమలేశుని దర్శించిన చిత్రం

## స్కిల్‌స్కామ్‌లో బెయిల్‌పై విచారణకు
# న్యాయమూర్తి నిరాకరణ

విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి: చంద్రబాబు తనను స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌పై తక్షణ విచారణకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిరాకరించింది.స్కిల్ స్కామ్‌కేసులో పిటిషన్ ఇవ్వాలని కోరుతూ చంద్రబాబు విజయవాడ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. నెల రోజులకు పైగా చంద్రబాబు ఈ కేసులో రాజమండ్రి కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో కొనసాగుతున్నారు. కేసులో తనను నిందితునిగా అన్యాయంగా రాజకీయ కక్షతో ఇరికించారని ఆయన ఎసిబి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు సందర్భంలో ప్రస్తావించారు. ఈ పిటిషన్‌ను విచారించిన తరువాత సోమవారం ఎసిబి కోర్టు న్యాయమూర్తి డిస్మిస్ చేశారు. దాంతో ఆయన తరపున న్యాయవాదులు హైకోర్టు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తక్షణం పిటిషన్‌పై విచారించి,బెయిల్ ఇవ్వాలని కోరారు. విచారణకు న్యాయమూర్తి నిరాకరించారు.ఇంత అత్యవసరంగా విచారణ జరపాల్సిన అవసరం ఏమున్నదని న్యాయమూర్తి చంద్రబాబు న్యాయవాదులను ప్రశ్నించారు.లంచ్‌మోషన్ పిటిషన్‌పై న్యాయమూర్తి నిరాకరించడంతో చంద్రబాబు బెయిల్ విషయమై రెగ్యులర్ పిటిషన్ దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. బుధవారం ఈ కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని చంద్రబాబు న్యాయవాదులంటున్నారు.

## ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో విచారణాధికారి మార్పు

విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి: చంద్రబాబు కీలకనిందితునిగా ఉన్న ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో కీలకములుపు చోటు చేసుకుంది.ఈ కేసులో ఏపీసీఐడీ విచారణాధికారిని మార్పు చేసింది.ఆ మేరకు విజయవాడ ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్‌ను దాఖలు చేసింది.వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇన్నర్‌రింగ్‌రోడ్డు వ్యవహారంలో గుత్తేదారులకు,ఇతరులకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రులు పి.నారాయణ,నారా లోకేష్ సహకరించారనే అభియోగాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి చంద్రబాబుపై పిటి వారెంటును సిఐడి విజయవాడ ఎసిబి కోర్టులో దాఖలు చేసింది. ఈ రోజు పిటి వారెంటుపై విచారణ వాయిదా పడిన నేపథ్యంలో కేసు విచారణాధికారిగా ఉన్న డీఎస్పీ విజయభాస్కర్‌ను సిఐడి మార్పు చేసింది.ఆయన స్థానంలో ఏసీపీ జయరామరాజును నియమించింది. ఈ విషయాన్ని సిఐడి విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో వెల్లడించింది.ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో ఇప్పటికే మాజీ మంత్రి నారా లోకేష్‌ను సిఐడి విచారిస్తోంది.

## విచారణవాయిదా

చేశారు. అయితే ఈ పిటిషన్‌ను తక్షణం విచారించేందుకు న్యాయమూర్తి నిరాకరించారు. దీంతో ఆయన తరపు న్యాయవాదులు రెగ్యూలర్ పిటిషన్‌ను దాఖలు చేస్తున్నట్టు సమాచారం! చం ద్రబాబు పిటి వారెంట్లుపై ఎసిబి కోర్టు ఉదయం 11గంటల తరువాత విచారణ చేపడుతుందని సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 11-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
ద్వాదశి సా.5.37, మఖ ఉ.8.45,
వ.సా.5.42-7.29
దు.ఉ.11.30-12.17
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

# లోకేష్‌ను ప్రశ్నించిన ఇడి

ఉన్నారు..ఈ కేసులో ఆయన అలైన్‌మెంట్‌లో మార్పు అనే అంశంలో ముందస్తు సమాచారం కలిగి ఉన్నారనేది అభియోగాల్లో ఒక్కటి.అందుకే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసం 'హెరిటేజ్ ఫుడ్స్'కు భూములు కొనుగోలు వ్యవహారం సాధించారని సీఐడీ అభియోగిస్తు oది.నేటి విచారణలో మొత్తం 49 ప్రశ్నలకు సీఐడీ అధికారులను లోకేష్ నుంచి బదులు తెలుసుకునే ప్రయత్నం చేశారు.పెద కాకాని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్ ఆధారంగా నారా లోకేష్‌ను సిఐడి అధికారులు ప్రశ్నించారు. ఏ-1 నిందితునిగా ఉన్న చంద్రబాబు ఉంచి రింగ్‌రోడ్డు అలైన్మెంట్‌లో మార్పు సమాచారం మీకుందా అని సిఐడి లోకేష్‌ను ప్రశ్నించిన సందర్భంలో అధికారులపై మండిపడినట్టు చెబుతున్నారు.లేని ఇన్నర్ రింగ్ రోడ్డు గురించి ఎందుకు తనని ప్రశ్నిస్తున్నారని లోకేష్ సీఐడీ అధికారులను ఎదురు ప్రశ్నించడంతో వారు కొన్ని డాక్యుమెంట్లు ఆయన ముందుంచారంటున్నారు. లింగమనేని రమేష్‌తో ఉన్న సంబంధాలు, మంగళగిరి,తాడేపల్లి, తుళ్లూరు పరిసరాల్లో భూములు ఎందుకు కొనుగోలు చేశారని సిఐడి ప్రశ్నించింది.నారా లోకేష్ సిఐడి ప్రశ్నలన్నింటికి దాదాపు తనకు తెలియదని స్పష్టం చేసినట్లు సమాచారం.నిజానికి లోకేష్‌ను సీఐడీ ఈ నెల 4 విచారించాల్సి ఉంది.ఆ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసింది.హెరిటేజ్‌తో సహ అనేక డాక్యుమెంట్లు అడిగింది.దాంతో ఆయన హైకోర్టును ఆశ్రయించడంతో లోకేష్‌ను అరెస్ట్ చేయవద్దని,ఆయనను నేడు(10న) విచారించాలని ఎటువంటి డాక్యుమెంట్లు కోసం ఆయనను వత్తిడి చేయవద్దని ఆదే శించింది. విచారణ సమయంలో లోకేష్ న్యాయవాదిని అనుమతించాలని ఆదేశించింది.హైకోర్టు ఆదేశాల మేరకు ఈ రోజు లోకేష్ విచారణకు హాజరయ్యారు.ఆయనను బుధవారం కూడా విచారణకు హాజరు కావాలని సీఐడీ నోటీసు ఇచ్చింది.

**భయపడను,నా పై కక్షసాధింపుతోనే కేసు**

సిఐడి విచారణ అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో 41ఏ సీర్పీసీ కింద తనకు నోటీసులను గత నెల30న ఇచ్చిందన్నారు.ఈ నెల 4న వారు విచారణకు రమ్మన్నారు. హైకోర్టు ఆదేశాలను అనుసరించి విచారణకు హాజరయ్యానన్నారు.ఈ విచారణలో ఇన్నర్‌రింగ్ రోడ్డుతో సంబంధంలేని అనేక ప్రశ్నలు సీఐడీ అధికారులు అడిగారన్నారు.ఇన్నర్‌రింగ్‌రోడ్డుకు సంబంధం లేని అనేక ప్రశ్నలు అడిగారు.కేవలం కక్షసాధింపు చర్యగా సీఐడీ ఈ కేసు పెట్టిందన్నారు.బుధవారం తాను పనులతో బిజీగా ఉంటానని చెప్పినా,మళ్లీ విచారణకు రమ్మందన్నారు.కచ్చితంగా విచారణకు హాజరవుతానన్నారు.తనపై తప్పుడు కేసులు పెడితే భయపడను అన్నారు. .ఐఆర్‌ఆర్ కేసులో తనను రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఇరికించారన్నారు.

# దిగ్బంధంలో గాజా

అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని ది ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అధికారిక నివాసం 10 డౌనింగ్ స్ట్రీట్, యూకే పార్లమెంట్ ది ప్యాలెస్ ఆఫ్ వెస్ట్ మినిస్టర్, ఫ్రాన్స్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్, ఆస్ట్రేలియాలోని సిడ్నీ ఒపెరా హౌస్ సహ చారిత్రక కట్టడాలపై ఇజ్రాయెల్ జెండాను, ఆ దేశ జెండా రంగులైన నీలం, తెలుపు వర్ణాలను ప్రదర్శించారు.

**ఇజ్రాయెల్ ప్రధానితో ఫోన్‌లో మాట్లాడిన మోదీ**

హమాస్‌తో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు భారత్ అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని ఆ దేశ ప్రధానమంత్రి నెతన్యాహుకు హామీ ఇచ్చానని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాదాన్ని అన్నిరకాలుగా భారతదేశం ఖండిస్తుందని మోదీ నొక్కి చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో భారతదేశ ప్రజలు ఇజ్రాయెల్‌కి అండగా నిలబడతారన్నారు. అన్ని విధాలుగా భారతదేశం ఉగ్రవాదాన్ని నిస్సందేహంగా ఖండిస్తుందని ప్రధాని మోదీ ట్విటర్ మాధ్యమంగా రాసుకొచ్చారు. అమెరికా, యునైటెడ్ కింగ్‌డ్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ దేశాలు ఇజ్రాయెల్‌కు తమ మద్దతు తెలియజేస్తూ హమాస్ చర్యల్ని ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ నుండి ఫోన్ కాల్ వచ్చిందన్నారు. ఇజ్రాయెల్‌తో పాటు పాలస్తీనాకు భారత్ మిత్రదేశమని, ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించడంలో సహాయం చేయడానికి తప్పనిసరిగా ముందుకు రావాలని భారత్‌లోని పాలస్తీనా రాయబారి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో మోదీ, నెతన్యాహూ మధ్య జరిగిన సంభాషణ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పాలస్తీనా విషయంలో భారత్ నుంచి ఎలాంటి స్పందనలేదు. హమాస్ దాడిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచింది.

## వార్తాఫలం

మేషం : సంతాన పురోభివృద్ది బాగుంటుంది. మంచి సమాచారం అందుకుంటారు.

వృషభం : ఉన్నత స్థాయి వ్యక్తులతో స్నేహాలు మరింత బలపడుతుంటాయి. యత్నాలు చేస్తారు.

మిథునం : నేర్పుగా వ్యవహరించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. మిత్రబృందాలతో చర్చలు సాగిస్తారు.

కర్కాటకం : భవిష్యత్తు బంగారుబాటగా కనబడుతుంది. క్రమకు అదృష్టం తోడవుతుంది

సింహం : ఇంటిలోని పెద్దలకు కావలసిన అవసరాలు సకాలంలో తీర్చి మానసిక ప్రశాంతతను పొందుతారు.

కన్య : నూతన వ్యక్తులతో పరిచయాలు దీర్ఘకాలిక మిత్రత్వానికి దారి తీస్తాయి.

తుల : నిపుణుల సంభాషణ పాటించి లాభపడతారు. సన్నిహితుల నుండి మానసిక ప్రశాంతత పొందుతారు.

వృశ్చికం : క్రమకు తగిన ప్రతిఫలాలను అందుకుంటారు. శుభవార్తలు అందుకుంటారు.

ధనుస్సు : మంచి మాటతీరుతో పదుగురి మెప్పును పొందుతారు. ఆర్థికంగా బాగుంటుంది.

మకరం : పుస్తక పఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

కుంభం : సౌందర్య సాధకాల పట్ల ఆసక్తిచూపుతారు. నూతన ఉద్యోగ ప్రయత్నాలు చేస్తారు.

మీనం : వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలా, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:10/10/23

| DAY - SINGAM SERIES Dr No:208 | DAY - KUIL SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.100000/- 341925 | 1st Prize Rs.100000/- 736859 |
| 2nd Prize Rs.7000/- 69497 | 2nd Prize Rs.7000/- 00569 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14981 24878 25593 46848 60172 | 17271 29528 30066 39777 41670 |
| 61402 72740 73728 83493 85399 | 70821 74901 95359 95427 98540 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1273 1655 2158 4043 4594 5254 5455 | 2819 5266 5344 5399 5743 7083 7094 |
| 5794 7395 9801 | 8519 9234 9856 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1146 1303 1731 1837 4226 4231 6125 | 2504 6464 6598 6702 6988 8307 8383 |
| 6361 8347 9698 | 8786 9405 9888 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0092 2087 4021 5194 6895 8252 9261 | 0187 1779 3601 5009 6958 8154 8687 |
| 0276 2120 4042 5469 6933 8255 9263 | 0305 1816 3624 5141 6966 8213 8885 |
| 0594 2127 4102 5524 6955 8439 9352 | 0333 1831 3732 5318 6971 8220 9261 |
| 0708 2514 4109 5624 7116 8485 9518 | 0420 1861 3867 5328 6973 8251 9318 |
| 0904 2713 4249 5696 7119 8496 9589 | 0426 1906 3940 5474 7244 8342 9383 |
| 0918 2765 4330 5828 7138 8514 9635 | 0439 2016 3999 5561 7419 8377 9410 |
| 0958 2816 4452 5999 7171 8630 9735 | 0458 2082 4031 5614 7497 8380 9713 |
| 1056 2892 4752 6056 7452 8695 9771 | 0772 2401 4052 5950 7498 8415 9728 |
| 1109 2991 4755 6107 7463 8751 9775 | 0853 2443 4147 5988 7507 8449 9769 |
| 1261 3048 4848 6164 7495 8777 9778 | 0885 2640 4234 6216 7817 8487 9816 |
| 1315 3049 4854 6181 7571 8808 | 0912 2761 4266 6489 7618 8503 |
| 1485 3131 4962 6440 7595 8960 | 1035 2817 4518 6563 7843 8505 |
| 1736 3586 4988 6759 7635 9116 | 1374 2931 4560 6581 7870 8510 |
| 1833 3773 5001 6861 7711 9118 | 1394 3119 4647 6735 7986 8647 |
| 1863 3947 5004 6881 8226 9189 | 1695 3481 4669 6859 8109 8684 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:10/10/23

| DAY - ROSA SERIES Dr No:208 | DAY - DEAR SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.100000/- 817304 | 1st Prize Rs.100000/- 153896 |
| 2nd Prize Rs.7000/- 86439 | 2nd Prize Rs.7000/- 29023 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00164 13462 19297 19662 28624 | 29645 33236 41782 61147 62767 |
| 34534 37054 37978 73102 82860 | 70282 76034 80079 84192 92019 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 5641 5766 5788 5844 6917 7125 7175 | 0343 0745 1771 1815 2243 3228 4285 |
| 7817 8478 9336 | 8082 8710 9943 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2210 3192 4236 4335 7203 8600 8647 | 0152 0276 0831 1035 2630 6218 6552 |
| 8852 9083 9835 | 7818 7981 9387 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1278 2680 3648 5549 7694 9136 | 0004 1592 2833 3593 5272 6938 8400 |
| 0187 1285 2797 3929 5563 7821 9298 | 0104 1615 2836 3679 5295 6993 8650 |
| 0321 1355 2806 3941 5812 7872 9395 | 0197 1632 3003 3790 5308 7105 8793 |
| 0327 1392 3020 4059 5825 7964 9543 | 0246 1662 3021 3813 5668 7156 8810 |
| 0362 1416 3036 4133 5852 8258 9563 | 0291 1836 3072 3900 5911 7196 8997 |
| 0516 1646 3151 4412 6155 8324 9622 | 0349 1933 3141 4077 6219 7199 9134 |
| 0731 2058 3266 4417 6364 8447 9644 | 0447 2058 3159 4125 6250 7338 9349 |
| 0813 2074 3295 4508 6442 8494 9848 | 0781 2122 3218 4138 6315 7396 9489 |
| 0909 2125 3344 4778 6600 8519 9922 | 0932 2277 3300 4407 6323 7439 9852 |
| 1093 2138 3394 4786 6887 8676 | 1006 2364 3323 4463 6400 7518 9882 |
| 1119 2312 3459 4800 7123 8970 | 1074 2382 3339 4546 6447 7785 |
| 1216 2417 3501 4827 7172 8996 | 1236 2465 3469 4873 6460 7858 |
| 1238 2421 3582 5049 7204 9081 | 1277 2504 3489 5007 6573 7954 |
| 1275 2530 3630 5291 7272 9093 | 1563 2637 3523 5134 6696 8001 |
| | 1580 2632 3586 5260 6744 8090 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:10/10/23

| DAY - THANGAM SERIES Dr No:208 | DAY - VAIRAM SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.100000/- 987139 | 1st Prize Rs.50000/- 193446 |
| 2nd Prize Rs.7000/- 38363 | 2nd Prize Rs.7000/- 96437 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06047 35724 41284 50923 63391 | 17288 24034 28107 28484 44025 |
| 67069 73736 81498 90305 95681 | 71651 71787 79740 96653 98149 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2931 3987 4970 5017 5566 5819 6021 | 0626 1872 2818 3813 4802 5537 6815 |
| 9491 9586 9874 | 7662 8652 9906 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1662 1703 2585 3405 4618 5611 6206 | 1288 1574 2354 2637 3318 5457 6051 |
| 6895 7864 9725 | 6975 7237 8770 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1526 3187 4751 6422 7823 9546 | 0015 1510 3420 4527 5909 7156 8885 |
| 0363 1597 3224 4812 6671 7828 9582 | 0019 1708 3608 4536 6047 7158 9131 |
| 0552 1793 3320 5022 6827 7839 9599 | 0154 1980 3739 4580 6054 7208 9277 |
| 0594 1872 3723 5120 7198 7895 9613 | 0278 2006 3757 4634 6063 7224 9313 |
| 0740 1927 3827 5166 7222 8033 9674 | 0355 2196 3771 4711 6124 7247 9346 |
| 0793 2017 3902 5510 7228 8105 9702 | 0425 2225 3810 4728 6176 7499 9566 |
| 0832 2240 4073 5548 7241 8187 9735 | 0477 2296 3866 4826 6281 7513 9397 |
| 0851 2280 4145 5640 7486 8200 9814 | 0540 2597 3894 5271 6336 7688 9525 |
| 0853 2575 4366 5737 7499 8449 9877 | 0629 2898 3946 5292 6342 7925 9542 |
| 0910 2653 4538 5756 7502 8537 9996 | 1095 2915 3996 5333 6394 7960 9998 |
| 1089 2805 4612 5765 7596 8560 | 1118 2814 4002 5547 6387 8115 |
| 1236 2842 4630 6080 7690 9121 | 1123 2866 4089 5740 6439 8131 |
| 1266 2923 4643 6230 7725 9162 | 1152 3018 4189 5753 6602 8319 |
| 1328 2943 4664 6423 7728 9213 | 1242 3382 4366 5805 6765 8426 |
| 1422 3042 4673 6365 7768 9352 | 1503 3389 4493 5907 6985 8521 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:10/10/23

| DAY - NALLANERAM SERIES Dr No:208 | DAY - MANI SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.50000/- 164713 | 1st Prize Rs.50000/- 258336 |
| 2nd Prize Rs.7000/- 83307 | 2nd Prize Rs.7000/- 86261 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00627 09225 13368 32898 43967 | 00125 27007 28848 33146 42971 |
| 45891 60685 87916 97367 97379 | 48559 52111 73569 74592 74956 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1104 2302 2928 3329 3366 3774 3996 | 2150 2670 2842 4206 4906 5198 7503 |
| 5793 6510 6549 | 7956 9210 9884 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0330 2723 6104 6702 6710 7130 8277 | 1303 1781 1792 1980 2702 3451 6643 |
| 8670 9247 9472 | 7063 7954 9924 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1689 3769 5161 6340 7266 9248 | 0106 1544 3536 4808 6133 7160 8681 |
| 0335 1806 3851 5253 6406 7568 9311 | 0279 1705 3623 4886 6183 7210 8823 |
| 0481 2142 4071 5369 6519 7729 9334 | 0314 1810 3768 4888 6207 7211 8850 |
| 0619 2189 4072 5371 6734 7738 9640 | 0409 1870 3774 4946 6227 7310 8879 |
| 0620 2199 4298 5485 6752 7743 9658 | 0584 1933 3795 5007 6270 7349 8918 |
| 0658 2578 4394 5540 6874 8038 9734 | 0781 1959 3953 5147 6312 7486 9165 |
| 0663 2588 4444 5744 6955 8090 9791 | 0794 2239 4056 5430 6379 7645 9377 |
| 0683 2688 4633 5777 6972 8125 9987 | 0820 2350 4178 5448 6403 7744 9410 |
| 0784 2794 4799 5780 6978 8225 9983 | 0931 2353 4250 5527 6409 7790 9587 |
| 0843 2878 4807 5849 7021 8524 | 1027 2502 4414 5541 6461 7944 9747 |
| 1004 3071 4875 5934 7040 8625 | 1028 2661 4446 5553 6558 8060 |
| 1255 3218 4959 6150 7141 8747 | 1075 2836 4546 5864 6597 8093 |
| 1269 3287 5072 6152 7218 8805 | 1097 2948 4579 5895 6664 8224 |
| 1356 3613 5113 6254 7224 9191 | 1098 3092 4634 5954 6668 8339 |
| | 1247 3450 4642 6081 6930 8500 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:10/10/23

| DAY - KUMARAN SERIES Dr No:208 | DAY - VISHNU SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.50000/- 523628 | 1st Prize Rs.50000/- 335909 |
| 2nd Prize Rs.7000/- 73406 | 2nd Prize Rs.7000/- 45318 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00843 13142 13465 27222 34803 | 06528 14896 21635 28478 32164 |
| 46355 73015 78323 79397 83220 | 49733 54608 84397 87329 89188 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2332 3373 4238 5346 5385 6324 6376 | 0747 1675 4182 5384 5676 6091 6123 |
| 6699 7344 9939 | 6427 9205 9292 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2513 3098 3597 5743 5986 7229 7409 | 3430 3600 4308 4543 4811 5441 5860 |
| 8117 9823 9969 | 7148 8531 9933 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0099 1294 2709 4021 5404 7310 9139 | 0246 1475 2886 4508 5535 7558 9141 |
| 0106 1322 2758 4127 5414 7342 9266 | 0416 1656 2904 4720 5638 7599 9166 |
| 0308 1396 2792 4148 5446 7478 9442 | 0477 1830 3447 4729 5722 7649 9171 |
| 0321 1556 2858 4292 5505 7677 9488 | 0621 1879 3570 4797 5808 7796 9315 |
| 0391 1566 2986 4303 5673 7710 9569 | 0704 1935 3613 4876 5834 7871 9651 |
| 0478 1784 3031 4314 5747 8017 9590 | 0733 2106 3784 4882 5991 8200 9714 |
| 0527 1878 3071 4384 5942 8272 9607 | 0776 2159 3884 4897 6074 8284 9844 |
| 0582 2075 3160 4423 5972 8281 9642 | 0831 2194 4098 4985 6335 8302 9965 |
| 0614 2124 3266 4469 6013 8451 9678 | 0866 2301 4101 5124 6339 8545 9996 |
| 0656 2176 3378 4680 6358 8498 9950 | 1041 2392 4147 5137 6350 8605 9996 |
| 0905 2180 3474 5077 6623 8577 | 1079 2469 4260 5305 6367 8615 |
| 0950 2301 3659 5184 6688 8583 | 1161 2473 4267 5385 6447 8620 |
| 0995 2409 3661 5219 7128 8686 | 1229 2533 4307 5402 6482 8683 |
| 1053 2443 3687 5319 7137 9006 | 1357 2763 4468 5497 7041 8705 |
| 1115 2664 3792 5387 7260 9033 | 1366 2878 4495 5507 7247 9066 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:10/10/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:208 | DAY - LION SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.50000/- 237938 | 1st Prize Rs.50000/- 725305 |
| 2nd Prize Rs.7000/- 61713 | 2nd Prize Rs.7000/- 58204 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 26338 26415 37550 48462 48987 | 14692 25583 36851 47741 58703 |
| 59379 72604 94282 94666 94972 | 69599 71402 71977 82756 93528 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0494 2072 3757 3865 3901 4725 5742 | 0163 1863 3304 6284 6735 6922 7633 |
| 6950 7389 9071 | 7716 8213 8988 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0415 2213 2557 3465 3638 5280 5776 | 0170 1605 2866 3036 3229 4838 4853 |
| 7074 8175 9972 | 5356 7950 8763 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1644 3405 4590 6095 7756 8969 | 0007 1175 2587 4300 5282 7302 8927 |
| 0061 1738 3482 4901 6259 7811 9092 | 0162 1300 2593 4392 5464 7308 9157 |
| 0256 1794 3543 4986 6264 7848 9161 | 0255 1304 2663 4395 5503 7358 9290 |
| 0267 2091 3609 5131 6397 7861 9369 | 0335 1362 2721 4530 5512 7394 9310 |
| 0486 2443 3669 5174 6710 8021 9389 | 0553 1396 2856 4537 5795 7470 9390 |
| 0654 2688 3849 5208 6794 8103 9445 | 0625 1464 2867 4546 5834 7654 9576 |
| 0678 2877 3869 5428 7012 8277 9746 | 0659 1499 2911 4601 6434 7724 9620 |
| 0686 2915 3932 5435 7048 8292 9907 | 0686 1666 2924 4670 6469 7737 9710 |
| 0731 2982 3950 5617 7155 8416 9900 | 0703 1755 3223 4945 6678 7768 9973 |
| 0941 2908 4290 5634 7171 8441 9946 | 0788 1776 3636 5126 6683 7859 9991 |
| 1093 2944 4306 5637 7213 8569 | 0881 1827 3740 5134 6848 8166 |
| 1122 3021 4325 5809 7390 8636 | 0964 1877 3819 5181 7066 8182 |
| 1428 3142 4359 5946 7718 8695 | 1066 1898 3856 5213 7092 8401 |
| 1496 3198 4411 5949 7730 8815 | 1115 2348 4095 5248 7097 8474 |
| 1628 3330 4529 5973 7745 8875 | 1151 2516 4226 5271 7128 8584 |

# జనవరిలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు



మంగళవారం రాజమహేంద్రవరంలో అంతర్జాతీయ తెలుగు మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న డా. గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు తదితరులు

## ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహణ

## ప్రధాన వేదిక, నాలుగు ఉప వేదికలపై తెలుగు వైభవ ప్రక్రియలు

## రాజమహేంద్రవరంలో 25 శకటాలతో శోభాయాత్ర

## ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు వెల్లడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆద్వర్యంలో శ్రీ రాజరాజ నరేంద్రులవారి పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల నీరాజనంగా వచ్చే ఏడాది జనవరి 5,6,7 తేదీలలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (గైట్) ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ మూడు రోజులు ఉదయం గం: 8:30ల నుండి మహాసభలు కొనసాగుతాయని ఆంధ్ర సారస్వత పరిషత్ అద్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు కె.వి.వి. సత్యనారాయణరాజు (చైతన్యరాజు), పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప ధవేజీలు మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు.

రాజరాజనరేంద్రుడు పట్టాభిషిక్తుడై వేయ్యేళ్లు పూర్తికావడం, నన్నయ్య తెలుగులో భారత రచన చేయడం నేపథ్యంలో అమ్మభాష తెలుగుభాషా వికాసం కోసం మూడు రోజులు పాటు తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నట్లు చైతన్యరాజు తెలిపారు. ప్రధాన వేదికతో పాటు మరో నాలుగు ఉప వేదికలపై వివిద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రోజుకు 40 వేల మంది చొప్పున మూడు రోజుల్లో సుమారు లక్ష మంది ఈ మహాసభల్లో పాల్గొని తెలుగుభాష పట్ల మమకారాన్ని చాటి చెబుతారని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా మహాసభల సాంస్కృతిక, సాహితీ వేదికల నిర్వాహణ జరుగుతుందని తెలిపారు. వెయ్యేళ్ల వైభవాన్ని చాటిచెప్పేలా నిర్వహించే అరుదైన అవకాశం మన తరానికి వచ్చినందుకు ఆనందించాలని ఆయన చెబుతూ అందుకే ఈ ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని చైతన్యరాజు కోరారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2022లో భీమవరంలో తొలి అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహించిందని, రెండవ మహా సభలు గైట్‌లో నిర్వహించడానికి చైతన్యరాజు ముందుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్ర మేవ జయతే అన్న నినాదంతో తెలుగుభాషలోని సుమారు 25 సాహితీ ప్రక్రియలపై ప్రముఖులతో సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వేలాదిమంది విద్యార్థులు తెలుగు సంస్కృతి, భారతీయతలపై సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు, జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు, పీఠాధిపతులు, చలనచిత్ర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పత్రికా సంపాధకులు, ప్రచురణ కర్తలు అతిధులుగా రానున్నట్లు గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు తీర్థయాత్రకు వచ్చిన అనుబూతి కలిగించేలా ఒక ప్రధాన వేదిక, నాలుగు ఉప వేదికలపై ఆ మూడు రోజులూ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు. గ్రంధాలు, ఆయుర్వేద, మిల్లెట్స్, కొండపల్లి, లేపాక్షి, ఏటికొప్పాక కళలు, తెలుగు వైభవం చిత్రప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోది, చిలక జోస్యం చెప్పేవాళ్ల దగ్గరనుండి అన్ని రకాల తెలుగు సంప్రదాయ కళలకు పెద్దపీట వేస్తామని గజల్ శ్రీనివాస్ తెలిపారు. సుమారు 70 దేశాలనుండి ప్రతినిధులు హాజరయే అవకాశం ఉందని, అలాగే రాష్ట్రేతర తెలుగు సంఘాలవారిని కూడా ఆహ్వానిస్తున్నామన్నారు. శ్రీ రాజరాజ నరేంద్రుల వారి పట్టాభిషేక సహస్రాబ్ది సందర్భంగా తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలతో వేయి కవితలతో వేయి మంది కవులతో సహస్ర కవితా నీరాజనం ఇవ్వనున్నామని నిర్వాహకులు తెలిపారు.

సదస్సులు, కవిసమ్మేళనాలతో కలిపి పాల్గొనేవారు 3 వేల మంది, సాంస్కృతిక కార్యక్రమాలు15 వేల మంది వీక్షించే సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. వివిధ సంస్థానాల ప్రతినిధులను ఆహ్వానించి పూర్ణకుంభ పురస్కారాలతో సత్కరించనున్నట్లు తెలిపారు. జనవరి 2న రాజమహేంద్రవరంలో 25 శకటాలతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. మొత్తం మీద తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి ముందే వచ్చిందా అన్నట్లు తెలుగు మహాసభలు సందడి చేయనున్నాయని ఆయన విశ్లేషించారు. త్వరలో తెలుగు మహాసభలు 2024 వెబ్సైట్ కూడా ప్రారంభమవుతుందని గజల్ శ్రీనివాస్ తెలిపారు. రెడ్డప్ప ధవేజీ మాట్లాడుతూ 1943లో నెలకొల్పిన ఆంధ్ర సారస్వత పరిషత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుభాషా వికాశానికి విశేషంగా కృషి చేసిందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణా సారస్వత పరిషత్ ఏర్పడడంతో ఆంధ్రప్రదేశ్‌కు సంబందించి గజల్ శ్రీనివాస్ ముందుకొచ్చి ఆంధ్ర సారస్వత పరిషత్ పునరుద్ధరించి 2017 నుండి వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కరోనా సమయంలో జూమ్ ద్వారా కవితల పోటీలు వంటివి నిర్వహించినట్లు తెలిపారు. పరిషత్ ఉపాద్యక్షులు కడిమెళ్ళ వరప్రసాద్ మాట్లాడుతూ చంటిపిల్లాడి దగ్గరనుంచి మహాకావ్యం రాసే పండితుని వరకు అందరికీ బాషే ముఖ్యమని, బాషే లేకుంటే ఏదీ సాధ్యం కాదన్నారు. రాజరాజనరేంద్రుడు, నన్నయ్యలు లేకుంటే తెలుగుబాష ఇంతగా వృద్ధి చెందేదికాదన్నారు. ఏ భాషకు లేని పద్య ప్రక్రియ తెలుగుభాష సొంతమన్నారు.

తీయనైన, మదురమైన తెలుగుబాషను సుసంపన్నం చేసుకోవడానికి అందరం కృషిచేయాలన్నారు. అనంతరం తెలుగు మహాసభల పోస్టర్లను విడుదల చేసారు.

మహాసభల సమన్వయకర్తలైన ప్రిన్సిపాల్ శర్మ, కేశిరాజు రాంప్రసాద్, బాబూశ్రీ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సిఎం కేసిఆర్ సతీమణి శోభకు శ్రీకాళహస్తీశ్వరుని క్యాలండర్‌ను అందిస్తున్న ఎంఎల్ఎ సతీమణి, కుమార్తె.

# శివయ్యసేవలో కెసిఆర్ సతీమణి

**శ్రీకాళహస్తి,అక్టోబరు 10 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ సతీమణి కల్వ కుంట శోభరావు పూజలు జరిపించుకున్నారు. ఆమెకు ప్రోటోకాల్‌మేరకు ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు ఆదేశాలతో డెప్యూటీ ఇఒ వెంకట సుబ్బయ్య, ఎఇఒలు సతీష్‌మాలిక్, ఏకేధనపాల్‌లు ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల సన్నిధిలో పూజలు చేయించుకున్న ఆమెకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. ఆమెకు ధర్మకర్తల మండలి సభ్యుడు మున్నారాయల్, శాసనసభ్యుడు బియ్యపు మదుసూదనరెడ్డి సతీమణి బియ్యపు వాణి, తనయ బియ్యపు పవిత్రారెడ్డి, కుమారుడు బియ్యపు అకర్షరెడ్డిలు స్వాగతం పలికారు.

ఆమెతో పాటు చంద్రగిరి శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మెన్ మోహిత్‌రెడ్డిలు ఉన్నారు. మంగళవారం ఆలయంలో రద్దీ ఓ మోస్తరుగా ఉంది. రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 3500 కాగా దర్శనం చేసుకున్న వారి సంఖ్య 20వేలు అని ప్రకటించారు.

## ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకోసం

# సిఎం జగన్‌కు ఆహ్వానం

## శ్రీశైలం దసరా ఉత్సవాలకూ రావాలని ఆహ్వానం



ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు సీఎం జగన్‌ను ఆహ్వానిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీకనకదుర్గదేవి దసరా ఉత్సవాలు ఈ నెల 15 నుంచి 23వ తేది వరకు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ శుభాహ్వాన పత్రికను అందజేసారు. తరువాత సీఎం జగన్‌కు దుర్గమ్మ ఆలయ అర్చకులు, వేదపండితులు వేదాశీస్సులు అందించారు. అమ్మవారి ప్రసాదాలను అందజేసారు. ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరవు తానని సిఎం జగన్ వారికి స్పష్టం చేసారు. విజయవాడ పశ్చిమ ఎంఎల్ఏ, మాజీ దేవాదాయ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఆలయపాలకమండలి అధ్యక్షులు కర్నాటి రాంబాబు, దేవాదాయశాఖ ఎస్పీ సీఎస్ కరికాలవన్, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారా యణ, ఈవో రామారావు ఉపముఖ్యమంత్రిని అను సరించి ఉన్నారు. ఈ కార్యక్రమానికి అనుసరణగా శ్రీశైలంలో శ్రీభ్రమరాంబ మల్లిఖార్జున స్వామివారి ఆలయంలో జరిగే దసరా ఉత్సవాలకు ఉపముఖ్య మంత్రి చేతుల మీదుగా సిఎం జగన్‌కు ఆహ్వాన పత్రికను అందజేసారు. శ్రీశైలం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీమలో రైల్వే భద్రతా పనులు

## 15 వరకు పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 10 ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు రైల్వే డివిజన్ తిరుపతి-కాట్పాడి-తిరుపతి సెక్షన్‌లో ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన రైల్వే ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన భద్రతా, రైళ్ల నిర్వహణ పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు పాసింజర్, మెమో, ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 15వ తేది వరకు రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి-కాట్పాడి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07659/07582 ప్రత్యేక పాసింజర్ రైళ్లతోపాటు, కాట్పాడి-జోలార్‌పేట-కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 06417/18 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను అక్టోబర్ 15 వరకు రద్దు చేశారు. అలాగే విల్లుపురం-తిరుపతి-విల్లుపురం మధ్య తిరిగే నెంబర్ 16854/53 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 15వరకు, కాట్పాడి- తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షజకంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# బిసిల నోరునొక్కడమే జగన్‌రెడ్డి లక్ష్యమా?

## మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులుపై వరుస కేసులు ఏంటి?

## ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం



**అమరావతి, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాలపై అరాచకాన్ని సృష్టిస్తున్న జగన్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నందుకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపై అక్రం కేసులు బనాయిస్తున్నారని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస కేసులు నమోదుచేస్తూ వేధింపులకు గురిచేస్తూ జగన్‌రెడ్డి పెత్తందారితనం మరోసారి రుజువుచేసుకున్నారన్నారు.. చంద్రబాబు అక్రమం అరెస్టుపై నిరసన తెలిపినందుకు అక్రమ కేసు పెట్టటం హేయమని పేర్కొన్నారు. అన్ని కేసుల్లోనూ కాలవనే మొదటి నిందితునిగా చేర్చిన పోలీసులు. శాంతియుత నిరసనలపై పోలీసులు కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను రెండుగంటలపాటు ట్రాఫిక్ జామ్ చేసి మరీ చిందులేసిన వైఎస్సార్సీపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. చట్టం అందరికీ సమానమైనపుడు కేవలం ప్రతిపక్ష నాయకులపై కేసులెందుకు పెడుతున్నారని, ఆదివారం అర్ధరాత్రి రాయదుర్గం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న టిడిపి దీక్షాశిబిరాన్ని బలవంతంగా ఖాళీ చేయించారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలుఎటువంటి కార్యక్రమానికి పిలుపు నిచ్చినా వెంటనే ముందస్తు అరెస్టులు ఇవ్వటం పోలీసులకు పరిపాటిగా మారిందన్నారు. చట్టాన్ని జగన్‌రెడ్డి చుట్టంగావాడుకుంటూ కొంతమంది పోలీసులను వైఎస్సార్సీ ప్రైవేటు సైన్యంగా మార్చుకుని అరాచకానికి నాంది పలుకుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే స్వేచ్ఛలేదని, ఆఖరికి బీసీలు గాలి పీల్చాలన్నా జగన్‌రెడ్డి పర్మిషన్ కావాలంటారేమో? అని వ్యాఖ్యానించారు.. ఇంతటి నిరంకుశత్వ పాలనకు చరమగీతం పాడే తరుణం ఆసన్నమైందన్నారు. జగన్‌రెడ్డి అరాచకాన్ని బడుగు, బలహీనవర్గాలు భరించలేకపోతున్నారని అన్నారు.. 'ఏపీ నీడ్స్ జగన్' కాదు.. 'ఏపీ హేట్స్ జగన్' అని ప్రజలు పిలుపునిస్తున్నారని చెప్పారు.. జగన్‌రెడ్డికి జరగబోవు ఎన్నికల కురుక్షేత్రంలో 'వైఎస్సార్సీ పాలన అంతం ప్రజల పతం'గా సాగనుందని అన్నారు. ఈ అయిదేళ్లు రాష్ట్రంలో ఒక చీకటి అధ్యాయంగా ముగిసిపోనుందని అన్నారు.

# విశాఖలో ఏసిబి దాడులు

## రూ.15 వేలు లంచం డబ్బుతో పట్టుబడిన జాయింట్ సబ్ రిజస్ట్రార్ శ్రీనివాసులు

**విశాఖ-క్రైమ్ - ప్రభాత వార్త:** ఆస్తులు కొనడం కష్టంతో కూడినదైతే, దానిని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం గగనంగా మారుతోంది. అసలు రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్దకు వేళ్లాలంటేనే భయమేస్తోంది. ప్రభుత్వం పాదర్శకత అని బాకాలు ఊదుతున్నా స్టాంపులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పరిస్థితిలో మాత్రం ఏమాత్రం మార్పు కన్పించడం లేదు. సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అవినీతికి కేంద్రాలుగా మారాయి. బల్లకింద చేయిపెట్టడం, ఇష్టానుసారంగా దోచుకోవడం.. ఇదే దాదాపు అన్నీ సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో పనిచేస్తున్న కొంత మంది అధికారుల తీరు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలో లంచాలతో విసిగిపోతున్న జనం పెద్ద ఎత్తున ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడంతో అవినీతి అనకొండలుగా మారుతున్న వారందరిపై దృష్టి పెట్టి పంజా విసురుతున్నారు. తాజాగా విశాఖలో ప్రధాన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాడులు నిర్వహించి లంచం తీసుకొంటుండగా అవినీతి సబ్‌రిజిస్ట్రార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. వివరాల్లోకి వెళ్తే విశాఖలో ఉన్న జాయింట్ సబ్ రిజస్ట్రార్ కార్యాలయం జాయింట్ సబ్ రిజస్ట్రార్-2 కె.శ్రీనివాసులు ఒరిజనల్ తనఖా దస్తావేజును విడుదల చేయడం కోసం లంచం డిమాండ్ చేస్తున్నట్లు అవినీతినిరోధకశాఖ అధికార్లుకు ఫిర్యాదుఅందింది. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం 12.55 గంటల ప్రాంతంలో ఎసిబిఅధికార్లు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జాయింట్ సబ్‌రిజస్ట్రార్ -2 కె.శ్రీనివాసులువద్ద ఉన్న పెట్టెలో లెక్కల్లో లేని 15 వేల రూపాయలను గుర్తించారు. డాక్యుమెంట్ రైటర్ పి.వెంకటరావు, అసిస్టెంట్ డాక్యుమెంటర్ రైటర్ ఎస్.లక్ష్మీలు ఇద్దరూ ప్రవేటు వ్యక్తులు. ఈ ఇద్దరి ద్వారా జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ -2 కె.శ్రీనివాసులు 15వేల లంచం తీసుకున్నట్లు ఎసిబి అధికార్లు గుర్తించారు. అనంతరం రసాయన పరీక్ష నిర్వహించి నిర్ధారించారు.

# పేదల జీవితాలను తలకిందులు చేసిన దుర్మార్గపు పాలన

## 600కు పైగా హామీలిచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చని సిఎంగా జగన్ రికార్డు

## ఆ.. రూ.8లక్షల కోట్ల నిధుల లెక్కలు ఎందుకు చెప్పరు?

## మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా

**అమరావతి, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని అవినీతి కూపంగా మార్చి పేదల జీవితాలను తలకిందులుగా చేసిన జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని, అందుకే ఏపీ జనమంతా 'ఉయ్ హేట్స్ జగన్' అని నినదిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి, మంత్రులు, వైఎస్సార్సీ నేతలు మొన్నటి వరకు 'నువ్వే మా నమ్మకం జగనన్న' అని అంటే ప్రజలేమో 'మేం నిన్ను నమ్మం జగనన్న' అని అంటున్నారని అన్నారు. ఇపుడు సిఎం, ఆయన పరివారంపై 'ఎపి నీడ్స్ జగన్' అనే కొత్త స్లోగన్ మొదలెడితే.. ఎపి ప్రజలంతా మూకుమ్మడిగా 'ఉయ్ హేట్స్ జగన్' అని అంటున్నారని తెలిపారు.. జగన్‌రెడ్డి డబ్బు పిచ్చితో తమ జీవితాలు తలకిందులుఅయ్యాయని, అతని కక్షలు, కుట్రలతో రాష్ట్రానికి భవిష్యత్తే లేదని ప్రజలు వాపోతున్నారని అన్నారు. వైఎస్సార్సీ జనరల్‌బాడీ సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలే అని అన్నారు.. ప్రజల రాజధాని అమరావతిని నాశనం చేసిన జగన్‌రెడ్డి, నాలుగున్నరేళ్లలో ఒక్క రాజధానిలో కనీసం రోడ్లు కూడ వేయలేని అసమర్థుడు అని అన్నారు. మూడు రాజధానులు కడతారా? ఈ నాలుగున్నరేళ్లలో జగన్ రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇటుకవేసి ఒక్క నిర్మాణం చేపట్టారా? ఒక్క ప్రాజెక్టు పూర్తిచేసి, ఒక్క ఎకరానికైనా నీళ్లిచ్చారా? అని ప్రశ్నించారు. నమ్మి ఒక్కసారి చాన్స్ ఇచ్చిన పాపానికి పేదల జీవితాలను తలకిందులు చేశారన్నారు.

**600కు పైగా హామీలిచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చని సిఎంగా రికార్డు:**

పాదయాత్రలోగానీ, ఎన్నికల ప్రచారంలో గానీ జగన్‌రెడ్డి ప్రజలకు 600కు పైగా హామీలిచ్చి, అధికారంలోకి రాగానే ఒక్క హామీ కూడ నెరవేర్చని సిఎంగా జగన్ రికార్డులకెక్కారన్నారు. చంద్రబాబు రూ.2వేలు ఇచ్చే పెన్షన్‌ను తాను అధికారంలోకి వస్తే రూ.3వేలు చేస్తానన్న హామీని జగన్‌రెడ్డి నెరవేర్చారా? అని నిలదీశారు.. నాలుగున్నరేళ్లలో రూ.3వేలు ఇవ్వటం చేతకాని అసమర్థుడు అని అన్నారు. వచ్చే జనవరిలో పెంచుతామంటున్నారు.. రూ.1000 పింఛన్ పెంచటానికి జగన్‌రెడ్డికి 5ఏళ్లు పట్టిందన్నారు.. అమ్మఒడి, చేయూత, రైతుభరోసా, కాపునేస్తం అన్నారని, ఆయా పథకాలన్నీ నూటికి నూరుశాతం సమర్థవంతంగా అమలు అవుతున్నాయా? అనిప్రశ్నించారు. అసలైన అర్హులకు న్యాయం చేశానని జగన్ నిరూపించగలరా?అని ప్రశ్నించారు. తాను చెప్పిన నవరత్నాలు.. అనే పథకాలు 100లో 10శాతం మందికే అమలయ్యాయని తెలిపారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే జగన్‌రెడ్డి చేసిన మోసాలకు అంతే ఉండదన్నారు.

**నాలుగేళ్లలో రూ.10.50 లక్షల కోట్ల అప్పులు చేసిన జగన్.. రూ.8లక్షల కోట్లకు ఎందుకు లెక్కలు చెప్పరు?**

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి, నాలుగేళ్లలో రూ.10.50 లక్షలకోట్ల అప్పులు తెచ్చారని, రూ.2.35 లక్షల కోట్లు డిబిటి ద్వారా ప్రజలకు ఇచ్చానని గొప్పలు చెబుతున్న సిఎం జగన్ మిగిలిన రూ.8లక్షల కోట్లు ఏమయ్యాయో ఎందుకు చెప్పటం లేదన్నారు.. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను ఆదుకోవటానికి వర్గాల వారీగా టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్లను మూయించేసి, ఆయా వర్గాల ప్రజల నోట్లో మట్టికొట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు చెందిన 125కు పైగా పథకాలను రద్దు చేసిన ఏకైక సిఎంగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్‌ప్లాన్‌నిధులు రూ.1,14,000 కోట్లను దారిమళ్లించిన ఘనుడు జగన్‌రెడ్డి అన్నారు. ఒక్కసారి సిఎంగా ఉండి ఇంత తక్కువ సమయంలో భారతదేశంలో అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేసిన ఏకైక వ్యక్తిగా కూడ జగన్‌రెడ్డి రికార్డుల్లో నిలుస్తారన్నారు.

**బస్సుయాత్ర కాదు.. పొర్లు దండాల యాత్ర చేసినా జగన్‌ను ప్రజలు నమ్మరు**

విద్య, వైద్య రంగాలగురించి సిఎం గొప్పలు చెప్పటం మినహా, వాస్తవంలోపరిస్థితి దారుణంగా ఉందన్నారు.. ఆసుపత్రుల్లో మందులు, వైద్య సిబ్బందిని నియమించలేదుగానీ, 'జగనన్న సురక్ష'తో ప్రజల్ని ఉద్ధరిస్తానని డబ్బాలు కొడుతున్నారని అన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఎక్కడైనా ఎలాంటి కొర్రీలు లేకుండా ఆరోగ్యశ్రీ అమలవుతుందని సిఎం జగన్ చెప్పగలరా? అని సూటిప్రశ్న వేశారు.

**దళితుల్ని చంపినవాళ్లను అక్కున చేర్చుకునే జగన్‌కు దళితుల గురించి మాట్లాడే హక్కులేదు:**

దళితుడిని దారుణంగా చంపిన పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబుని తన పక్కన కూర్చోబెట్టుకునే జగన్ రెడ్డికి దళితుల గురించి మాట్లాడే హక్కులేదన్నారు. నాలుగున్నరేళ్లలో దళితులే లక్ష్యంగా దాడులు, వేధింపులు, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు జరిపించిన జగన్‌రెడ్డి ఏముఖం పెట్టుకుని వాళ్ల ప్రస్తావనతెస్తున్నారని అన్నారు. తన దుర్మార్గపు ప్రభుత్వంలోదగాపడిన ఒక్క దళిత కుటుంబాన్ని ఆయినా జగన్ ఆదుకున్నారా? అని ప్రశ్నించారు.




**దుర్మార్గాలు, దోపిడీ.. రాజకీయ కక్షతో రాష్ట్రం రావణకాష్టమైంది:**

ఎన్నికలకు ముందు రాష్ట్రంలో సంపూర్ణంగా మద్యాన్ని నిషేధిస్తామని చెప్పిన జగన్, నాలుగున్నరేళ్లలో తన డబ్బు పిచ్చితో కల్తీమద్యం అధిక ధరలకు అమ్మిస్తూ పేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్నది నిజం కాదా? అనిఅన్నారు. తాళి బొట్లు తెగిన ఆడవాళ్లందరూ జగన్ జే బ్రాండ్ మద్యంతో రోడ్డున పడింది నిజం కాదా? అని అన్నారు. తన డబ్బుపిచ్చితోఇసుకను లూటీ చేసి నాలుగేళ్లలోరూ.40వేల కోట్లు దోచేసింది నిజం కాదా? అని అన్నారు. 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.50వేల కోట్లకుపైగా భారాన్ని ప్రజలపై మోపింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రం దుర్మార్గాలు, దోపిడీలు, రాజకీయ కక్షతో రావణ కాష్టమైందన్నారు. జగన్‌వంటి అవినీతిపరులు పాలకులు అయినందునే చంద్రబాబు లాంటి నిజాయితీపరులు జైలుకు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. జగన్‌కు ప్రజల్ని ఓట్లు అడిగే హక్కు లేదని బొండా ఉమా వ్యాఖ్యానించారు.

# విశాఖ భూములు దోచుకోవడానికే రాజధాని

## మాజీ మంత్రి ఆర్‌విఎస్‌కెకె సుజయ్‌కృష్ణ రంగారావు



**బొబ్బిలి, ఆక్టోబరు 10ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి విశాఖ రాజధానిగా చేస్తానని ప్రజలను మభ్యపెడుతూ విశాఖ భూములు దోచుకోవడానికేనా అని మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. మంగళవారం ఇటీవల చంద్రబాబు నాయుడును అక్రమ కేసులు పెట్టి జైలులో పెడితే మాకు ఎవరు ఎదురు ఉండరని ఇష్టారాజ్యంగా దోచుకొవచ్చు అని అన్నారు. మొదట దాడితల్లిగుడిలో విశేష పూజలు చేసారు. మసీదులో, ఆర్‌సిఎం చెర్చ్‌లో ప్రార్థనలు చేసారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుచూన్నరని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి వ్యవస్థలను భయపెడుతూ రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. ప్రజా కోర్టులో జగన్‌కు శిక్ష విధించడం ఖాయమన్నారు. సత్యం, న్యాయం చివరకు విజయంచేకూర్చుతుందని అన్నారు.

జగన్ సృష్టించిన అక్రమ కేసులలో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. జగన్ గత రెండు దసరాలకు విశాఖవస్తా నని చెప్పి ప్రల భూములు దోచుకొంటున్నారని అన్నారు. గతంలో మామ విజయసాయిరెడ్డి వచ్చి భూములన్ని దోచుకొన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటులక్ష్మంనాయడు, అల్లాడ బాస్కరరావు, సుంకరసాయి రమేష్, రాంబర్కిశరత్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

వార్త

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.

-బాల్జాక్


# ఏలినవారి నిర్వాకంతో పెరిగిన ధరలు

ఎవరి గోల వారికి ఆనందం అంటారు. నిన్నటివరకు రకరకాల సమస్యలు రాజకీయ వివాదాలు, ఇప్పుడు తాజాగా తెలంగాణతోసహా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల నగారా మోగింది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌తోపాటు రాబోయే పార్లమెంటు ఎన్నికలకు దేశవ్యాప్తంగా వ్యూహ ప్రతివ్యూహాలతో రాజకీయ పార్టీల నేతలు మునిగితేలుతుంటే మరొకపక్క పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు అతలాకుతలమవుతున్నారు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాలను అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడానికి కూడా వెనుకాడడం అంటూ పాలకులు చేస్తున్న ప్రగల్భాలు చూసి సామాన్యులు సైతం ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల్లోనూ అధికారంలో ఏ పార్టీ ఉన్నా ధరలు పెరగడానికి మూలకారణమైన అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. అయితే ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. అందులో పనిచేసే అధికారులంటే నల్లబజారు దారులు గడగడలాడిన సందర్భాలున్నాయి. ఇప్పుడా పరిస్థితులు లేవు. ఎలుకలను చూసి పిల్లులు భయపడినట్లు నల్లబజారు వ్యాపారులను చూసి అధికారులే భయపడే దురదృష్టపు పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే పాలకుల అరుపులను పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ వ్యాపారులతో మమేకం కావడమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. లాభసాటిగా ఉండే దాదాపు అన్ని వ్యాపారాల్లోనూ పరోక్షంగానో, ప్రత్యక్షంగానో రాజకీయ నాయకుల ప్రభావంకన్పిస్తున్నది. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్యక్రమేపీ తగ్గిపోతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే చుక్కానిపెట్టి చూసినా అలాంటివారు దొరక్కపోవచ్చునేమో. డబ్బే సంపాదనగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ఏ ఎన్నికలు తీసుకున్నా వేలాది కోట్లు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో బడావ్యాపారులతో కొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం, ఆ తర్వాత అవి రాబట్టుకోవడం కోసం ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటి అయింది. చివరకు ఈ భారమంతా ప్రజలపై పడుతున్నదనేది కాదనలేని వాస్తవం. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరుగుతుంది. ద్రవ్యోల్బణంకంటే మార్కెట్ మాయాజాలం, కొత్తగావచ్చిన జిఎస్టీ విధానం అన్ని కలిపి నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇవి అవి అనికాదు. ఉప్పు, పప్పు, బియ్యం లాంటివాటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నిన్నమొన్నటివరకు ముప్పై రూపాయలు కిలో బియ్యం ఉండగా నేడు యాభైఐదు, అరవై రూపాయలకు చేరుకున్నాయి. వాస్తవంగా తెలంగాణలో గత రెండేళ్లుగా వరిపంట ఊహించనంతగా సాగు పెరిగి దిగుబడులు దాదాపు రెట్టింపు అయ్యాయనే చెప్పొచ్చు. కొనేవారు లేక రైతులుపడ్డ అవస్తలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాల్సి వచ్చింది. అన్నదాతల నుంచి వరిధాన్యం పూర్తిగా మార్కెట్లోకి చేరుకున్న తర్వాత ఇప్పుడు ధరలు పెరిగాయి. ఒక్క వరిపంటే కాదు. ఏ పంటనైనా తీసుకున్నా రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నంతకాలం ఒక వ్యూహం ప్రకారంకొందరు బడా వర్తకులు సిండికేట్‌గా ఏర్పడి ధరలను వారు అనుకున్నట్లుగా నియంత్రించగలుగుతున్నారు. ఇది ప్రతియేడాది జరుగుతున్నదే. ప్రస్తుతం పెసర్ల ధర క్వింటాలుకు ఆరువందలు పలుకుతుంటే రైతుల ఉత్పత్తులు ఎరి గడప దాటిన తర్వాత ఇది నూటయాభై రూపాయలకుపైగా చేరుకుంటుంది. అంతెందుకు మొన్న టమోట ధర కిలో రెండువందల రూపాయల వరకు పలికింది. దీంతో రైతులు పెద్దఎత్తున సాగు చేయడంతో మొన్న కర్నూల్ జిల్లా పత్తికొండలో కిలో యాభైపైసలకు పడిపోయింది. దీంతో రవాణా ఖర్చులు రాక రోడ్లపై ఆ రైతులు టమోటాలను ట్రాక్టర్ల కొద్దీ పారబోశారు. పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా దళారులను నియంత్రించలేకపోతున్నారు. అసలు రేట్లు ఎందుకు పెరుగుతున్నాయో? ఎందుకు ఎప్పుడు తగ్గుతున్నాయో? సామాన్యులెవరికి అర్థం కావడం లేదు. వీటిని అదుపు చేయాల్సిన అధికారులెవరో? ఎక్కడ ఉంటారో గ్రామీణులకు తెలియడం లేదు. దీనికి తోడు కేంద్ర పాలకులు ఇష్టానుసారంగా పెంచినపెట్రోలు, డీజిల్ ధరలు కూడా గోరుచుట్టుపై రోకలిపోటుగా తయారవుతున్నాయి. అన్నిరంగాలకంటే వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నది. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే వారిని తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ప్రజల ఓట్లతో పదవులెక్కి ప్రజలు కట్టేపన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్ననేతలు, అధికార గణం ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి.



మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.

స్వామి వివేకానంద



నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.

సెనెకా

## ప్రజావాక్కు

### కుల,మతాలతో భ్రష్టుపట్టిన సమాజం!

మానవత్వానికి అసలైన చిరునామా కులాలను నెత్తికెక్కించుకోకపోవడం, కులాలు, మతాలు అంతరించినప్పుడే మానవత్వం వికసిస్తుంది. నీది ఏ కులం అని ప్రశ్నించినన్ని రోజులు మన జీవితాలకు నిజమైన వెలుగు ఉండదు అంతా చీకటే. అలనాటి స్వాతంత్ర్య సంగ్రామంలో కులాల, మతాలకు అతీతంగా ఒకే మాట, ఒకేబాటపై ప్రతిఒక్కరూ ఉద్యమించారు. కాబట్టి మనం మనదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను సమాకూర్చుకోగలిగాం. కానీ నేటి కొంత మంది నాయకులు తమ స్వార్థం కోసం కులాల కుంపట్లను అడ్డం పెట్టుకొని మన ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. కాబట్టి ఇకనైనా మనం వివేకంతో మేల్కొని, పరిణతితో ఆలోచన గావించికులాలు, మతాలు వంటి అనాగరిక పోకడకు చెక్‌పెట్టకపోతే మన బతుకులు కుక్కలు చింపిన విస్తరిలాగా మారుతాయి.

-బి.మధు, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### వేసవిని తలపిస్తున్న ఎండలు

అక్టోబర్ నెలప్రారంభం నుంచిభిన్నమైన వాతావరణ పరిస్థితులుకనిపిస్తున్నాయి. సాధారణంగా సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో వర్షాలు కురుస్తాయి. అటువంటిది ఉదయం నుంచే ఉష్ణోగ్రతలు పెరిగి వేడి గాలులు తీవ్రత కొనసాగుతుంది. మధ్యాహ్నం, రాత్రి వేళల్లోనూ గాలి వీచకపోవడంతో విపరీతమైన ఉక్కపోతతో ప్రజలుఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ మార్పులతోప్రజల్లో అనారోగ్య సమస్యలు కనిపిస్తున్నాయి. పలువురు జ్వరాలబారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు అన్నదాతల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పంటలపై దోమపోటు, రసం పీల్చే పురుగుల తీవ్రత పెరిగేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం వంటివి కూడా ఈ ఉష్ణోగ్రతల్లో మార్పులకు కారణం.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి కలువాయి, నెల్లూరుజిల్లా

### సామాజిక మాధ్యమాలకు బానిసలు

ప్రస్తుతం చాలా మంది యువతతోపాటుగా సామాన్య ప్రజలు కూడా సామాజికమాధ్యమాలకు బాగా అలవాటుపడుతున్నారు. దీనివల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకంటే పదిరెట్లు నష్టాలే ఎక్కువగా ఉంటున్నాయి. మనకి ఏదైనా ఒక విషయం గురించి తెలియకపోతే దానికోసం పుస్తకాల్లో చూసి చదవడం మానేసి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి అని అందులోఉన్న యూట్యూబ్, ఇతర యాప్‌లలో చూసి నేర్చుకుంటున్నారు. ఇలా చేయడం వలన కొన్నిసార్లు వ్యాధి తగ్గినా దానికి సంబంధించిన సైడ్‌ఎఫెక్ట్ రావడం లాంటివి జరుగుతున్నాయి.

- ఎ.శ్రీనివాస శర్మ, హైదరాబాద్

### కొరవడిన నిఘా

భద్రత విషయంలో ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం అని అధికారులు చెబుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వీటి నిర్వహణను సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. హైదరాబాద్ మహానగరంలోని కొన్ని ప్రధానరహదారుల్లో ముఖ్యమైనప్రాంతాల్లో జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో దొంగతనాలు జరిగినప్పుడు, పసిపిల్లలు, ఎవరైనా వ్యక్తులు కిడ్నాప్‌లకు గురైనప్పుడు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు అధికారులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసికెమెరాల్లో నమోదైనదృశ్యాలను ఆధారంగా చేసుకుని నేరస్తులను పట్టుకోవడానికి ఇవిఎంతగానో ఉపయోగపడుతాయి. అయితే గతకాలం నుంచి కొన్నిచోట్ల ఈ కెమెరాలు పనిచేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏదైనా నేరం జరిగితే దాన్నిరుజువు చేసి నిందితుడికి శిక్షపడేలా చేయడానికి న్యాయస్థానాల్లో సాక్ష్యాలు కచ్చితంగా అవసరం.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### పెరుగుతున్న వైద్యఖర్చులు

రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద, బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

కెజి నుండిపిజి వరకు ఉచితవిద్య అద్దెభవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్యఅందరికీ అందిందన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరోపక్క భవనాలుఉండి, విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులను అబద్ధాలతో, అశాస్త్రీయ కారణాలతో, రేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులులేక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలాంటి సందర్భంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు మార్గాలను అన్వేషించాలి .

-అమృతరాజ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బాలికలతోనే దేశ భవిత నిర్మాణం

**ఒకప్పుడు ఆడపిల్లకు చదువు ఎందుకు అనే వారే ఇప్పుడు ఆడపిల్ల చదువుకుంటే తనకు ఉన్న జ్ఞానాన్ని ఇంట్లో వారికి బోధిస్తుంది. తన ఇల్లును చక్కబెట్టుకుంటుంది. గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించి వారి బంగారు భవి ష్యత్తుకు బాటలు వేస్తున్నారు. దీంతో నేటి తల్లిదండ్రులలో కూడా మార్పు వచ్చింది. బాలురులతో సమానంగా ఉన్నత విద్యను అంది స్తున్నారు. ఈ మధ్యనే మహిళా బిల్లును ప్రవేశపెట్టడం సంతోష కరమైన విషయం. మహిళల సమస్యలపై చట్టసభలలో తమ గళాన్ని వినిపించగలరు.**

మిద్దె సురేష్

ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అన్నాడు ఓ కవి. అవును నిజమే నేడు బాలికలు ఉన్నత చదువులు చదివి ఇంటికి మూలస్తంభంగా నిలబడుతున్నారు. ఒకప్పుడు ఆడపిల్లకు చదువు ఎందుకు అనే వారే ఇప్పుడు ఆడపిల్ల చదువుకుంటే తనకు ఉన్న జ్ఞానాన్ని ఇంట్లో వారికి బోధిస్తుంది. తన ఇల్లును చక్కబెట్టుకుంటుంది. గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. దీంతో నేటి తల్లిదండ్రులలో కూడా మార్పు వచ్చింది. బాలురులతో సమానంగా ఉన్నత విద్యను అందిస్తున్నారు. ఈ మధ్యనే మహిళా బిల్లును ప్రవేశపెట్టడం సంతోషకరమైన విషయం. మహిళల సమస్యలపై చట్టసభలలో తమ గళాన్ని వినిపించగలరు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న మనదేశమే కాదు ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి బాలికల రక్షణను దృష్టిలో పెట్టుకుని బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియచేసేందుకు ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్, 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్‌గా మార్చింది. మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాడిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించి 2012 అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్యవివాహం, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. బాలికలు, యువతులు వారి రంగాల్లో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు ప్రతియేటా జరుగుతాయి. స్వయంచాలక ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది గర్ల్ చైల్డ్ అనేది ఐక్య రాజ్య సమితిచే ప్రకటించబడిన అంతర్జాతీయ ఆచార దినోత్సవం. దీనిని బాలికల దినోత్సవం, బాలికల అంతర్జాతీయ దినోత్సవం అని కూడా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవం అవగాహన పెంచుతుంది. ప్రపంచ అభివృద్ధికి సంబంధించిన అనేక థీమ్‌లలో బాలికలను చేర్చడం కానీ, వారిఅభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడం లేదు. అలాగే వారి సమస్యలను కూడా పట్టించుకోవడం లేదు. వాషింగ్టన్‌లోని యునైటెడ్ స్టేట్స్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 2014లో అందించిన వివరాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 62 మిలియన్లకుపైగా బాలికలకు విద్య అందడం లేదని సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ఐదు నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు, అదే వయస్సుగల అబ్బాయిల కంటే 160 మిలియన్ గంటలకుపైగా ఇంటి పనుల కోసం తమ సమయాన్ని కేటాయిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నలుగురి బాలికల్లో ఒకరికి 18 ఏళ్ల కంటే ముందుగానే వివాహం జరుగుతోంది. 2016 అక్టోబరు 11 ఐక్యరాజ్యసమితి ఉమెన్ గుడ్‌విల్ అంబాసిడర్ ఎమ్మావాట్సన్, బలవంతపు బాల్యవివాహాలను




అంతం చేయాలని ప్రపంచ దేశాల, కుటుంబాలను కోరింది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియచేయడమే కాకుండా ఆ సమస్యలు పరిష్కారమైనప్పుడు వచ్చే మార్పుల గురించి కూడా అవగాహన పెంచుతుంది. బాలికలను విద్యావంతులను చేసి, బాల్యవివాహాలు తగ్గించి, విద్యను అభ్యసించిన బాలికలకు ఉద్యోగాలు కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా తన కార్యకలాపాలు నిర్వహించే ప్లాన్ ఇంటర్నేషనల్ అనేక ఒక ప్రభుత్వేతర సంస్థ ప్రాజెక్టుగా ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభమైంది. ప్లాన్ ఇంటర్నేషనల్ రూపొందించిన బికాజ్ ఐయామ్ గర్ల్ అనే క్యాంపెయిన్ నుండి అంతర్జాతీయ దినోత్సవ నిర్వహణ, వేడుకల ఆలోచన వచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో బాలికలను సంరక్షించే బాధ్యతపై అవగాహన కల్పిస్తుంది. కెనడాలోని ప్లాన్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కెనడియన్ ఫెడరల్ ప్రభుత్వాన్ని సంప్రదించి మద్దతుదారుల కూటమిని కోరుతూ అంతర్జాతీయంగా అవగాహన పెంచుతూ చివరికి ఐక్యరాజ్యసమితిని కూడా ఇందులో పాల్గొనాలని కోరింది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కెనడా తన తీర్మానంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అధికారికంగా ప్రతిపాదించింది. కెనడా మహిళా మంత్రి రోనా అంబ్రోస్ ఈ తీర్మానాన్ని స్పాన్సర్ చేసింది. 55వ ఐక్యరాజ్యసమితి కమిషన్‌లో మహిళల స్థితిగతులపై మద్దతుగా మహిళలు, బాలికల ప్రతినిధి బృందం ప్రదర్శనలు చేసింది. 2011 డిసెంబరు 19న ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో 2012, అక్టోబరు 11న తొలి అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఆమోదించే తీర్మానానికి ఓట్లు వేయగా అధికారికంగా బాలికా దినోత్సవం గుర్తించబడిందని తీర్మానం పేర్కొంది. బాలికల సంక్షేమానికి కొన్ని చట్టాలు తీసుకువచ్చారు. 2012లో బాల్యవివాహాన్ని రూపుమాపే చట్టం, 2013లో బాలికల విద్య కోసం నూతనత్వం, 2014లో కౌమార బాలికలను సాధికారపరచడం, హింసను రూపుమాపడం, 2015లో కౌమార బాలికల శక్తివిజన్ ఫర్ 2030, 2016లో బాలికల పురోగతి, లక్ష్యాల పురోగతి బాలికల గణనలు, 2017లో సాధికారిక బాలికలు, సంక్షోభాలకు, 2018లో ఆమెతో ఒక నైపుణ్య బాలికల బృందం, వంటి చట్టాలు ఉన్నాయి. భారతదేశంలోని ముంబైలో జరిగిన కచేరీ వంటి కార్యక్రమాలకు ఐక్యరాజ్యసమితి ఆర్థిక సహాయం అందిస్తుంది. గర్ల్‌గైడ్స్ ఆస్ట్రేలియా వంటి ప్రభుత్వేతర సంస్థలు ఈ దినోత్సవం కోసం జరిగే కార్యక్రమాలకు సహకారం అందిస్తాయి. 2012లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా టీ-షర్టులను పంపిణీ చేశాయి. 1956లో జరిగిన బ్లాక్ సాష్ మార్చ్‌ను 20వేల మంది మహిళలు గుర్తుచేసుకున్నారు. 2013లో లండన్ సౌత్ బ్యాంక్‌లో ఈ దినోత్సవం సందర్భంగా రోజంతా ఒక కార్యక్రమం జరిగింది. ఇందులో బాడీగాసిప్ నిర్మించిన నాటక, సినిమా ప్రదర్శనలు జరిగాయి. ఇది శరీర ఆకృతి, మానసిక ఆరోగ్య సమస్యలపై ప్రచారం చేస్తుంది. వేలాది మంది కార్యకర్తలను, సంస్థలను ఆన్‌లైన్‌లోకి తీసుకురావడానికి సేజ్ గర్ల్, ఐట్విక్సీ సంస్థలు ఒక అంతర్జాల వేడుకను కూడా రూపొందించాయి. 2016లో లండన్ వుమెన్ ఆఫ్ ది వరల్డ్ (వావ్) అనే సంస్థ ఒక వేడుకను నిర్వహించింది. ఇందులో 250 మంది లండన్ పాఠశాల బాలికలు, మహిళా ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. 2016లో యునైటెడ్ స్టేట్స్ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా లింగ అసమానతను రూపుమాపడానికి ఒక ప్రకటన విడుదల చేశాడు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు ఇతర దేశాలు చేస్తున్నాయి. గత సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం 10వ వార్షికోత్సవాన్ని గుర్తుకు చేసుకున్నాయి. మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలను తీసుకురావడం జరిగింది. అదే విధంగా అంతర్జాతీయ సంస్థలు కూడా బాలికల సంరక్షణకు విశేషమైన కృషి చేస్తున్నాయి. ●

# ఎన్ని 'కలలు'.. నిద్రలేని రాత్రులు!

వామన్

బిపి పెంచకు సినిమాలో హీరో చెప్పిన డైలాగు ఇప్పుడు నాయకులకు అక్షరాల వర్తిస్తుందేమో. ఒకవైపు బిఆర్‌ఎస్ ఎన్నికల బరిలోకి అభ్యర్థులను ప్రకటించింది. 119 నియోజకవర్గాలకు గాను 115 మంది అభ్యర్థులను ప్రకటించింది. అయితే ఇంకోవైపు బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థుల కసరత్తులోనే కాలం వెల్లదీస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం వెలువడడంతో అన్ని పార్టీల అభ్యర్థుల్లో ఒకటే టెన్షన్ మొదలైంది. సమయం లేదు, మిత్రమా చావో రేవో తేల్చుకోవాలని బిజెపి, కాంగ్రెస్ అధిష్ఠానంపై అభ్యర్థులు టిక్కెట్ కేటాయింపు త్వరగా చేపట్టాలని పట్టుబడుతున్నారు. ఎన్నో కలలు కంటూ టిక్కెట్ వస్తుందా లేదా అని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఒకవైపు బిఆర్‌ఎస్ అభ్యర్థులు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో వేగం పెంచుతూ జనంలో ఉండేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తూవచ్చారు. అయితే టిక్కెట్ వచ్చినా గెలుపు సునాయాసం కాదనివారు ఈసారి ఎలాగైనా గెలవాలని వ్యూహరచనలో నిమగ్నమై నిద్రకు దూరమవుతున్నారు. ఇక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థుల జాబితా ఇంకా ప్రకటించకపోవడంతో ఆశావాహులు టిక్కెట్ వస్తుందా లేదా అన్న సందిగ్ధంలో పడడంతో బిపి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. త్వరగా అభ్యర్థులను ప్రకటిస్తే తాము ప్రచారంలోకి దూసుకెళ్లేందుకు సమయం లభిస్తుందని ఆయా పార్టీల అభ్యర్థులుఅనుకుంటున్నా ఇప్పటి నుండే టిక్కెట్లు ప్రకటిస్తే ఆశావాహుల అసంతృప్తి జ్వాలలు తట్టుకునే పరిస్థితి ఉండదని అధిష్టానం యోచిస్తున్నట్లు కనిపిస్తోంది. కొన్ని స్థానాలకు అధిక పోటీ ఉండడమే కారణం. దీంతో ఆయాపార్టీల నుండి టిక్కెట్లు అభ్యర్థిస్తున్న నాయకులను ఇది కలవరపరుస్తోంది. ఒకవైపు ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం నవంబర్ 30న పోలింగ్ నిర్వహించి డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటన అభ్యర్థులను మరింత కలవరానికి గురిచేస్తోంది. త్వరగా టిక్కెట్ కేటాయించకపోతే తాము ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయడానికి తగినంత సమయం ఉండదని అభ్యర్థులు ఆందోళన పడుతున్నారు. ఆయా పార్టీల నుండి టిక్కెట్ అభ్యర్థులు పర్యటిస్తున్నా తగిన రీతిలో ప్రచారంలో ముందుకెళ్లలేకపోతున్నారు. ప్రచారం చేపట్టినా టిక్కెట్ రాకపోవడంతో చేసిందంతా వ్యర్థమవుతుందనివారు ఆందోళన చెందుతున్నారు. బిఆర్‌ఎస్ అధిష్టానం సంక్షేమ పథకాల్లో వేగం పెంచుతూనే మరోవైపు అభ్యర్థుల జాబితాను ముందస్తుగా ప్రకటించింది. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఒకవైపు సంక్షేమ పథకాల అమలుతోపాటు పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేస్తూ వచ్చారు. పనిలో పనిగా ఓటు వేయాలని, మరోసారి బిఆర్‌ఎస్‌కు ఓటేయాలని అడుగుతూ వచ్చారు. దీంతో ప్రజల్లో ఇతర పార్టీల కంటే బిఆర్‌ఎస్ అభ్యర్థులకు ప్రచారంలో కొంత మైలేజీ వచ్చినట్లే కనిపిస్తోంది. మరోవైపు బిఆర్‌ఎస్ అధిష్టానం త్వరలో మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలను చేర్చి ఇతర పార్టీలకు దీటుగా ప్రచారం చేపట్టాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే తగిన ప్రణాళికలు సైతం రచించినట్లు మంత్రి మాటల్లో స్పష్టమవుతోంది. బిఆర్‌ఎస్ అభ్యర్థులను ప్రకటించడంతో సిట్టింగు, ఆయా స్థానాల్లో ఇదివరకే ప్రకటించిన అభ్యర్థులంతా ప్రచారంలో మునిగిపోయారు. మరోవైపు ఎన్నికల కోడ్ కూడా కూయడంతో తెల్లవారితే ఏ గ్రామానికి వెళ్లాలి. ప్రచారం ఎలా చేయాలనే ఆలోచనలో బిఆర్‌ఎస్ అభ్యర్థులు మునిగిపోయారు. ఈ సమయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇంకా అభ్యర్థుల జాబితాలో తలమునకలయ్యాయి. దీంతో ఆలస్యం అమృతం విషం అని అభ్యర్థులు భావిస్తున్నారు. ప్రచారానికి తక్కువ సమయం ఉండడంతో ఎంత త్వరగా పార్టీలు టిక్కెట్ కేటాయిస్తే అంత త్వరగా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసుకునే వెసులుబాటు కలుగుతుందని, లేకపోతే బిఆర్‌ఎస్‌కే ప్రచారంలో మైలేజీ రావడం ఖాయమని బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు కలవరపడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇంకా సర్వేల మీద సర్వేలు చేయిస్తోంది. మరోవైపు ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల పోటీని నిలువరించి దీటైన అభ్యర్థిని దింపాలని వడపోతల మీద వడపోత చేపడుతోంది. అయితే ఇప్పటికే సిక్స్‌గ్యారంటీలు, డిక్లరేషన్లతో ప్రజల్లో కాంగ్రెస్ కొంత అనుకూల వాతావరణం నెలకొంది. దీన్నిగుర్తించి అభ్యర్థులను వెంటనే రంగంలోకి దింపితేనే సత్వరం లబ్ధిచేకూరే అవకాశం ఉందని, లేకపోతే పరిస్థితి చేయిదాటిపోతుందని టిక్కెట్‌ఆశిస్తున్న అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు బిజెపిబండిని అధిష్టానంతప్పించిన తర్వాత రాష్ట్రంలోకాస్త వ్యతిరేకప్రభావం నెలకొంది. దీన్ని పూడ్చాల్సిన సమయంలో ఇంకా అధిష్టానం ప్రకటించకపోవడం కొంత బిఆర్‌ఎస్ అనుకూల వాతావరణాన్ని నెలకొల్పుతోందని ఆపార్టీ అభ్యర్థులు చర్చించుకుంటున్నారు. ఇటీవలప్రధాని పలు దఫాలుగా అమిత్‌షా రాష్ట్రానికి వచ్చి పలు ప్రకటనలు చేస్తున్నా పార్టీకి తగిన మైలేజీ కానరావడం లేదు. ఈ పరిస్థితుల్లో వెంటనే అభ్యర్థులను ప్రకటించడం ఒక్కటే దారి అని ఆపార్టీ నాయకులు భావిస్తున్నారు. ఈసారి బిఎస్పీరాష్ట్రంలో గట్టిపోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఇక నోటిఫికేషన్ వెలువడడంతో జాబితా ప్రకటించేవరకు ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని ఎన్నో కలలు కందామన్నా నిద్రలేనిరాత్రులే వారికిమిగులుతున్నాయి. ●

# సందిగ్ధ కూడలిలో అమెరికా ప్రజలు

బి.లలితానంద ప్రసాద్

అగ్రరాజ్యం అన్ని విధాల అగ్రరాజ్యమే. సానుకూలంగాను, ప్రతికూలంగానూ కూడా. అందుకే ఎవరి కారణాలతో వారికి ఆదేశం పట్ల అపార ఆకర్షణ, వ్యామోహం వగైరాలు. సైద్ధాంతికంగా, పాక్షిక ప్రమాణాలతో అంతగా కాకుండా ఎంతో కొంత వ్యతిరేకత సర్వజన విదితం. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వనరులనే కాక మానవ వనరులను కూడా గరిష్టస్థాయిలో సద్వినియోగ పరుచుకోవడంలో వారికి గల అసామాన్య శక్తిసామర్థ్యాలు ఇతరులు ఎవరికి లేకుండడం వారి ప్రత్యేకత. ఆర్థికంగా, సాంకేతికంగా, సామాజికంగా, సైనికంగా, రాజకీయంగా, వైజ్ఞానికంగా సంపన్నమైన అమెరికా దేశంలో ప్రజలు అక్కడి పాలన, ప్రభుత్వంలో ఉన్న వారు పాటించే విలువల పట్ల వారి అభిప్రాయాలు, అంచనాలు యావత్తు ప్రపంచానికి ఆసక్తిదాయకంగా ఉండడం సహజం. ప్రపంచానికే నేతృత్వం వహించి ఏకైక ధ్రువంగా వర్ధిల్లాలని తహతహలాడిన ఆ దేశంలో నేతలపట్ల, పార్టీల పట్ల అక్కడి ప్రజల మనోఅభిప్రాయాలు వారి వారి వ్యక్తిత్వాలను వెలుగెత్తి చాటుతాయి. ప్రపంచస్థాయి నేతలు అనబడే వారు ఎలా ఉంటున్నారో, ఎలా ఉండాలో కూడా ఈ అభిప్రాయాల్లో పరోక్షంగా వెల్లడి అవుతున్నాయి. ప్రస్తుతం అమెరికన్లు ఎవరి గురించి ఏమనుకుంటున్నారో తెలియడానికి ఎలాంటి పోలింగ్ అవసరం లేదు. రాజకీయ వ్యవస్థ పట్ల ప్రజాభిప్రాయం అత్యంత అధమ స్థాయికి అక్కడ చేరింది ఇప్పుడు. ఇదే విషయాన్ని 'ప్యూ రీసెర్చ్ సెంటర్ సర్వే రుజువు పరుస్తుంది. వారి ప్రకారం అక్కడ కేవలం 10 శాతం మాత్రమే ప్రస్తుత వ్యవస్థ పట్ల ఆశాజనకంగా ఉన్నారు. ఆసక్తిదాయకంగా ఉన్న వారు నాలుగు శాతం మాత్రమే. ఇందుకు విరుద్ధంగా అభిప్రాయం వెలిబుచ్చినవారు ఏకంగా 55శాతం ప్రస్తుత పాలనపట్ల ఆగ్రహంగా ఉన్నారు. 65 శాతం పూర్తి నిరాశాజనకంగా ఉన్నారు. ఈ సర్వే మొదటిదికాదు. చివరిది కాదు. అమెరికన్లు పరిష్కార రహిత పాక్షిక ఘర్షణలతో విసుగెత్తి ఉన్నారు. ప్రవాసులకు సంబంధించిన ఇమిగ్రేషన్ సమస్య దశాబ్దాలుగా పేరుకుని ఉంది. ఎడతెగక నానుతూనే ఉంది. ఇంకో పక్క సుప్రీంకోర్టు అబార్షన్ అంశం తెరపైకి తెచ్చింది. ఒక విధంగా బైడెన్ వీటిని పరిష్కరించగలనని ఎన్నికల్లో గెలిచాడు. చరిత్రకారులు ఆయన వీటిని మరోలా ఎదుర్కొని ఉండాల్సిందని చర్చించగలరు. కానీ స్పష్టంగా తెలియవచ్చేది ఆయన ఈ విభజనని ఆర్థిక అంశాలతో, విదేశీ విధానాలతో ఏమాత్రం తగ్గించలేరనేది స్పష్టం. అమెరికన్లు వీటికి సంబంధించి ఉభయ పక్షాలని తప్పుపడుతున్నారు. 'ప్యూ' ప్రకారం 60 శాతం అమెరికన్లు డెమొక్రట్లకు సానుకూలంగా లేరు. అలాగే 61 శాతం రిపబ్లికన్లకు అనుకూలంగా లేరు. ఇటీవల సీప్స్ పోల్లో కనుగొన్న దాని ప్రకారం స్పందించిన వారిలో 54 శాతం డెమొక్రటిక్ కన్నా రిపబ్లికన్లు మెరుగని, వారికి ప్రజాదరణ కలదని



చెప్పగా అదే శాతం రిపబ్లికన్లుకన్నా డెమొక్రటిక్ మెరుగని అభిప్రాయపడ్డారు. వాస్తవానికి అక్కడ మెజార్టీ శాతం మాత్రం రెండు రెండేనని, ఎవరికి ఎవరు తీసిపోరని అభిప్రాయపడటం విశేషం. ఇలా ఇరు పార్టీల పట్ల అక్కడ సానుకూలత లేకుండా ఉండడం ఆశ్చర్యకరం కాదు. ఇది మూడు దశాబ్దాల క్రితం ఆరు శాతం నుండి ఇప్పటి 28 శాతానికి చేరింది. 37 శాతం మంది ఎక్కువ పార్టీలు మంచి ఎంపికకు అవసరం అంటున్నారు. ఈ నేపథ్యంలో మరో పార్టీకి లేక స్వతంత్రులకు అవకాశాలు ఈ రెండు పార్టీలు ఎంతవరకు ఇవ్వగలవు అనేది ప్రశ్నార్థకం. కానీ ఓటర్లు మాత్రం మూడో ప్రత్యామ్నాయం ప్రభావం రాజకీయ వ్యక్తుల స్థితిగతులను మెరుగుపరచడానికి దోహదపడగలవని భావిస్తున్నారు. అయితే అక్కడి మూడింట రెండువంతుల మంది రాబోవు 25 సంవత్సరాల్లో స్వతంత్ర అభ్యర్థులు నెగ్గలేరు అంటున్నారు. కేవలం 26 శాతం మంది దేశీయ సమస్యల పరిష్కారాలకు ఎక్కువ పార్టీలతో సులభ సాధ్యం అంటున్నారు. అదే మోతాదులో అదనపుపార్టీలు సమస్యల్ని మరింత సంక్లిష్టం చేస్తాయనడం గమనించదగినఅంశం. ప్రస్తుత పరిస్థితులను బట్టి అక్కడ మరోసారి ట్రంపు, బైడెన్, మధ్యపోటీ అనివార్యమైతే అది అత్యధికులకు అసంతృప్తిదాయకం. సిబిఎస్ ప్రకారం 64శాతం రిజిస్టర్ ఓటర్లు ఈఎన్నిక ప్రాథమిక ప్రక్రియ లోపభూయిష్టంగా భావిస్తున్నారు. వీటికి సంబంధించి బైడెనుకు పరిమితులు అనేకం. ఆయనకి దేశ అధ్యక్షునికి అవసరమైన మేధో సునిశితత్వం, భౌతిక ఆరోగ్య సామర్థ్యం రెండోసారి అధ్యక్షుడిగా ఉండి బాధ్యతలు నిర్వర్తించగల స్థితిలో లేవు. అక్కడ కేవలం 34 శాతం మంది మాత్రమే ఆయన రెండో తరం పూర్తి చేయగలరు అంటున్నారు. రిపబ్లికన్ల అంచనా ప్రకారమైతే బైడెన్ ఓటు అంటే కమలహారీస్‌కి వేసినట్లు అంటున్నారు. అయితే శ్వేతసౌధానికి తిరిగి ట్రంపు రావడానికి గల పరిమితులు ప్రత్యేకమైనవి. అక్కడ సగం ప్రజలు ఆయన తిరిగి ఎన్నికైతే ఈసారి గతంలో కన్నా మరిన్ని అధ్యక్ష అధికారాలను కైవసం చేసుకుంటారు అంటున్నారు. 75 శాతం మంది అది చాలా ప్రమాదకరం అంటున్నారు. డెమొక్రటిక్ వాదన ప్రకారం ట్రంప్ ఎన్నిక నిరంకుశత్వానికి ఎంపికగా అభివర్ణిస్తున్నారు. అయితే అక్కడ జాతీయ సంస్థల పట్ల ప్రజల సమ్మతి లేక అసమ్మతి రాజకీయపార్టీలకు అతీతంగా భిన్నంగా ఉంటుంది. కేవలం 27 శాతం అమెరికన్లు రాజకీయ వ్యవస్థ భాగానే ఉంది. లేదా కొంత బాగుంది అంటున్నారు. 37 శాతంమంది వీటి భవిష్యత్తుపట్ల విశ్వాసం కలిగిఉన్నారు. అయితే ఫెడరల్ గవర్నమెంట్ పట్లనమ్మకం ఎన్నడూ లేనంతగా అడుక్కు 16శాతానికి పడిపోయింది. అక్కడ కాంగ్రెస్‌పట్ల అసమ్మతి కొత్త కాదు. కానీ అక్కడ సుప్రీంకోర్టు పట్ల 54 శాతం విశ్వసనీయత సన్నగిల్లినట్లు వ్యక్తపరచడం అక్కడి ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతుంది. దాన్ని కొన్ని తీర్పులకు సంబంధించి చట్టబద్ధతకు చెందిన అంశాలు ఎలాఉన్నా కొన్నింటిలో ప్రజాక్షేత్రంలో సందేహాలు రేకెత్తించడం అపార ప్రభావం చూపడం గమనార్హం. రెండు పార్టీలలోను అసమ్మతితో నూతన తరాల తెర తీయడానికి 2028 రావాలి. అందుకు మరో ఐదుసంవత్సరాలు ఆగాలి. అప్పటికైనా అమెరికా అందుకు సన్నద్ధం అవుతుందా? అనేది ప్రశ్న. ●

# గుంటూరు వార్త

## వర్సిటీలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు10, ప్రభాతవార్త: వర్సిటీలోని స్టూడెంట్ కౌన్సెలింగ్ సెంటర్, విద్యా విభాగాలు సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, విభాగాధిపతి డాక్టర్ పి.బ్రహ్మాజీరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్యలు మన మనసు- మన హక్కులు అనే నినాదంతో ఏర్పాటు చేసిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాలలో కరపత్రాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ డి.సరోజ, డాక్టర్ యుగంధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి బస్సు యాత్రను అడ్డుకుంటాం: మొహమ్మద్ నసీర్

గుంటూరు, అక్టోబర్10, ప్రభాతవార్త ప్రతినిధి: తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గుంటూరు తూర్పు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలోమంగళవారం మాయాబజార్‌లో రిలేనిరాహార దీక్ష నిర్వహించారు. మైనారిటీలు పెద్దఎత్తున పాల్గొని చంద్రబాబు ఆరోగ్యంగా బాగుండాలని, త్వరగా విడుదల కావాలని దువా నిర్వహించారు. ఈ దీక్షకు మద్దతుగా టిడిపి మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ, యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, జనసేననాయకులు బండారు హుస్సేన్ తదితరులు సంఘీభావంతెలిపారు. ఈసందర్భంగా నసీర్ మాట్లాడుతూ, జగన్‌రెడ్డిప్రభుత్వ పాలనలో అన్నివర్గాల ప్రజలు కూడ ఇబ్బందిపడుతున్నారని అన్నారు. కార్మిక రంగంతోపాటు ఆటోమొబైల్ రంగం, మెకానిక్‌లు కూడ అవస్థలు పడే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. అమరావతి నగరం రాజధానిగా మారి ఉంటే ఈ




రోజు గుంటూరు నగరంలో ఉన్నటువంటి అన్ని వ్యాపార రంగాలు కూడ ముందుకు సాగే పరిస్థితి ఉండేదని, ఆటోనగర్ ప్రాంతంలో ఉపాధి లేక అనేకమంది మెకానిక్‌లు,కార్మికులు రోడ్డున పడేపరిస్థితులు వచ్చాయన్నారు.. జగన్‌రెడ్డి కక్షపూరిత చర్యతో లక్షలాది మంది పొట్టకొట్టే ప్రయత్నం చేశారన్నారు..రాజధాని పూర్తయితే ఎక్కడ చంద్రబాబుకు పేరు వస్తుందో చరిత్రలో నిలిచిపోతారని గ్రహించి అది ఆపేశారన్నారు.. కక్షపూరితంగా చంద్రబాబును అక్రమంగా స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులోరాత్రికి రాత్రే అరెస్టు చేపించి, 30 రోజులుగా జైలులో ఉంచి నానా ఇబ్బందులకు గురిచేశారన్నారు.. లక్షలమందికి ఉపాధి కోసం శిక్షణను ఇప్పించి ఉద్యోగాలు కల్పించటమే చంద్రబాబు చేసిన నేరమా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలోఒక ఉద్యోగం కూడ ఇప్పించలేదని జగన్‌రెడ్డి యువత జీవితాలను నాశనంచేస్తున్నారని అన్నారు. మరోవైపు మైనారిటీలపై దాడులుజరుగుతున్నాయని అన్నారు.ముస్లిం సమాజం మొత్తం జగన్‌రెడ్డికి కచ్చితంగా బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.జగన్‌రెడ్డి ఏదైతే బస్సుయాత్ర చేస్తున్నానని తెలిపారని, ఆ యాత్రను కచ్చితంగా అడ్డుకుని తీరుతామన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు ఏం చేశారని ప్రజల్లో తిరిగేఅర్హత సిఎంకు లేదన్నారు. కార్యక్రమంలో మాయాబజార్ వ్యాపారులు ఎస్ఎస్‌పి జాద, మొహమ్మద్ ఆలీ, అమీర్, ఇంతియాజ్, ఎస్‌కె అన్వర్, ఖుద్దూస్, ఎండి హాఫీజ్, మున్వర్, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, షేక్ రఫీ, కెఎంపి హుస్సేన్, అఫ్జల్, రెహమునిసా, పఠాన్‌జమీర్, ఉస్మాన్, రియాజ్, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

# సంచలన ఫలితాల దిశగా జగనన్న ఆరోగ్యసురక్ష

## మంత్రి విడదల రజిని



చిలకలూరిపేట,అక్టోబర్10,ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం సంచలన ఫలితాల దిశగా దూసుకుపోతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఈనెల 9వతేదీవరకు తొలి 10రోజులలో ఏకంగా రాష్ట్ర వ్యాప్తంగా 13.7లక్షల ఓసి సేవలు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. చిలకలూరిపేటలోని పురుషోత్తమ పట్నంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరంలో మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శిబిరానికి వచ్చిన వారందరితో ఆప్యాయంగా మాట్లాడారు. ఓసి సేవలను పరిశీలించారు. ప్రత్యేక వైద్యులతో మాట్లాడారు. పంపిణీచేస్తున్న మందులను తనిఖీచేశారు. టోకెన్లప్రకారం ఓసి సేవలు అందిస్తున్నదీ లేనిది పరిశీలించారు. వైద్యశిబిరం ఎర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొలి 10రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 4,041 వైద్యశిబిరాలు నిర్వహించామని తెలిపారు. మొత్తం 10,057 వైద్యశిబిరాలు నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. ఈ శిబిరాలలో వైద్యసేవలు అందించేందుకు రాష్ట్ర వ్యాస్తంగా మొత్తం 4వేలనుంచి 5వేలమంది ప్రత్యేక వైద్యులను నియమించామని తెలిపారు. ఇప్పటివరకు 34వేలమంది రోగులకు మెరుగైన వైద్యం అవసరం ఉందని గుర్తించి పెద్ద ఆసుపత్రులకు, ఈ శిబిరాలనుంచి సిఫార్సుచేశారని పేర్కొన్నారు. వీరందరికి ఎంత ఖర్చుఅయినా ఆరోగ్యశ్రీ క్రింద ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తుందని మంత్రి తెలిపారు. వీరి ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు డియంఅండ్‌హెచ్‌ఓలు, ఆయా గ్రామాల సిహెచ్‌ఓలు, ఎఎన్‌యంలు పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. వీరి ఆరోగ్యం తిరిగి పూర్వస్థితికి వచ్చేవరకు ఫాలోఅప్ ఉంటుందని, ఆ తరువాతే వారి కేసు ఆన్‌లైన్‌లో ముగిస్తుందని వెల్లడించారు. పేదలకు వరంలా సురక్ష శిబిరాలు పేదరోగులకు వరంలా జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలు మారాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని తెలిపారు. ప్రతి వైద్యశిబిరానికి విశేష స్పందన వస్తుందని అన్నారు. పురుషోత్తమపట్నంలో ఒక్కరోజే 500మందికి పైగా ప్రజలు వైద్యం కోసం వచ్చారని ఆమె తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ధ్యేయంగా జగనన్న ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి తెలిపారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనలో భాగమే ఈ జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం అని తెలిపారు. ఎవరైనా సరే వైద్యశిబిరాలకు వచ్చి వైద్యం చేయించుకునేల చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులను ముందే గుర్తించే వీలు ఎర్పడుతుందని చెప్పారు. దీనివలన విలువైన ప్రాణాలు కోల్పోకుండా తగిన చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్దానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్‌లకు భయపడం : జి.వి.

నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త : తప్పుడు కేసులు, అక్రమ అరెస్ట్‌లకు భయపడేది లేదని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, ప్రజాక్షేత్రంలో వైకాపాను ఎదుర్కొంటామన్నారు. పరిపాలన చేతకాక ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. ఓటమి



భయంతో వ్యవస్థలను అడ్డు పెట్టుకొని చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష్య సాధిస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్ రింగురోడ్డు, సైబర్ గ్రిడ్ అంటూ ఒకదాని తర్వాత మరొక కేసులు పెడుతున్నారన్నారు. టిడిపి హయాంలో రూ.6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నాలుగు సంవత్సరాలు గడిచినా టిడిపి అవినీతిని నిరూపించలేదన్నారు. యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేశారని జి.వి.ఆంజనేయులు వివరించారు. ఈ కేసులో అన్ని తప్పులే ఉన్నాయన్నారు. అదే విధంగా ఫైబర్‌గ్రిడ్‌లో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.900 కోట్లు అని ఇందులో అవినీతి జరగలేదన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు టిడిపి రూ.149లకే ఇంటర్‌నెట్, ఫోన్, టీవీ ఛానల్స్ సౌకర్యం కల్పించినట్లు గుర్తు చేశారు. అదే విధంగా ఫైబర్ నెట్‌లో సైతం ఎటువంటి అవినీతి జరగలేదన్నారు. నిరపరాజులు జైల్లో ఉన్నారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వం చెంపలు వేసుకొని తప్పులను సరిదిద్దుకోవాలని ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు హితవు పలికారు.

## ఫెలోషిప్ పెంపుదలపై పరిశోధకుల హర్షం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు10, ప్రభాతవార్త: వర్సిటీలో పరిశోధనలు చేస్తున్న పరిశోధకులకు యూనివర్సిటీ అందించే ఫెలోషిప్‌ల పెంపుపై పరిశోధకులు హర్షం వ్యక్తం చేశారు.



ప్రస్తుతం ఉన్న రూ.5వేలను యూనివర్సిటీ రూ.8వేలకు పెంచింది. ఈసందర్భంగా పరిశోధకులు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధకులకు పరిశోధనల్లో ఆర్థిక ఇబ్బందులు లేకుండా యూనివర్సిటీ తీసుకున్న నిర్ణయం తమ పరిశోధనలకు ఎంతో సహకారం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంలో పరిశోధకులు పి.అభిషేక్, చెన్నారావు, వై.రాజేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతుల పేరుతో ఇండస్ట్రీలకు కరెంటు సరఫరా

### విద్యుత్ కార్యాలయం వద్ద స్థానికుల నిరసన

పెదకాకాని.అక్టోబర్10ప్రభాతవార్త: ప్రమోషన్ కోసం పెదకాకాని మండల ప్రజలను ఇబ్బంది పెడుతున్న అసిస్టెంట్ ఇంజనీర్ బత్తుల శ్రీనివాసరావు,ఎల్ఐ.రంగారావు ఈ ఇద్దరూ కలిసి అక్రమాలకు పాల్పడుతున్నారు.పెదకాకానిలో మరమత్మతు పేరుతో ఇండస్ట్రీలకు కరెంట్ సప్లై చేస్తున్నారు.ప్రభుత్వపరంగా ప్రతిరెండు శనివారం మరమత్తులపై ఉదయం నుంచి సాయంత్రందాకా గ్రామాల్లో కరెంటు లేకుడా చేస్తున్నారు ప్రతిరోజు ఏదో ఒకసాకుతో ఇష్టానుసారంగా దొడ్డిదారి నుండి వ్యాపారకంపెనీలకు సప్లై చేస్తున్నారు.దినిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని. ఒక్కరోజు కరెంటు కట్టని యెడల ఇంటి సర్వీసును కట్ చేస్తూన్నారు.ఈవిధంగా ప్రతిరోజు ఏదో ఒకసాకుతో కరెంటును నిలిపివేస్తున్నారుఅని. ఇలాంటి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈకార్యక్రమంలో లూధరగిరి,యువజన నగర్,పాతూరుకు చెందినవారు నిరసన తెలిపినవారిలో పాల్గొన్నారు.

## కాకాని శివాలయంలో పవిత్రోత్సవాల ప్రారంభం

పెదకాకాని.అక్టోబర్10.ప్రభాతవార్త: పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానంములో బుధవారం నుండి శుక్రవారము వరకు శైవాగమభీష్మ,నవశతాధిక ప్రతిష్ఠాపనాచార్య,తెనాలి వాస్తవ్యులు బ్రహ్మశ్రీ



మామిళ్ళపల్లి మృత్యుంజయప్రసాదు శివాచార్య వారి ప్రధానాచార్యత్వమున పవిత్రోత్సవములు నిర్వహణకు ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆలయ సహాయకమీషనర్ యస్. శ్రీనివాసరెడ్డి, పాలకమండలి చైర్మన్‌అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు.12వతేదిన ఉదయం గం.10.59 ని॥లకు దేవతామూర్తులకు పవిత్రములు సమర్పణ జరుగునని తెలిపారు.తెనాలి పట్టణ వాస్తవ్యులు శ్రీమతి నేలవెల్లి కోటేశ్వరి కుటుంబసభ్యుల ద్రవ్యసహకారముతో ఈ పవిత్రోత్సవములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పేదల ఆరోగ్యమే 'జగనన్న ఆరోగ్య సురక్ష' లక్ష్యం

బాపట్ల,అక్టోబర్ 10,ప్రభాతవార్త : రాష్ట్రంలోని పేద ప్రజల అరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష పదకాన్ని ప్రవేశపెట్టారని శాసన సభ్యులు కోనా రఘుపతి అన్నారు. స్థానిక ఆయన స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ,పట్టణ ప్రజల ఇంటి వద్దకే వైద్యం అందుతుందన్నారు. ఈ పదకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మందికి వైద్య పరిక్షలు నిర్వహించి 26వేల మందికి మందులు పంపిణి చేయడం



జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంద్వారా 80వేల గృహాలను సందర్శించటం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుత వర్షాకాల నేపద్యంలో వైరల్ జ్వరాలు వచ్చే నేపద్యంలో ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతగానో దోహాదపడుతుందన్నారు. ఇంటివద్దకే వైద్యం అనే పదకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి దేశంలోనే ఎవ్వరూ లేరన్నారు. అదే విధంగా బాపట్లను టెంపుల్ టౌన్‌గా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్దమయ్యాయన్నారు. శివాలయం అభివృద్ధికి రూ.1కో టి,ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.1కోటి,తూర్పు సత్రానికి రూ.1కోటి50లక్షలు దేవాదాయశాఖ నుంచి మంజూరు అయ్యాయన్నారు.దీనికి సహాకరించిన దేవాదాయ శాఖ మంత్రికి ఆయన ప్రత్యేక ధన్యవాధాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి,పట్టణ పార్టీ అద్యక్షులు కాగిత సుధీర్‌బాబు,తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల నికృష్ట రాజకీయాలు చంద్రబాబును ఏమీ చేయలేవు

### టిడిపి నేత వీరవల్లి మురళి

తెనాలి, అక్టోబరు 10, ప్రభాత వార్త : ప్రతిపక్షాలు ప్రజలతో మమేకం అవుతూ పాలకుల అసమర్ధ విధానాలను, దోపిడిని బయటపెట్టడంతో తట్టుకలోని పాలక పక్షం నికృష్ట రాజకీయాలు చేస్తుందని వీటి వల్ల చంద్రబాబునాయుడుకు జరిగే నష్టమేమి లేదని కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని తెలుగుదేశం పార్టీ నాయకులు గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుపై కక్ష సాధింపు దోరణితో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరశిస్తూ బాబు కోసం మేము సైతం కార్యచరణలో భాగంగా మండలంలోని అంగలకుదురు ఎన్టీఆర్ సెంటర్‌లో గణేష్‌యూత్ ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినూత్నంగా నల్ల బెలూన్‌లు ఎగురవేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పార్టీ నాయకులు



నల్ల బెలూన్లు చేతబట్టి పాలకుల వికృత చేష్టలను నిరశిస్తూ చంద్రబాబునాయుడుకు మద్దతుగా నినాదాలు చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం నల్ల బెలూన్‌లను ఎగురవేశారు. ఈ సందర్భంగా వీరవల్లి మురళి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పాలకులు అక్రమార్జనకు తెగబడుతూ ప్రశ్నించే ప్రతిపక్షంపై కక్ష సాధించే విధానం తారా స్థాయికి చేరిందని కొన్ని దశాబ్దాలుగా ఇటువంటి పాలకులను ప్రజలు చూసి ఉండరన్నారు. చంద్రబాబు అరెస్టు తరువాత రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపధ్యంలో పాలక పక్షం నాయకుల మాటలు విడ్డూరంగా ఉంటున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి చంద్రబాబు అరెస్టు అయిన విషయం తెలియదని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబు అరెస్టును ప్రజలు నిరశిస్తున్నారని రానున్న రోజుల్లో జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడటం తథ్యమన్నారు. జగన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న అనేక అరాచకాలను అనాలోచిత విధానాలను మురళీ తమదైన శైలిలో వివరించారు. మద్యం ఏరులై పారుతుందని, ఆ మద్యం త్రాగుతున్న ప్రజలు అనేక రకాల వ్యాదులకు బలవుతూ మృత్యువాత పడుతున్నారని జగన్‌రెడ్డి సాధించిన ఘనత ఇదే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, నలకుర్తి అశోక్, హనుమంతరావు, చక్రధర్, శ్రీనివాస్, గిరి, చిన్ని, వేణు, బోసు, ఖాదర్ నిజామ్, సాంబశివరావు, రామకృష్ణ, నవీన్, నలుకుర్తి విజయ, శివరావు, తేజశ్రీ, రాజ్యలక్ష్మి, ఆలపాటి వెంకట్రామయ్య, బెల్లంకొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసత్యాలు చెప్పటంలో జగన్‌కు డాక్టరేట్ ఇవ్వాలి : ప్రత్తిపాటి

### - గవర్నర్‌తో సిఐడి , ఎజి భేటీ వివరాలు వెల్లడించాలి

చిలకలూరిపేట,అక్టోబర్10,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జగన్ అలవోకగా అబద్దాలు చెపుతున్నారని, వాటిని అనర్గళంగా చెప్పడంలో జగన్‌కు డాక్టరేట్ ఇవ్వాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. చంద్రబాబును 32రోజులుగా అక్రమ నిర్బంధంలో ఉంచారని,




పైగా ఈ కేసులో గవర్నర్ ముందస్తు అవసరం లేదన్నారని, అదేవిషయాన్ని ఇన్నిరోజులుగా కోర్టులో వాదిస్తూ కేసును వాయిదాలమీద వాయిదాలు వేస్తున్నారని, ఆలాంటప్పుడు ఉన్నట్లుండి సిఐడి ఛీఫ్, అడ్వకేట్ జనరల్‌గవర్నర్‌తో భేటా వెనుక రహస్యాలు వెల్లడించాలని ఆయన డిమాండ్‌చేశారు. తాను లండన్‌లో ఉన్నప్పుడు చంద్రబాబును అరెస్ట్‌చేశారని, ఆ విషయాలు తనకు తెలియవు అన్నట్లే జగన్ మాట్లాడారని ప్రత్తిపాటి అన్నారు. మరోవైపు ఇక్కడ ఉన్న గవర్నర్‌కు కనీసం సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఎక్కడైనాకాని ఒక రాష్ట్రంలో ఇలా కనీసం ముఖ్యమంత్రి, గవర్నర్‌కు తెలియకుండా ఒక మాజీముఖ్యమంత్రిని, ప్రతిపక్ష నేతను అరెస్ట్‌చేసే సందర్బాలు ఉంటాయా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. జగన్ ఇకనైనా తన నాటకాలు కట్టిపెట్టిచంద్రబాబు అక్రమ అరెస్ట్‌వెనుక దాగిన కుట్రలను బయటపెట్టాలని డిమాండ్‌చేశారు. కేంద్రం, కేంద్ర దర్యాప్తుసంస్థలపై నెపంనెట్టి తప్పించుకునే ప్రయత్నాలు మాని చేసిన తప్పులు ఒప్పుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసగా చిలకలూరిపేట టిడిపి కార్యాలయంలో 28వ రోజు దీక్షలు కొనసాగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రత్తిపాటి దీక్షలో పాల్గొన్నారు. సాయంత్రం దీక్ష ముగింపు సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్ నీతులు వల్లెవేస్తున్నారని, తానేదో గొప్పప్రజాస్వామ్యవాదిని అన్నట్లు కబుర్లుచెపుతున్న జగన్ నాలుగున్నరేళ్లుగా చేస్తున్నదేమిటి అని ప్రశ్నించారు. ప్రజాస్వామిక హక్కులను అణిచివేస్తూ నీతిసూక్తులా అని ప్రత్తిపాటి మండిపడ్డారు.

## మెరుగైన విద్యుత్ సరఫరాకు ఆధునీకరణ చర్యలు: ఎస్ఇ మురళీకృష్ణ

రేపల్లె, అక్టోబర్ 10, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో విద్యుతన లైన్లను ఆధునీకరణ చేపట్టినట్లు జిల్లా విద్యుత్ శాఖాధికారి (ఎస్ఇ) మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. రీ వ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్



(ఆర్డీఎఫ్ఎఫ్) పథకం ద్వారా 33 కెవి లైన్లు రెండు,11 కెవి లైన్లు రెండు వేస్తున్నట్లు తెలిపారు. పాత విద్యుత్ లైన్లకు అనుసంధానంగా ఈ లైన్లు వేయటం జరుగుతుందన్నారు. పట్టణంలోని ఇసుకపల్లి 130 కెవి సబ్‌స్టేషన్ నుంచి పేటేరు సబ్ స్టేషన్‌కు ఒకలైను, మండలంలోని పోటుమేరక సబ్‌స్టేషన్ వరకు మరో విద్యుత్‌లైను మంజూరైనట్లు తెలిపారు. ఏళ్లతరబడి పాత లైన్లుఉంటేవాటిని మార్చుతున్నట్టు తెలిపారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 60శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు పేర్కొనానరు. కండక్టర్లు మార్చటం, స్టార్ రేటింగ్ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.. ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్లు , ట్రాన్స్‌ఫార్మర్లు ఆధునీకరణ చేయటం ద్వారా మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరానుఅందించటం జరుగుతుందన్నారు..సమావేశంలోవిద్యుత్‌శాఖ ఏడిఏ భాస్కరరావు,సిబ్బంది ఉన్నారు .

## 'పురుషోత్తమపట్నంలో టిటిడి కళ్యాణమండపం, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయనిర్మాణం'

చిలకలూరిపేట, అక్టోబర్10, ప్రభాతవార్త: ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పురుషోత్తమపట్నంలో టిడిడి కళ్యాణమండపం, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికిటిటిడి దేవస్థానం రూ3.25 కోట్లు మంజూరు చేసిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ



మంత్రి విడదల రజిని మంగళవారం తెలిపారు. దీనిలో కళ్యాణమండపం నిర్మాణానికి 2.5 కోట్లు, ఆలయ నిర్మాణానికి రూ75లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు. దీనిలో గ్రామస్థుల వాటా రూ 68.75 లక్షలను మా కుటుంబం తరుపున టిడిడికి చెల్లించినట్లు మంత్రి విడదల రజిని తెలిపారు. ఆలయ నిర్మాణానికి 5ఎకరాలు దేవాదాయశాఖ భూమిని టిటిడికి కేటాయించినట్లు మంత్రి తెలిపారు. పురుషోత్తమపట్నంలో ఇప్పటికే 3 కోట్ల ఖర్చుతో వేణుగోపాలస్వామి ఆలయనిర్మాణం, బొప్పూడి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు, కొండవీడులో లక్ష్మీనరసింహస్వామి ఆలయనిర్మాణం చేపట్టినట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. కాగా వీటికి కేటాయించిన భూమిని మంగళవారం మంత్రి విడదల రజిని, నరసరావుపేట ఆర్‌డిఓ ఎం శేషారెడ్డి, తహసిల్దార్ జి సుజాత, దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించారు. కాగా టిటిడి ఛైర్మన్‌కు గ్రామస్థుల భాగస్వామ్యం కింద చెల్లించవలసిన రూ 68.75 లక్షల చెక్కును తన భర్త కుమారస్వామి శ్రీవాణీ ట్రస్ట్ పేరుతో అందచేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు స్టీరింగ్ కమిటీ సమావేశంలో ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబర్10, ప్రభాతవార్త: మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంనందు మంగళవారం రాష్ట్ర తెలుగురైతు స్టీరింగ్ కమిటి సమావేశాన్ని



నిర్వహించారు. ఈ సమావేశం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి, ప్రత్తిపాటి పుల్లారావు సమావేశంలో పాల్గొన్న రైతు స్టీరింగ్‌కమిటి సభ్యులతో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి సమక్షంలో టిడిపిలో చేరిన వైకాపా నేతలు

చిలకలూరిపేట, అక్టోబర్10, ప్రభాతవార్త: నమ్మి ఓట్లేసిన చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలను మంత్రి రజిని మోసం చేశారని, నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి అక్రమార్జనే లక్ష్యంగా



పెట్టుకున్న ఆమెకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నియోజక వర్గంలో వైసిపి నుండి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. మంగళవారం యడ్లపాడు మండలం ఉప్పరపాలెం గ్రామానికి చెందిన కొంతమంది వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారిలో పల్లపు నాగరాజు, పల్లపు అంకమ్మ, బాబు, పల్లపు గంగరాజులు ఉన్నారు. వీరందరికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికలలో ఓట్లేసి గెలిపించిన రజిని మంత్రిఅయి కనీసం ప్రజలకు అందుబాటులోకూడా ఉండటంలేదని, ప్రజా సమస్యలు, అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని, ఆమె విధానాలు నచ్చక వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ అన్నివిధాల మోసపోయిన నియోజకవర్గ ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా మంత్రి అవినీతి సామ్రాజ్యాన్ని ఓడించి చిరునామాకూడా లేకుండా పంపించేందుకు నియోజవర్గ ప్రజలంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఏ చిన్న అవకాశం దొరికినా వదిలిపెట్టకుండా చిలకలూరిపేటను లూఠీ చేశారని ప్రత్తిపాటి మండిపడ్డారు.

## వికాస్ విట్‌స్కూల్‌లో అసిస్ట్ వావ్ ప్రోగ్రాం

చిలకలూరిపేట, అక్టోబర్10, ప్రభాతవార్త: ఐటిసి, అసిస్ట్‌వారి సహకారంతో పాతపేపర్లు కలెక్ట్‌చేస్తూ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం, పేపర్ రీ సైక్లింగ్ ప్రోగ్రామ్‌ని వివిధ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం వికాస్ విట్‌స్కూల్‌లో విద్యార్థులు వారు



సేకరించిన 3టన్నుల పాత పుస్తకాలను ఐటిసి కంపెనీవారికి అందచేసి రీసైక్లింగ్‌కి ఉపయోగపడ్డారు. కాగా ఆ విద్యార్థులం దరికి పాఠశాలలో ఎర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఐటిసి వారు అందించిన సర్టిఫికెట్లను, బహు మతులను అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ డైరక్టర్ దండా పవన్‌కుమార్, ప్రిన్సిపల్ కల్పన, అసిస్ట్ కో ఆర్డినేటర్ దుర్గారాణి తదితరులు పాల్గొన్నారు.

## నెట్‌బాల్ పోటీల్లో గెలుపొందిన పలు పాఠశాలలకు చెందిన బాలికల జట్టు

చిలకలూరిపేట, అక్టోబర్10, ప్రభాతవార్త: జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎయంజి ఇండియా క్రీడా ప్రాంగణంలో పల్నాడుజిల్లా పరిధిలో పలు పాఠశాలలకు వివిధ రకాల ఆటలపోటీలను నిర్వహించారు. వీటిలో అండర్14,17,19 బాలికల విభాగంలో నెట్‌బాల్ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా అండర్ 14,17,19 బాలుర విభాగంలో




నెట్‌బాల్ పోటీలు నిర్వహించారు. అండర్14,17,19 బాలికల విభాగంలో జూడో పోటీలు నిర్వహించారు. అదేవిధంగా అండర్ 14,17,19 బాలుర విభాగంలో జూడోపోటీలు నిర్వహించారు. ఈ పోటీలు ప్రారంభంలో ముఖ్య అతిధులుగా ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి, నరసరావుపేట డిప్యూటి డిఈఓ వేణుగోపాల్, ఎయంజి సిఎఓ మాశిలామణి, ఉమ్మడి గుంటూరుజిల్లా అండర్19 జిల్లా కార్యదర్శి కోటేశ్వరమ్మ, పల్నాడుజిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి కోటేశ్వరరావు, నెట్‌బాల్ గేమ్ అబ్జర్వర్ ఉదయరాజు, జూడో గేమ్ అబ్జర్వర్ ఎస్‌కె ఖాసీంబుడే, హ్యాండ్‌బాల్ గేమ్ అబ్జర్వర్ సుధాకరరెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాసంఘ కార్యదర్శకుడు వినయ్‌కుమార్, వ్యాయామఉపాధ్యయసంఘ నాయకులు ఖాదర్‌మస్తాన్, పాల్ సుధాకర్, బాజీ, శ్రీకాంత్, వెంకటేశ్వరరావు, ఫిలిప్‌రాజు, మనోహర్, ఎయంజి వ్యాయామ ఉపాద్యాయులు రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాతులూరులో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

నాదెండ్ల, అక్టోబర్10, ప్రభాతవార్త: మండలంలోని సాతులూరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల జడ్‌పిటిసి



కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపిపి తలతోటి రాణి, ఎంపిడిఓ షేక్ జాకీర్‌హుస్సేన్, మండల వైద్యాధికారులు, ఎఎన్‌యంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 573మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. అదేవిధంగా వారందరికి జగనన్న సురక్ష కార్డులను ప్రజాప్రతినిధులు, అధికారులు అందచేశారు.



# పల్నాడు జిల్లా వార్త

## వైకాపా విస్తృతస్థాయి సమావేశానికి తరలివెళ్ళిన నాయకులు

నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త : విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన ముఖ్యమంత్రి సభకు నరసరావుపేట నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు తరలివెళ్ళారు. ఈ



కార్యక్రమాన్ని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సభను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ శ్రేణులతో పాటు నియోజకవర్గాలలో ప్రజా ప్రతినిధులుగా ఉన్న ఎంపీపీలు, జెడ్పీటీసీలు, యార్డు ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, మండలాలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాల నాయకులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయడం జరిగిందన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ విధి విధానాలు నేరుగా ముఖ్యమంత్రి వివరించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి నాయకుని నుండి కార్యకర్త వరకు ఎన్నికలకు సన్నద్ధం అయ్యేందుకు బహిరంగ సభ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా పార్టీ ఇప్పటివరకు ప్రజలకు చేసిన మంచిని ఇంటింటికి తీసుకెళ్ళేందుకు స్పష్టమైనటువంటి విధానాన్ని పార్టీ రాష్ట్ర నాయకత్వం శ్రేణులకు నిర్దేశించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులకు, వివిధ విభాగాల ఇన్‌ఛార్జిలకు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు - సుబ్బాయమ్మ పాలపర్తి వెంకటేశ్వరరావు, కందుల ఎజ్రా, మద్దిరెడ్డి నరసింహారెడ్డి, రామిశెట్టి కొండా, ఎన్.కె.ఆంజనేయులు, వద్దుల సుబ్బారెడ్డి, నిడమనూరి సురేంద్ర పాల్గొన్నారు.

## ఎం.వి.రెడ్డి కంటి ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం

నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త : డాక్టర్ ఎం.వి.రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి, డాక్టర్ ఎల్.సృజన మంగళవారం తెలిపారు.



జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచనల మేరకు ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని ఉద్యోగులు, ఇతర సిబ్బందికి వైద్య శిబిరంలో సేవలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన వైద్య సలహాలు అందజేస్తామన్నారు. అదే విధంగా అవసరమైన వారికి మందులు, వైద్యసేవలను అందజేస్తామన్నారు. దీంతో పాటు ఎం.వి.రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ, ఇహెచ్‌ఎస్ ద్వారా నగదు రహిత వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. శుక్లము, నీటికాసులు, కంటి చూపుకు సంబంధించిన సమస్యలకు ఇతర శస్త్ర చికిత్సలను నిర్వహిస్తామన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించి నగదు రహిత వైద్యసేవలు అందుబాటులో ఉన్నట్లు ఈ సందర్భంగా డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి, డాక్టర్ ఎల్.సృజనాలు తెలియజేశారు.

## ఎమ్మార్పీయస్ ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలి

రొంపిచర్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్త : గుంటూరులో ఈ నెల 20వతేదీన జరిగే ఎమ్మార్పీయస్ ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని సంఘం నాయకులు గూండాల నగేష్, ఆనంద్, సుబ్బు, నందిగం సాగర్, మహేష్, కోటేశ్వరరావు తదితరులు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్‌జిఓహోంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య ఆదేశాల మేరకు గుంటూరులో ప్రాంతీయ సదస్సు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా రొంపిచర్ల మండల నాయకులు దేవదానం కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## దసరా కానుకగా 1205 మంది పేదలకు ఇంటి స్థలాలు అందిస్తాం : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త : దసరా పండుగ కానుకగా పట్టణ పరిధిలోని అర్హులైన 1205 మంది పేదలకు ఇంటి స్థలాలు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ఇక్కుర్తి గ్రామం వద్ద ఉన్న 27 న్నర ఎకరాల స్థలాన్ని మున్సిపల్ కమిషనర్




రామ్మోహన్‌రావు, డిఈ శ్రీనివాసరావులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పలపాడు లేఅవుట్‌లో స్థలం కేటాయించేందుకు అవకాశం లేకపోవడంతో అర్హులైన కొందరు లబ్దిదారులు మిగిలిపోయారని తెలిపారు. వారితో పాటు మరికొందరు పేదలు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. మొత్తం ఇరవై ఏడున్నర ఎకరాల పొలాన్ని 1205 ప్లాట్‌లుగా విభజించడం జరుగుతుందన్నారు. ప్రధాన రహదారి నుండి కాలనీ వరకు 60 అడుగుల రోడ్డును ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా అంతర్గత రోడ్ల నిర్మాణం సాధ్యమైనంత త్వరగా నిర్మిస్తామన్నారు. ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేసి దసరా పండుగ సందర్భంగా 1205 మందికి ఇళ్ళ పట్టాలను అందజేయడం జరుగుతుందన్నారు. అర్బన్‌కు సంబంధించి ఎవరైనా దరఖాస్తుదారులు మిగిలిపోయి ఉంటే వారికి కూడా ఇంటి స్థలాలను అందజేసేందుకు స్థల సేకరణ జరుగుతుందన్నారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు.

## స్పందన కార్యక్రమంలో సమస్యలపై అధికారులు స్పందించడం లేదు : ఎమ్మార్పీయస్

నకరికల్లు, అక్టోబర్ 10 ప్రభాతవార్త : స్పందన కార్యక్రమంలో తాము సమర్పించిన అర్జీలపై అధికారులు సరైన రీతిలో స్పందించడం లేదని ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ములకలూరు - ఇస్సపాలెం గ్రామాల మధ్య బోర్డర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను 15 రోజుల క్రితం కోరడం జరిగిందన్నారు. ఇరిగేషన్, ఎన్‌ఎస్‌పి అధికారులు దీనిపై నివేదిక పంపాలని కోరారు. రెండుశాఖల అధికారులు ఇంతవరకు దానిపై చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో ఆ సమస్య అలాగే ఉండిపోయిందన్నారు. వాగులోని ఇసుక, ఇతర ఖనిజాలకు సంబంధించి ఇస్సపాలెం గ్రామ సెక్రటరీ అనుమతి ఇస్తున్నారని తెలిపారు. దీనివలన ములకలూరు గ్రామానికి ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు. ఎన్నో తరాలుగా కుప్పగంజివాగు తమ గ్రామానికి సంబంధించినది అని తెలిపారు. ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య కోరారు.

## విద్యుత్‌శాఖ విజిలెన్స్ తనిఖీలు

నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త : విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. అరవపల్లి, కేసానుపల్లి, కొత్తపాలెం, కోటప్పకొండ, పాలపాడు, పమిడిపాడు, పెదరెడ్డిపాలెం, ఉప్పలపాడు, లింగంగుంట్ల గ్రామాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్



ఇంజనీర్ కె.సూర్యప్రకాష్, డి.ఈ. ఎస్.శ్రీనివాసరావు, 45 మంది అధికారులు, 135 మంది సిబ్బంది 45 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. మూడు వేల సర్వీసులను తనిఖీ చేశారు. మీటర్ లేకుండా విద్యుత్ చౌర్యం చేస్తున్న 12 మందికి రూ.13 లక్షలు, అక్రమంగా విద్యుత్ చౌర్యం చేస్తున్న ముగ్గురికి రూ.55 వేలు, ఇతర కేటగిరిలలో విద్యుత్ వాడుతున్న ఇద్దరికి రూ.8 వేలు, అదనపు లోడు వాడుతున్న 161 మందికి రూ.7.16 లక్షలు అపరాధ రుసుమును విధించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎం.రవికుమార్, వై.ఏడుకొండలు, కె.కోటేశ్వరరావు, ఏఈ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రార్థనలలో టిడిపి, జనసేన నాయకులు

నరసరావుపేట టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త : టిడిపి, జనసేన ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు విడుదల కోసం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. మంగళవారం జరిగిన సర్వమత ప్రార్థనలలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, జనసేన పార్టీ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు త్వరలో విడుదల కావాలని ఆకాంక్షించారు. అదే విధంగా పట్టణంలోని మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామన్నారు. చర్చిలలో బైబిల్ చదివి క్రీస్తును ప్రార్థించడం జరిగిందన్నారు. కలియుగదైవం వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు తెలియజేశారు.



## వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో ఓటరు నమోదు అధికారి సమీక్ష

చిలకలూరిపేట, అక్టోబర్10, ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంనందు మంగళవారం వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నియోజకవర్గ ఓటరునమోదు ప్రత్యేక అధికారి జి వసంతబాబు నిర్వహించారు. ఈ సమావేశంలో అక్టోబర్3వతేదీనుండి ప్రస్తుతం వరకు జరిగిన ఓటర్లజాబితా ధరఖాస్తులు, అభ్యంతరాలు, చేర్పులు, తొలగింపులు, సవరణలు గురించి చర్చించారు. రాజకీయపార్టీల ప్రతినిధులు



సమర్పించిన అర్జీలు గురించి చర్చించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, చిలకలూరిపేట, యడ్లపాడు తహసిల్దార్ జి సుజాత, నాదెండ్ల తహసిల్దార్ నాంపల్లి నాగమల్లేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మండలాల సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. రాజకీయ పార్టీ తరుపున టిడిపికి చెందిన షేక్ అజారుద్దీన్, మురకొండ మల్లిబాబు, వైసిపి తరుపున విడదల శేషగిరి, కాంగ్రెస్ తరుపున యం ప్రసన్న, సిపిఎం తరుపున పి వెంకటేశ్వర్లు, జనసేన తరుపున షేక్ సుభాని, బిఎస్‌పి తరుపున మూకిరి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం ఢీకొని ఇరువురు మహిళలు మృతి









యడ్లపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని జాతీయ రహదారి తిమ్మాపురం గ్రామ సెంటరు వద్ద ద్విచక్రవాహనం ఢీకొని ఒక మహిళ మృతి చెందగా మరో మహిళ మార్గమధ్యలో మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గ పరిధిలోని పెద్ద గొట్టిపాడు గ్రామానికి చెందిన పెద్దవోలు సువర్ణకుమారి, జొన్నలగడ్డ మరియమ్మ, జ్యోతి సునీత వీరు తిమ్మాపురం గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చి వెళుతున్న తరుణంలో జాతీయ రహదారి వద్ద బస్సుకోసం వేచిఉన్న సమయంలో మండల పరిధిలోని ఉన్నవ గ్రామానికి చెందిన సొలస యుగంధర్, చాతురాజుపల్లి హరీష్ అను ఇరువురు ద్విచక్రవాహనం పై చిలకలూరిపేట నుండి ఉన్నవ వెళుతున్న క్రమంలో ఢీకొనటం జరిగిందని, ఈ ప్రమాదంలో జొన్నలగడ్డ సనీత(40) సంఘటన స్దలంలోనే మృతి చెందగా జొన్నలగడ్డ మరియమ్మ(80) వైద్యశాలకు తరలిస్తున్న తరుణంలో మార్గ మధ్యలోనే మృతి చెందటం జరిగిందన్నారు. మిగిలిన వారికి తీవ్రగాయాలు అవ్వగా అందుబాటులో 108వాహనాలు లేకపోవటంతో జాతీయ రహదారిపై నిత్యం కాపలా కాస్తున్న పోలీస్ పెట్రోల్ వాహనం వెంటనే స్పందించి వారిని చిలకలూరిపేట వైద్యశాలకు తరలించటం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్రదారుడు సొలస యుగంధర్‌కు గాయాలు అయ్యాయని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణం అతివేగం మరియు మద్యం మత్తులో ఉండినట్లు వారి వాహనంలో మద్యం సీసాలు క్రింద పడి పగిలిపోయాయని స్దానికులు తెలుపుతున్నారు. పోలీసులు సంఘటనా స్దలంకు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

**..ప్రమాదానికి కారణం అతివేగమేనా :**

ఈ ప్రమాదానికి కారణం అతివేగమేనని, అందులోనూ ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తి మద్యం సేవించటం వల్ల వాహనం వేగం అధికంగా ఉందని, దీని కారణంగా రోడ్డు ప్రక్కన ఉన్నవారిని గుర్తించకుండా వారిపైకి రావటం జరిగిందన్నారు.

**..ప్రమాదానికి కారణమైన వ్యక్తి స్దానిక ఆర్‌టివో డ్రైవర్ :** ఈ ప్రమాదానికి కారణమైన వ్యక్తి నిత్యం ఇదే రహదారిలో ప్రయాణించుతూ ఉంటాడని. ఇతను చిలకలూరిపేట ఆర్‌టివో వద్ద కారు డ్రైవర్‌గా విధులు నిర్వహించుతుంటాడని తెలుపుతున్నారు. పది మందికి రోడ్డు భద్రతలపై అవగాహన కలుగజేసే వ్యక్తి తాను వరకు వచ్చేసరికి రూల్స్ వర్తించవా అని పలువురు చర్చి ంచుకుంటున్నారు. ఇటువంటి వారిని విధులలో పెట్టుకొనే టప్పుడు వారి విధివిదానాలు ఏమిటని తెల్సుకోల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇకనైనా సంబంధిత అధికారులు తెల్సుకొని వీరిని దూరంగా ఉంచటమే ఉత్తమైమన మార్గమని అంటున్నారు.

## గ్రామ స్దాయి ప్రజలకు కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి : ఎంపీపీ

### ..వైద్య శిబిరాలలో ప్రజల స్పందన అధికంగా ఉంది : డిఎమ్‌హెచ్‌వో రవి


యడ్లపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త : గ్రామీణ ప్రజలకు కార్పోరేట్ వైద్య సేవలు అందజేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వైద్య శిబిరాలను



ఏర్పాటుచేసి కార్పోరేట్ స్దాయిలో వైద్య సేవలను అందజేస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకొని వారి వారి దీర్గకాలిక సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో మంగళవారం జగనన్న అరోగ్య సురక్ష వైద్య శిబిరంకు అమె ముఖ్య అతిధిగా విచ్చేసి క్యాంపు ప్రారంభించి ప్రసంగించారు. ఇదే కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా వైద్య అరోగ్య శాఖాధికారి డాక్టర్ బివి రెడ్డి విచ్చేసి రోగులకు అందుతున్న సేవలను సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం అయన వివరిస్తూ జిల్లా వ్యాప్తంగా 174వైద్య శిబిరాలు నిర్వహించుతున్నామని, ప్రతి శిబిరంలో రోగుల సంఖ్య గణనీయంగా ఉందని, అవసర మైన వారికి వారి సమస్యలను బట్టి వైద్య సేవలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం క్యాంపులలో కొరత లేకుండా మందులు అందుబాటులో ఉన్నాయని, దీర్ఘకాలిక రోగాలను సైతం గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందజేస్తున్నామన్నారు. రోజు వారీ మానటరింగ్ నిర్వహించుతున్నామన్నారు. ప్రతి క్యాంపులో నిష్ణాతులైన వైద్యులను అందుబాటులోకి తీసుకు వచ్చి వారి ద్వారా సేవలను అందజేస్తున్నామన్నారు. పల్నాడు జిల్లా అంధత్వనివారణ అధికారిణి భువనేశ్వరి క్యాంపు పరిశీలనకు రావటం జరిగింది. ఈ సందర్భంగా అమె వివరిస్తూ ప్రతి క్యాంపులో జగనన్న కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి కంటి పరీక్షలు నిర్వహించుతున్నామని, ప్రతి చోట మంచి స్పందన వస్తుందని, అవసరమైన వారికి కళ్ల అద్దాలను నిర్ణీత గడువులోపు వారికి అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు, పిఎస్ సాంబశివరావు, రజని, వైద్య శాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని బంధువుల అందోళన

యడ్లపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై వేచిఉన్న మహిళలను ద్విచక్రవాహనం దారుడు ఢీకొన్న విషయం విదితమే. అయితే ఈ ప్రమాదంలో ఒక మహిళ సంఘటనా స్దలంలోనే మృతి చెందగా మరో మహిళ వైద్యశాలకు తరలించుతున్న సమయంలో మార్గమధ్యలోనే మృతి చెందటం జరిగింది. మరో



మహిళకు కాలు ఫ్రాక్చర్ అవ్వగా ఇంకొకరికి గాయాలు పాలైనారు. వీరందరూ రెక్కాడితేగాని డొక్కాడని సామాన్య కుటుంబాలకు చెందిన వారని, ఇరువురు మహిళలు మృతితో వారి కుటుంబాలు చిన్నాబిన్నం అవుతున్నాయని, వారి పిల్లలు అనాధలవుతున్నారని, వారికితగు న్యాయం చేయాలని మృతుల కుటుంబాలకు చెందిన బంధువులు మంగళవారం స్దానిక పోలీస్ స్టేషన్ వద్ద అందోళన నిర్వహించారు. ఈ క్రమంలో స్దానిక పోలీసులు వారికి నచ్చచెప్పి తగు న్యాయం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని, ఇందులో ఎటువంటి సందేహం లేదని వారికి తెలియజేసారు. న్యాయం జరగని పక్షంలో మరలా అందోళన చేయటం మినహా మావద్ద ఎటువంటి మార్గం లేదని వారు అవేదన వెళ్లబుచ్చారు. అధికారులు తగు న్యాయం చేయాలని వేడుకుంటున్నామన్నారు.

## అధికారులు సమయ పాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరిన ఎంపీపీ

యడ్లపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష అర్యో వైద్య శిబిరాలను నిర్వహించుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కార్పోరేట్ స్దాయిలో వైద్య



సేవలను అందించాలన్న లక్ష్యంతో శిబిరాలను ఏర్పాటుచేస్తుంటే స్దానిక వైద్య సిబ్బంది మాత్రం సమయాపాలన లేకపోవటం వల్ల రోగులే క్యాంపులకు ముందుగా వస్తున్నారని, వైద్య సిబ్బంది సమయాపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, స్దానిక వైద్యులు మాత్రం దీనిపై ప్రత్యేక శ్రద్ద చూపటం లేదని పల్నాడు జిల్లా వైద్య అరోగ్య శాఖాధికారి డాక్టర్ బివి రవిని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ కోరారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన వైద్యశిబిరానికి విచ్చేసిన తరణంలో అనుకోకుండా డిఎమ్‌హెచ్‌వో రావటంతో సమస్యను అయన దృష్టికి తీసువెళ్లారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ప్రతిరోజు మానిటరింగ్ చేస్తున్నామని, సిబ్బంది సమయాపాలన పాటించే విధంగా చర్యలు తీసుకుంటామని, మిగిలిన క్యాంపులలో అందరూ సమయానికి వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేడు చీరెల వేలం పాట

పొన్నూరు, అక్టోబర్ 10,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ తోటమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన వివిధ రకాలైన చీరెలను ఈ నెల 11వ తేదీ ఉదయం 11గంటలకు వేలం వేయనున్నట్లు మేనేజర్ ఆర్.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్, ధర్మకర్తల మండలి ఛైర్మన్, గ్రామస్తులు పాల్గొనాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పొన్నూరు, అక్టోబర్ 10,ప్రభాతవార్త: విద్యుత్ మరమ్మత్తుల్లో భాగంగా మండల, పట్టణ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని అధికారులు చెప్పారు. ఉదయం 8గంటల నుంచి రాత్రి 9గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. పట్టణంలోని పాత పొన్నూరు, అబేద్కర్ నగర్, ముబారక్‌నగర్, ఇస్లాంపేట, ఇటికంపాడు రోడ్డు, రూరల్ పరిధిలోని కసుకర్రు, వల్లభరావుపాలెం, ఉప్పరపాలెం, సీతారామపురం ఏరియాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించాలని అధికారులు కోరారు.




# క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పీ

### -రౌడీలు,సస్పెక్ట్‌లపై నిఘా ఉంచాలి
### -పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి



బాపట్లరూరల్,అక్టోబర్ 10,ప్రభాతవార్త : క్రికెట్ బెట్టింగ్‌లకు పాల ్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నేర సమీక్షా సమావేశాని ్న నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఐసిసి వన్‌డే క్రికెట్ ప్రపంచ కప్ జరుగుతున్న తరుణంలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు అమాయక ప్రజలకు సులువుగా అధిక నగదు వస్తుందని ఆశ చూపి బెట్టింగ్‌లకు అలవాటు చేసే అవకాశం ఉందన్నారు. అందువలన అధికారులు బెట్టింగ్ ముఠాలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. అదే విధంగా రౌడీలు,సస్పెక్ట్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని వారు నేరాలకు పాల ్పడకుండా ముందస్తుగా బైండోవర్ చేయాలని ఆయన తెలిపారు.రౌడీలు సస్పెక్ట్‌ల పై నమోదై విచారణ దశలో ఉన్న కేసులు దర్యాప్తు వేగవంతంగా చేసి సంబందిత పోర్టులో అభియోగ పత్రం దాఖలు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిర్యాదు దారులపట్ల అధికారులు మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. వారు ఇచ్చే పిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖపై ప్రజలకు గౌరవం కల్గించే విధంగా వ్యవహారించాలన్నారు. రాత్రి పూట గస్తీ తిరిగే సిబ్బ ంది అందరికి పోలీస్ శాఖలో నూతనంగా తీసుకువచ్చిన ఈ బీట్ విధానం పై అవగాహన కల్పించాలన్నారు. బీట్ తిరిగే ప్రతి ఒక్క సిబ్బ ంది తప్పని సరిగా లాఠీ,విజిల్,టార్చిలైట్‌ను వెంట తీసుకువెల్లాలన్నారు. కేసుల యెక్క ట్రయిల్‌ను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి స్వయంగా పర్యవేక్షించాలన్నారు. సాక్షుల ద్వారా సరైన రీతిలో సాక్ష్యం చెప్పె విధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. ఎప్పుడైతే నేరస్తులకు కోర్టు శిక్ష విధించ బడుతుందో అప్పుడు బాదితులకు న్యాయం చేకూరుతుందన్నారు. అప్పుడే చట్టాలపై పోలీస్ శాఖల పై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందన్నారు.జిల్లాలో గంజాయి,డ్రగ్స్ ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోవా లన్నారు. ఎవరైతే గంజాయి ఇతర మత్తు పదార్థాలను సేవిస్తారో వారి వివరాలు తెలుసుకుని వారి ద్వారా మొత్తం నెట్వర్క్‌ను అందుబాటులోకి తీసుకోవాలన్నారు. అనంతరం కేసుల దర్యాప్తులో,ప్రధాన కేసుల్లో నిందితులకు జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్న పోలీస్ సిబ్బ ందికి ఆయన ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్,బాపట్ల చీరాల.రేపల్లె డీఎస్పీలు టి.వెంకటేశులు, ప్రసాదరావు, మురళీకృష్ణ, ఎస్సీ,ఎస్టీ సెల్ డిఎస్‌పీ రమణమూర్తి,ఏఆర్‌డిఎస్‌పి ప్రేమ్‌కుమార్,డిఎస్‌బి ఇన్స్ పెక్టర్ సూర్యనారాయణ,డిసిఆర్‌బి ఇన్స్ పెక్టర్ బాల

## కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష

రేపల్లె, అక్టోబర్ 10, ప్రభాతవార్త :జగనన్న ఆరోగ్య సురక్ష పథకం దా ్వరా ఎంతో మంది పేదలు ఆరోగ్యం పొందుతున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 19వ వార్డులో ఉన్న ఐవోవా పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగయ సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష రెండవ



కార్యక్రమం పట్టణంలో జరుగుతుందని, మొదట 3వ వార్డులో నిర్వహించిన జగనన్న ఆర్యోగ సురక్ష కార్యక్రమానికి 600 మంది రోగులు వైద్యపరీక్షలు చేయించుకొని మందులను తీసుకున్నారన్నారు. జగనన్న ఆర్యోగ సురక్ష పథకం ద్వారా అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వటం జరుగుతుందని ఇది ఎంతో గొప్ప పథకమన్నారు. ఏ పేదవాడు ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యం పాలు కాకూడదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ఏర్పాటు చేశారన్నాని ఆయన తెలియచేశారు. ఈ పథకం ద్వారా శస్త్రచికిత్సలు అవసరమైన వారికి కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స అందించటమే కాకుండా వారికి నయమయ్యేవారికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగా, వైస్ చైర్మన్లు జి.ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్తా, కౌన్సిలర్లు, స్పెషలిస్టు డాక్టర్లు, ఎయన్‌యంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలని టిడిపి నాయకులు జలదీక్ష

రేపల్లె, అక్టోబర్ 10, ప్రభాతవార్త :అక్రమ అరెస్టులకు భయపడేది లేదని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధర్ అన్నారు. మంగళవారం మండలంలోని పెనుమూడి కృష్ణానదిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు చంద్రబాబునాయుడు విడుదల కావాలని జలదీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే సి.యం జగన్ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని




చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి రాజకీయ కక్ష సాధిస్తున్నారన్నారు. టిడిపి హయాంలో 6లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ ముఖ్యమంత్రి జగన్ సహా వైసిపి నేతలంతా నెత్తినోరు బాదుకుంటున్నారని వైసిపి అధికారంలోకి వచి ్చ నాలుగు సంవత్సరాలైనా టిడిపి హయాంలో రూ.60లు కూడా అవినీతిని నిరూపించలేకపోయారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేశారని, జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ కక్షతోనే దానిని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అనగాని శివ ప్రసాద్, పంతాని సాయికుమార్, సుబ్రమణ్యం, ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

బాపట్ల,అక్టోబర్ 10,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులకు బయపడేది లేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓటమీ భయంతోనే సిఎం జగన్ వ్యవస్థలను అ డ్డుపెట్టుకుని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారన్నారు. స్కిల్ డెవలప్ మెంట్



,ఇన్నర్ రింగ్‌రోడ్డు ,ఫైబర్ గ్రిడ్‌అ ంటూ చంద్రబాబు పై ఒకదాని తరువాత ఒకటి కేసులు పెడుతున్నారన్నారు. టిడిపి హాయాంలో రూ.6లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ సిఎం జగన్ విమర్శలు చేశారన్నారు. కాని అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలో 60 రూపాయల అవినీతి కూడా నిరూపించలేకపోయారన్నారు. టిడిపి పానలో రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఎర్పాటు చేశారన్నారు. కాని జగన్ రాజకీయ కక్షతోనే దానిని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారన్నారు. రాష్ట్ర ప్రజలకు నెలకు రూ.149లకే ప్రతి ఇంటికి ఇంటర్‌నెట్,ఫోన్,టీవి చానల్‌ల సౌకర్యం కల్పించారన్నారు. దీనిలో ఎటువంటి అవినీతి జరగక పోయినా కేవలం రాజకీయ కక్ష దురాలోచనతోనే అక్రమ కేసులు మోపుతున్నారన్నారు. వైసిపి పాలనలో నేరస్తులంతా బయట తిరుగుతున్నారని నిరాపరాదులు చెరసాలలో ఉంటున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా బయపడేది లేదని ప్రజా క్షేత్రంలో తెల్చుకుంటామని ఆయన తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం కుల జనగణన చేపట్టాలి


బాపట్ల,అక్టోబర్ 10,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం కుల జనగణన వెంటనే అమలు చేయాలని సమాజవాదీపార్టీ జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక అంబేద్కర్ భవన్ లో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ ప్రభుత్వం అమలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం కూడా కుల జనణను అమలు చేయాలన్నారు. అదే విధంగా మహిళా రిజర్వేషన్‌లో సబ్‌కోటా గురించి చర్చ జరుగుతున్న సభలో మహిళలు




లేకపోవడం బాధాకరం అన్నారు. బీసిలు ,బహుజనులు,కలిస్తే నే రాజ్యాధికారం సాధికారకత సులువవుతుందన్నారు.బిజేపి ప్రజా సమస్యలపై ప్రజల దృష్టి మరల్చడానికి అనేక ఇతర అ ంశాలను తెరపైకి తెస్తుందన్నారు. బిజేపి మహిళా రిజర్వేషన్‌లను తెరమీదకు తెచ్చి ఎన్నికల్లో లబ్ది పోందాలని చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులజణన ప్రక్రియను అమలు చేయాలని దీనిద్వారా బీసిల శాతం తెలుస్తుందన్నారు. అప్పుడే బీసిలకు రాజకీయంగా న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం ములాయంసింగ్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం ఏలియా,కాగిత కోటేశ్వరరావు,గంగయ్య,శ్యామ్ లివింగ్ స్టన్,బొట్టు యాదవ్,చేజర్ల సతీష్,కృష్ణచైతన్య,యనమల బాస్కర్‌గౌడ్,ఉప్పాల కృష్ణ గౌడ్,బీసి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త మరణం తీరనిలోటు: ఆకుల వెంకటేశ్వరరావు

పొన్నూరు, అక్టోబర్ 10,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రవీణ్‌కుమార్(జోషి) మృతి పార్టీకి తీరని లోటని వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు.



ప్రవీణ్‌కుమార్ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి విశేషంగా కృషి చేశారన్నారు. ప్రవీణ్‌కుమార్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, వైకాపా పట్టణ, మండలాధ్యక్షులు ఎంఎ మహమ్మద్, రుద్రపాటి ఆదిశేషు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), 13వ వార్డు కన్వీనర్ మూర్తిరాజు, మంద్రు అనిత, మంద్రు వెంకటరత్నం, మోపర్తి ప్రమీల, దేవరకొండ గోపి, దాసరి శివరామకృష్ణ, పలగాని రమేష్ తదితరులున్నారు.

## జనవరి 5న ఓటర్ల జాబితా విడుదల

### -నియోజకవర్గ ఓటు నమోదు అధికారి హరిహరనాథ్

పొన్నూరు, అక్టోబర్ 10,ప్రభాతవార్త: ఓటర్ల తుది జాబితా జనవరి ఐదవ తేదీన విడుదల చేసేందుకు ఎన్నికల కమీషన్ అన్ని చర్యలు తీసుకొంటుందని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల




27వ తేదీన ఓటర్ల నమూనా జాబితా విడుదల చేస్తామన్నారు. దీనిపై అభ్యంతరాలను డిసెంబర్ 12వరకు స్వీకరిస్తామన్నారు. డిసెంబర్ నెలాఖరుకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించి జనవరి ఐదున తుది జాబితా విడుదల చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ప్రతి ఏటా జనవరి 5వ తేదీన ఆ సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల జాబితాను విడుదల చేస్తుందన్నారు. ఓటర్ల జాబితా తయారీ నిరంతర ప్రక్రియ అని చెప్పారు. ప్రతి మంగళవారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించడం ద్వారా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడంతోపాటు, ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారయే ్యందుకు వీలుంటుందన్నారు. సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్, చేబ్రోలు తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రణతి, నియోజకవర్గ ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, నియోజకవర్గ ఆపరేటర్ సయ్యద్ లాల్, సిరాజుద్దీన్, టిడిపి నాయకులు టి.లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు, వైకాపా నాయకులు బొడ్డులూరి రంగారావు, గోపిశెట్టి వాసు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, సిపిఐ నాయకుడు ఆరేటి రామారావు, బిఎస్పీ నాయకులు యాతాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ కేసుల నుంచి బయట పడాలి

### -మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, అక్టోబర్ 10,ప్రభాతవార్త: టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల నుంచి త్వరగా బయటపడాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరే ంద్రకుమార్ నేతృత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరు రోడ్డులోని శ్రీశ్రీశ్రీ విఘ్నేశ్వరస్వామి దేవాలయం ప్రత్యేక పూజలతో పాటు శ్రీ సత్యనారాయణస్వామి వ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ మాట్లాడుతూ ప్రభుత్వం కావాలనే చంద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఇరికించిందన్నారు.



నారా చంద్రబాబునాయుడు ఆయన తనయుడు లోకేష్‌బాబు చేస్తున్న యువగళం యాత్రకు, భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు అనే యాత్రలకు ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తుండడంతో ప్రభుత్వం కావాలనే కక్షసాధింపు చర్యల్లో భాగంగా కుట్రకు పాల్పడిందన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సుపరిపాలన అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలపై కేసలు నమోదు చేయించడం, పోలీసులతో హౌస్ అరెస్టులు చేయించడం వంటితో కాలం వెళ్ళదీస్తున్నారన్నారు. అధికారులు కూడా జగన్మోహనరెడ్డికి వత్తాసు పలుకుతూ కార్యకర్తల్లా పనిచేస్తున్నారన్నారు. ఎల్లప్పుడూ ఒకే ప్రభుత్వం ఉండదన్న విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. ఈ ప్రత్యేక పూజాకార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, మువ్వా వెంకటకృష్ణ, తోటకూర నరేష్, తోట ప్రసాద్, పిన్నమనేని కోటేశ్వరరావు, తాటికొండ దుర్గయ్య, తాటికొండ సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడు కాగితాల శ్రీహరి మృతి



రేపల్లె, అక్టోబర్ 10, ప్రభాతవార్త : వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కాగితాల శ్రీహరి మంగళవారం మృతి చెందారు. దీంతో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటమరణారావు శ్రీహరి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుబూతిని తెలియచేశారు. కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. వీరివెంట మండల వైసిపి కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, సర్పంచ్ కాగితాల హనుమ, మాజీ జెడ్పిటిసి కాగితాల సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## 'వాహనమిత్ర' లబ్ధిదారుల ఆటో ర్యాలీ

రేపల్లె, అక్టోబర్ 10, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ఆటో సోదరులకు వాహనమిత్ర పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించటం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మంగళవారం ఆటో



డ్రైవర్లు నిజాంపట్నం నుండి రేపల్లె వరకు ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి, మోపిదేవి వెంకటరమణారావుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టామంగా, పట్టణ వైసిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్లు జి.ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్తా, కౌన్సిలర్లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం ప్రజలకు వరం

రేపల్లె, అక్టోబర్ 10, ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు గొప్ప వరమని నిజాంపట్నం ఎంపిపి మోపిదేవి విజయనిర్మాల హరినాద్‌బాబు, జెడ్పిటిసి నర్రా సుబ్బయ్య అన్నారు. మంగళవారం నిజాంపట్నం మండలంలోని ఆముదాలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో తహశీల్దారు నెహ్రూబాబు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవానికి వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో వైద్యాన్ని అందుబాటులో ఉంచటం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ మొత్తం నిర్వహించటం జరుగుతుందని ఈ కార్యక్రమం పేదల పట్ల ఆయనకున్న అంకితభావమన్నారు. మనం ఆరోగ్యం మన చేతుల్లో ఉందని కాబట్టి కొద్దిపాటి ఆహార నియమాలు పాటిస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చునని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు పౌష్టికాహార ప్రదర్శనను నిర్వహించారు.

**నల్లూరిపాలెంలో :** మండలంలోని నల్లూరిపాలెంలో ఆరోగ్యసురక్ష కార్యక్రమం తహశీల్దారు శ్రీచరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 350 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి మల్లిఖార్జునరావు, ఆరోగ్య సిబ ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదల కోరుతూ ప్రత్యేక పూజలు

మంగళగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై మోపిన నిందలు తొలగి నిర్దోషిగా బయటకు రావాలని,ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ టిడిపి నాయకులు పూజలు నిర్వహించారు.తెదేపా శ్రేణులు మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంగళగిరి పట్టణ కార్యదర్శి నల్లగొండ పరమేశ్వరరావు గుడి చుట్టూ మోకాళ్ళపై ప్రదక్షిణలు చేశారు.చంద్రబాబు త్వరగా విడుదలై



ప్రజాక్షే త్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని,ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ లక్ష్మీనరసింహాస్వామిని కోరుకున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ చంద్రబాబు ఎటువంటి అవినీతి చేయకపోయినా అక్రమ కేసుల్లో అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.న్యాయస్థానాలపై నమ్మకంతోనే గత నెల రోజులుగా శాంతియుతంగా నిరసనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు రోజులు దగ్గరపడ్డాయన్నారు.టిడిపి అధికారంలోనికి వస్తేనే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందన్నారు.ఈ పూజా కార్యక్రమంలో రాజు,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు,ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,నల్లగొండ పరమేశ్వరరావు,బైరబోయిన శ్రీనివాసరావు,వంగర పెద లక్ష్మయ్య,రంగిశెట్టి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ కృపమ్మ కుటుంబ సభ్యులకు రూ.10లక్షల ఆర్థికసాయం

మంగళగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త : ఈనెల 6వ తేదిన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం సందర్భంగా దురదృష్టవశాత్తుతో మరణించిన ఆశావర్కర్ రేపూడి కృపమ్మ కుటుంబ సభ్యులకు మంగళవారం మధ్యాహ్నం తాడేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు లతో కలసి రూ.10లక్షల చెక్ అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈనెల 6వ తేది సమారు మధ్యాహ్నం 2.30గంటలకు జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం సందర్భంగా ఆశా



వర్కర్ రేపూడి కృపమ్మ అస వ్యస్థతకు గురైనందున,అక్కడి డాక్టర్లు పరీక్షించి విజయవాడ జనరల్ హాస్పటల్‌కు పంపిన సందర్భంలో మార్గమధ్యంలోనే దురదృష్టవశాత్తు మరణించడం జరిగిందన్నారు.వెంటనే ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకురావడం జరిగిందని,అందుకు ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తూ కుటుంబ సభ్యులకు రూ.10లక్షల ఆర్థికసాయం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు.ఈ మేరకు మంగళవారం కృపమ్మ కుమార్డు రేపూడి అనిల్‌కుమార్,కుమార్తె రేపూడి అనిత కమల ప్రియకు రూ.10లక్షల చెక్కును అందించారు.కుటుంబానికి ఇంకా ఏదైనా అవసరం అయితే సహాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.ఇందులో భాగంగా కుమార్తె అర్హత,వారి సమ్మతి తెలిపినట్లయితే ఆశావర్కర్‌గా ఉద్యోగ నియామకం చేయాలని భావిస్తునట్లు తెలిపారు.వీరి కుటుంబానికి ఇంటి స్థలం ఇంతకు క్రితమే ఇవ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపాల్ కమీషనర్ శారదాదేవి,తాడేపల్లి తహసీల్దార్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం నరేంద్ర తాపత్రయం

### - వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య

పొన్నూరు, అక్టోబర్ 10,ప్రభాతవార్త: అవ్వారు ఆదెమ్మ ధర్మ సత్రంలో ఎన్నో ఏళ్ళుగా ఉంటున్న ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఇళ్ళు తొలగింపు విషయం మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు ముందే తెలుసని, అయితే రాజకీయ లబ్ధి కోసమే



కూల్చేశక వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య ఆరోపించారు. 25సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న నరేంద్రకుమార్ ఆదెమ్మ సత్రం విషయంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కుటుంబాలకు ఎందుకు న్యాయం చేయలేదని ప్రశ్నించారు. నరేంద్రకుమార్ అనాడు వారికి న్యాయం చేసి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదు కదా.? అని ప్రశ్నించారు. అవ్వారు ఆదెమ్మ ధర్మ సత్రం ట్రస్ట్ ధూళిపాళ్ళకు ముఖ్య అనుచరుడు కాదా అని ప్రశ్నించారు. మునిసిపల్ ఎన్నికల్లో ఆదెమ్మ సత్రం చైర్మన్ భార్య టిడిపి అభ్యర్థిగా పోటీ చేసింది వాస్తవం కాదా? అని ఆయన నిలదీశారు. ఇప్పటికీ ఆ ట్రస్ట్ చైర్మన్ ధూళిపాళ్ళ కనుసన్నల్లోనే పనిచేస్తున్నారన్నారు. ఇళ్ళు కూల్చే విషయం ధూళిపాళ్ళకు ముందే తెలుసన్నారు. అందుకే కూల్చిన తర్వాత రాజకీయ లబ్ధి కోసం వచ్చి హంగామా చేశారన్నారు. ఇలాంటి వాటిని ప్రజలంతా చూస్తూనే ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో కూడా 2019ఎన్నికలే రిపీట్ అవుతాయన్నారు. పగలు నరేంద్రకుమార్ వెంట తిరిగే ముఖ్య అనుచరులు రాత్రయితే మా ముఖ్య నాయకుడు దగ్గర పనులు చేయించుకుంటున్నది వాస్తవం కాదా..? అన్నారు. ఇరు పార్టీల ముఖ్య నాయకుల ఒప్పందంలో భాగంగానే ఈ ఇళ్ళు కూల్చడం అనేది జరిగిందన్నారు. సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై అవాకులు, చవాకులు మానుకోవాలని నరే ంద్రకు సూచించారు.

## గ్రామ సభల ద్వారా పనుల గుర్తింపు నిర్వహించాలి : ఎంపీడీవో

యడ్లపాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త : ఉపాధి హామీ పథకం క్రింద ప్లానింగ్ ప్రాసెస్‌లో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో భాగంగా గ్రామ స్థాయిలో పనుల గుర్తింపు, ఎంపిక మరియు



గ్రామ సభల నిర్వహించడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఎంపీడీవో వై హనుమారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్లానింగ్ ప్రాసెస్‌లో భాగంగా అన్ని గ్రామ పంచాయితీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు మరియు సచివాలయాల సిబ్బందికి, ఉపాధి హామీ పథకం సిబ్బందికి అవగాహనా కార్యక్రమం నిర్వహించి విధి విధానాలపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి వరాధిని, ఎపివో రామారావు పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచితస్థానం : ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్త: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి



రామకృష్ణారెడ్డి అన్నారు. మండలం లోని అమ్మకుంట గ్రామానికి చెందిన 20 టీడీపీ కుటుంబాలు మంగళవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో టీడీపీని వీడి వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే పీఆర్కే వీరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లోనూ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవడానికి మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.

## పోలేపల్లిలో 448 మందికి వైద్య పరీక్షలు

దుర్గి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :పోలేపల్లిలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 445 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరాన్ని ఎంపిడిఓ సమతావాణి, తహశీల్దారు రమేష్‌కుమారులు సందర్శించి శిబిరంలో అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపులను నిర్వహిస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశం శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి, వెంకటరెడ్డి, డాక్టర్ సైదులు, యంపిపో బెంజిమెన్, పంచాయితీ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ బాజీబాబా దర్గాలో ప్రార్థనలు

పెదకాకాని.అక్టోబర్10.ప్రభాతవార్త: మండలకేంద్రమైన పెదకాకానిలోని బాజీబాబా దర్గా నందు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మంగళవారము కదిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వవిప్ అత్తార్ చాంద్ భాషా అధ్వర్యంలో దువా కార్యక్రమం



జరిగింది.ఈసందర్భంగా చాంద్‌భాషా మాట్లాడుతూ చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం చాలా దారుణమని ఎఫ్ఐఆర్ లో తన పేరు లేకుండా గత 32రోజుల నుంచి కావాలని తనని వేధిస్తున్నారని తెలిపారు.రాబోయే రోజుల్లో జగన్‌రెడ్డికి అంతకు అంతా చెల్లించక తప్పదని త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యముల బయటికి వస్తారని అన్నారు.రాష్ట్రా తెలుగుదేశం పార్టి అర్గనైజింగ్ సెక్రెటరీ బండారు హుస్సేన్,గోనుగుంట్ల కోటేశ్వరరావు,జనసేన నాయకుడు పొనుగుటి శ్రీనివాసరావు,రాష్ట్ర తెలుగు యువత అర్గనైజింగ్ సెక్రెటరీ షేక్.హుసేన్ భాషా,రాష్ట్ర కార్యలయ అహ్వానకమిటీ సభ్యులు ఎం.ఎం.బేగ్,ఇందిరాప్రియదర్శిని, తెలుగుమహిళ వెన్నెల పాలడుగు వరలక్ష్మి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుజరాత్ తైక్వాండో పోటీల్లో 'స్టెమ్' విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త : ఇటీవల గుజరాత్‌లో జరిగిన సిఐఎస్‌సిఈఎస్ నేషనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ తైక్వాండో పోటీల్లో స్టెమ్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి స్టెమ్ పాఠశాల కీర్తిపతకాన్ని ఎగురవేశారు.పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అండర్-14 కేటగిరిలో



ఎం.అక్షర, ఎన్.కె.సనా, బి.అభిరామ్, ఆర్.నిశాంత్, ఎన్ కె అబ్దుల్,సిహెచ్ బాజీ కాంస్య పతకాలు సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థు లందర్ని పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ రెవ.భరత్‌రెడ్డి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్టెమ్ పాఠశాల విద్యాతోనే కాదు క్రీడలు మరియు తైక్వాండో పోటీల వంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొని ఎంతో ప్రతిభ కనబరిచిన మా విద్యార్థులు పాఠశాలకే కాదు గుంటూరు నగరానికే వన్నె తెస్తున్నారని కొనియాడారు.విద్యార్థులు సాధించిన ప్రతిభలో వారికి శిక్షణ ఇచ్చిన కోచ్ కాశీనాథ్‌ను అభినందించారు. ఉప ప్రధానోపాధ్యాయులు వి.రమాదేవి,వై.విజయమౌనిక మరియు ఉపాధ్యాయులు ఎంతో సంతోషించి విద్యార్థులకు తమ ఆశీస్సులను తెలియజేశారు.

## 5కే రన్ బ్రోచర్ ఆవిష్కరణ

గుంటూరు స్పోర్ట్స్, అక్టోబర్ 10, ప్రభాతవార్త : ఈనెల 12న బి.ఆర్.స్టేడియంలో జరిగే రాజు(మంతెన) అండ్ రవి(నరాలశెట్టి) ఓపెన్ 5కే రన్‌కు సంబంధించి బ్రోచర్‌ను స్థానిక



బి.ఆర్.స్టేడియంలోని డిఎస్ఏ కార్యాలయంలో జిల్లా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ జి.వేంకటేశ్వరరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పరుగు నిర్వహణ వలన క్రీడాకారుల్లో పోటీతత్వం పెరుగుతోందన్నారు.ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించడానికి కావాల్సిన సదుపాయాలను జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అందిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో పరుగు అధ్యక్షులు నరాలశెట్టి రవికుమార్,అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ లు పాల్గొన్నారు.

## '70శాతం మానసిక సమస్యలు ఒత్తిడితోనే'

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త : 70శాతం మానసిక,ఆరోగ్య సమస్యలు ఒత్తిడి ద్వారానే వస్తున్నాయని అనేక ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయని ఒత్తిడిని ప్రారంభంలో అదుపుచేయకపోతే ఒత్తిడి ముదిరి డిప్రెషన్ కి దారి తీస్తుందని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్య సభలో డాక్టర్ హరిమానస మాట్లాడుతూ అన్నారు.అవగాహన కార్యాలయంలో మానసిక ఆరోగ్య వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది.డాక్టర్ హరి మానస తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నేటి పరిస్థితులు మనిషిని టెన్షన్‌లోకి నెట్టివేస్తున్నాయని ఉదయం మేల్కొన్నప్పటినుంచి రాత్రి పడుకునే వరకు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని,సమస్యల పరిష్కారం కోసం ప్రతివ్యక్తి పాజిటివ్ దృక్పథం అలవర్చుకోవాలన్నారు.సీనియర్ వైద్యులు డాక్టర్ రాజరాజేశ్వరీ మాట్లాడుతూ ఒత్తిడి తగ్గాలంటే ప్రతివ్యక్తి పాజిటివ్ దృక్పదం,ఉత్తమ ఆలోచనా విధానం,సహనం,సమన్వయం కలిగి ఉండాలన్నారు.మానసిక వైద్యురాలు డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ మానసిక సమస్యలతో బాధపడుతున్నవారు వైద్యులను సంప్రదించాలన్నారు.సభలో మానసిక వైద్యులు డాక్టర్ యాస్మిన్,డాక్టర్ లక్ష్మీ ప్రసంగించారు.

## భారత క్రీడాకారులకు అభినందన

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త : చైనా వేదికగా పక్షం రోజులపాటు సాగిన ఆసియా క్రీడల్లో 107పతకాలు సాధించిన భారత క్రీడకారులను అవగాహన సంస్థ అభినందిస్తుంది.స్వర్ణాలు 28, రజతాలు 38, కాంస్యా 41 సాధించారని అవగాహన సంస్థ హర్షం వెలిబుచ్చుతుంది.మన క్రీడాకారులు పట్టుదలగా శ్రమించి,ఫలితాన్ని రాబట్టారని దాదాపు పోటీపడ్డ ప్రతి క్రీడాంశంలో విజయాన్ని అందిపుచ్చుకున్నారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.

## సుమేధ హైస్కూల్లో బాలోత్సవ్-6 ప్రారంభ వేడుకలు

గుంటూరు విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త : స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్లో బాలోత్సవ్-6 ,2023 ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా 29వ వార్డు కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి,నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ తిరుపతిరెడ్డి బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు.అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని నెలరోజుల ముందు నుంచి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు.పడాల సుబ్బారెడ్డి మాట్లాడుతూ బాలల శారీరక,మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు.నెలరోజుల పాటు నిర్వహించే బాలోత్సవంలో లిటరరీ,కల్చరల్,స్పోర్ట్స్ గేమ్స్ విభాగాల్లో 32ఈవెంట్స్ కండక్ట్‌చేసి 2500 ప్రైజెస్ ఇవ్వబోతున్నామని స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడిపి అభిమానుల సర్వమత ప్రార్థనలు

దుర్గి, అక్టోబర్ 10, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అభిమానులు మంగళవారం సర్వమత ప్రార్థనలు చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ జైల్లో ఉన్న ఆ పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి



నారా చంద్రబాబునాయుడు భేషరత్తుగా విడుదల కావాలని కోరుతూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, మసీదు, చర్చీలలో ప్రార్థనలు చేశారు. దుర్గి వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మసీదులో ప్రార్థనలు చేశారు. అనంతరం ఎయల్‌సి చర్చిలో కొవ్వొత్తులతో ప్రత్యేక ప్రార్థనలు చేసి తమ నాయకుడు ఎటువంటి ఆరోపణలు లేకుండా కడిగిన ముత్యంలా విడుదల కావాలని కోరుతూ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల దాసు, సూరె వెంకటేశ్వర్లు, ఆకుల చెన్నయ్య, పగడాల చెన్నకేశవరావు, వంకమల్ల కోటేశ్వరరావు, ఆంజనేయులు, అమర్, శ్రీనివాసరావు, సుబ్బారావు, మేకల రాముడు, శెట్టిపల్లి నరసింహరావు, కాసుల లక్ష్మీనారాయణ, బొల్లెద్దుల శాంతి, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించేలా కృషి చేయండి

విజయపురిసౌత్, అక్టోబర్ 10 ప్రభాతవార్త : విజయపురిసౌత్‌లో మంగళవారం మాచర్ల మండలంలోని లాచ్చంబావి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాచర్ల మండల పరిషత్ అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ



కార్యక్రమానికి వచ్చిన ప్రతి పేద ప్రజలకు అన్ని వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి గర్భిణీ స్త్రీలకు హెల్త్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికీ సందేహాలు లేకుండా ప్రతి కుటుంబానికి అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యశ్రీసేవలు పొందిన తర్వాత సంబంధిత పేషెంట్‌లకు అవసరమైన మందులు అందేలా ఆ మేరకు పర్యవేక్షణ ఉండేలా తగిన రీతిలో ఆరోగ్య సురక్ష ద్వారా మ్యాపింగ్ చేస్తూ వీరికి ఎలాంటి సమస్య లేకుండా చూడాలని, సమయానికి మందులు అందేలా, మళ్ళీ అవసరమైన చెకప్‌లు చేయించేలా, అవసరమైన చికిత్స లేదా మందులు అందేలా తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సరోజినిదేవి, ఏవో (పిఆర్ అండ్ ఆర్‌డి) కోటేశ్వరరావు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఫణింద్రకుమార్, డాక్టర్ వైస్లీ, డాక్టర్ శివాలిలా, ప్రత్యేక వైద్య ఆరోగ్య నిపుణులు, పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, సర్పంచ్ వెంకటేశ్వర్లు, రేగులవారం సర్పంచ్ మాధ్యానాయక్, మాజీ సర్పంచ్ వెంకయ్య, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 4 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్‌కే విజయ అవకాశాలు : మాజీమంత్రి కాసు

నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త : దేశంలోని నాలుగు రాష్ట్రాలలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే విజయ అవకాశాలు కనిపిస్తున్నాయని మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి, కాంగ్రెస్‌కు మధ్య పోటీ ఉత్కంఠంగా ఉన్నా కాంగ్రెస్ పార్టీకే విజయ



అవకాశాలు ఉన్నాయన్నారు. అదే విధంగా రాజస్థాన్‌లోనూ బిజెపితో పోటీ పడుతున్న కాంగ్రెస్ పార్టీ అక్కడ విజయం సాధిస్తుందన్నారు. అదే విధంగా మిజోరాంలోనూ స్థానిక పార్టీలతో కలిసి కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. మాజీమంత్రిగా తనకు ఉన్న రాజకీయ అనుభవంతో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయంపై ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వైకాపా పాలనలో రాష్ట్రం వెనక్కి

నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త : వైకాపా పాలనలో రాష్ట్రం వెనక్కివెళ్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా 28వ రోజు రిలే నిరాహారదీక్షలను పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య దీక్షా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిమి రామిరెడ్డి, వాసిరెడ్డి రవి, కొల్లి వెంకటేశ్వర్లు, కడియం కోటి



సుబ్బారావు, కొట్టా కిరణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ దొంగ కేసులు పెట్టి అక్రమంగా జైళ్ళకు పంపిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే వడ్డీతో సహా వైకాపాకు చెల్లిస్తామన్నారు. నాలుగున్నరేళ్ళ పాలన చేసి రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్ళారన్నారు. లోకేష్ యువగళం, చంద్రబాబు రోడ్డు షోలకు ప్రజాదరణ చూసి తట్టుకోలేక ఆయనను అక్రమంగా జైల్లో వేశారని డాక్టర్ అరవింద్‌బాబు విమర్శించారు.

## శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాకేష్

నరసరావుపేట టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త : శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూండాల రాకేష్ ఎంపికయ్యారు. నరసరావుపేటకు చెందిన రాకేష్‌ను నియమించినట్లు కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి నియామక ఉత్తర్వులను ప్రకటించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ తెలుగుభాష అభివృద్ధికి కళావేదిక ప్రపంచ వ్యాప్తంగా కృషి చేస్తుందన్నారు. తనకు అందించిన బాధ్యతను శక్తివంచెన లేకుండా నిర్వహిస్తానని తెలిపారు.

## ఎస్సీ కాలనీలో డాక్టర్ కడియాల చేయూతతో మంచినీటి సౌకర్యం

రొంపిచర్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మండలంలోని మునమాక గ్రామంలోని ఎస్సీ కాలనీలో టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ ఆర్థిక సహాయంతో మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. మంచినీటి సౌకర్యం కల్పించే బోరింగ్ పంపును డాక్టర్ కడియాల లలిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ కాలనీలో బోరింగ్



పంపును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కాలనీవాసులు నీటి సమస్యను తమ దృష్టికి తీసుకురావడంతో తమ సొంత నిధులతో బోరింగ్ పంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంతోకాలం నుండి బాధితులు నీటి కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో శ్రీరామరక్ష: వైకాపా నేత శ్రీనివాసరావు

విజయపురిసౌత్, అక్టోబర్ 10 ప్రభాతవార్తః జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికీ శ్రీరామరక్ష అని వైసీపీ నియోజకవర్గ నేత బూడిద శ్రీనివాసరావు అన్నారు. మాచర్ల మండలం లచ్చంబావిలో



మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదలు అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఖర్చు లేకుండా సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సేవలు అందుతాయన్నారు. కార్పోరేట్ హాస్పిటల్స్ వైద్యులు ఉచితంగా వైద్య సేవలందించి మందులను అందజేస్తారన్నారు. వ్యాధి నయం అయ్యే వరకు పర్యవేక్షిస్తారన్నారు. వైద్యాధికారులు వైద్య శిబిరం నిర్వహించి ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అంగన్‌వాడీ పౌష్టికాహారం స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు ఎంపీడీవో సరోజినిదేవి, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, ఆర్ఐ ఫణికుమార్, వైద్యులు వెస్లి, శివలీలా, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాధ్యానాయక్, మాజీ సర్పంచ్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి: శ్రీనివాసరావు

మాచర్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్తః ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని వైసీపీ నియోజకవర్గ నేత బూడిద శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం 2024-25 ఆర్థిక సంవత్సరం పనులు



గుర్తింపుపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి పెద్ద పీట వేయాలన్నారు. పని అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధిహామీ పథకంలో పని కల్పించాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా ఉండి గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఉపాధిహామీ పనుల్లో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు. జడ్పీటీసీ మల్లుస్వామి, ఎంపీడీవో సరోజినిదేవి, ఏపీడీ సురేంద్ర బాబు, ఏపీవో నాగశ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, .హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటో

## 'ఓరుగంటి సేవలు ప్రశంసనీయం'

మాచర్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్తః వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు సేవలు ప్రశంసనీయమని క్లబ్ జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం చెన్నకేశవరావును



దుశ్శాలువలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లా కమిటి ఉత్తమ అధ్యక్షునిగా చెన్నకేశవరావును ప్రకటించడం హర్షణీయమన్నారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యాన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. తిరువీధి వెంకటనాగేశ్వరరావు, పందిరి నరసింహారావు, చుండూరు సత్యనారాయణ, బొచ్చు రాజ్‌కుమార్, నేరేళ్ల నాగేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన విద్యతోనే సమాజంలో గుర్తింపు

### - కృష్ణవేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య

మాచర్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్తః ఉన్నతమైన విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కృష్ణవేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య అన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ ఎంతో కీలకమని, ఈ దశ నుంచే ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు పునాది పడుతుందన్నారు. పల్నాట క్రమశిక్షణతో కూడిన అత్యుత్తమ విద్యాబోధన అందించేందుకు తమ కళాశాల ఎప్పుడూ



ముందుంటుందన్నారు. తమ కళాశాల విద్యార్థులకు విద్యతోపాటు మంచి నడవడిక, క్రమశిక్షణ నేర్పుతామన్నారు. తమ కళాశాల విద్యార్థులు నేడు ఎంతో ఉన్నత స్థితిలో ఉన్నారని, అది మాకెంతో గర్వకారణమన్నారు. ప్రతియేటా అత్యుత్తమ ఫలితాలు సాధించడంలోనూ తామెప్పుడూ మొదటిస్థానంలోనే నిలుస్తుంటామన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పట్ల ఎంతో ఆధారాభిమానులు చూపుతున్నారని, వారందరి పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరిస్తున్నామని, వారందరికి అభినందనలు చెప్పారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం షకీనా మాట్లాడుతూ బాగా చదువుకోవడం వలన మంచి ఉపాధిని పొందవచ్చన్నారు. సీనియర్ అధ్యాపకుడు సుబ్బారావు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. సీనియర్ అధ్యాపకుడు కేలం ఆదినారాయణ విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రసంగించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన యూనిట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు చినదాసు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది : కన్నా

సత్తెనపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, దాంతోనే చట్టాల్లోని లోపాలను ఉపయోగించుకొని చంద్రబాబును నెల రోజులుగా జైల్లో పెట్టించాడని టిడిపి ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం కన్నా విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్‌లకు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. రాష్ట్రానికి తాను ఏం చేశాడో చెప్పుకోలేని పరిస్థితిలో జగన్ ఉన్నాడన్నారు. లేని ఇన్నర్ రింగురోడ్డులో



మాజీమంత్రి నారాయణ, హెరిటేజ్ ఎలాంటి లబ్ది పొందలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో ఎటువంటి పస లేదని, రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి జగన్ చేసిన అన్యాయం ముందు ఇప్పుడు పెడుతున్న కేసులు చాలా చిన్నవని అన్నారు. ఆంధ్రుల ఆస్తులను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అప్పజెప్పి అక్కడ రియల్‌ఎస్టేట్ వ్యాపారులను బాగు చేస్తున్నాడన్నారు. కృష్ణా జలాల విషయంలో రైతుల నోరు నొక్కి అన్యాయం చేస్తున్నాడని, ఈ అన్యాయాలన్నింటిని గడపగడపకు ప్రభుత్వం పేరిట ఇళ్ళవద్దకు వస్తున్న శాసనసభ్యులను పట్టుకొని నిలదీయాలని ప్రజలను కోరుతున్నానన్నారు.

## తెలుగుయువత ఆధ్వర్యంలో జలదీక్ష

సత్తెనపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా తెలుగుయువత ఆధ్వర్యంలో మంగళవారం జలదీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుయువత నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ కక్షతో చంద్రబాబును అరెస్ట్ చేయించి అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ఇందుకు నిరసనగా



జలదీక్షను చేపట్టామన్నారు. రాష్ట్రంలో సైకో జగన్‌రెడ్డి ప్రభుత్వం దిగిపోయి చంద్రన్న పాలన రావాలని, అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు వి.అజయ్‌కుమార్, సి.హెచ్.రాఘవ యాదవ్, మాగుంట నాగం కార్తీక్, జె.శ్రీనివాసరావు, పి.సుధీర్, షేక్.నాగూర్‌వలి, ప్రకాష్, ఎస్సీ సెల్ నాయకులు బండారు నాగరాజు, మారెళ్ళ స్వామి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణకు నిధుల కేటాయింపు : ఎం.పి.లావు

:



సత్తెనపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణకు నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు రూ.5 లక్షలను అందజేయనున్నట్లు తెలిపారు. మంగళవారం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ఆధునీకరణకు నిధులు కావాలని కోరడంతో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు స్పందించి రూ.5 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆసుపత్రి మొత్తం కలియతిరిగి పరిశీలించారు. అనంతరం ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలును ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఓటర్ల జాబితా తయారీలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం : ఆర్డీవో



సత్తెనపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : ఓటర్ల జాబితా తయారీలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఆర్డీవో రాజకుమారి అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రతినిధులు, డివిజనల్ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. నూతన ఓటర్ల నమోదు, తొలగింపు, దొంగ ఓట్లు, ఓటరు నియోజకవర్గ మార్పు తదితర అంశాలపై చర్చించారు. పోలింగ్‌స్టేషన్ల రేషనలైజేషన్ నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధుల సూచనలు, సలహాలను ఆర్డీవో నమోదు చేసుకున్నారు.

## భవిత కేంద్రాలకు మెరుగైన వసతులు కల్పించాలి

సత్తెనపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మానసిక దివ్యాంగులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న భవిత కేంద్రాలకు మెరుగైన వసతులు కల్పించాలని న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని వెంగళరెడ్డినగర్‌లో ఉన్న భవిత కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో



భవిత కేంద్రాలను సందర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రాలు ఉండటం వలన మానసిక వికలాంగులకు మంచి భరోసాను ప్రభుత్వం కల్పిస్తే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ఇన్‌చార్జి కె.విజయకుమారి, పారా లీగల్ వాలంటీర్ షేక్.ముబారక్, హెచ్‌ఎం కె.రిబ్కా, ఉపాధ్యాయులు పి.శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ శివయ్యకు ప్రణమిల్లిన భక్తులు



పెదకూరపాడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి త్వరగా విడుదల కావాలని కోరుతూ నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడులోని శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు తొలగిపోవాలని మోకాళ్ళపై కూర్చొని ప్రార్థనలు చేశారు. తెలుగు మహిళలు ముంతాజ్, ముఖ్య నేతలు భాష్యం ఆంజనేయులు, మాగులూరి కృష్ణారావు తదితరులు ఉన్నారు.

## ప్రజలకు పరిపూర్ణ ఆరోగ్యమే 'ఆరోగ్య సురక్ష' లక్ష్యం: ఎమ్మెల్యే 'అన్నాబత్తుని'

తెనాలి, అక్టోబరు 10, ప్రభాత వార్త : ప్రజలందరికి పరిపూర్ణమైన ఆరోగ్యం అందించే లక్ష్యం దిశగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో వ్యయప్రయాసలతో కొనసాగిస్తుందని ప్రజల ఆరోగ్యమే ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. జగనన్న ఆరోగ్య



సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక చినరావూరు కమ్యూనిటీ హాలు ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణులు వైద్య సేవలు అందించారు. ఈ క్రమంలో జనరల్ ఓపి 176, సర్జరీ ఓపి 98, పిజిషియన్ ఓపి 82, ఆప్తమాలజీ ఓపి 181మందిని పరీక్షించారు. వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలందరికి మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చే విధంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆ దిశగానే క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి నిర్ధేశించిన ప్రదేశాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, వార్డు కౌన్సిలర్లు కుర్రా సుజాత, కొర్రా యశోధలక్ష్మీ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరు హెలెన్‌నిర్మల, వైసిపి నాయకులు కఠారి వెంకటేశ్వరరావు, తాడిబోయిన రమేష్, దుబాయ్‌బాబు, డిప్యూటీ డిఎం హెచ్ ఇ.అన్నపూర్ణ, సిడిపిఓ ఎం.సునీత, పలువురు వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 29వ రోజుకు చేరిన 'బాబు కోసం మేము సైతం' దీక్షలు

తెనాలి, అక్టోబరు 10, ప్రభాత వార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాస్వామ్య వాదులు రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో తెనాలి బోసురోడ్డులోని స్వరాజ్ సెంటర్ ప్రాంగణం వేదికగా బాబు కోసం మేము సైతం అంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 29వ రోజుకు



చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని సందర్శించి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ దీక్షలో ఉన్న వారికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఇదే క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పిల్లి మాణిక్యలారావు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా మాణిక్యలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలను తమదైన శైలిలో వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వికృత ఆనందం తారా స్థాయికి చేరిందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని త్వరలోనే జగన్మోహనరెడ్డి పాలన తుడిచి పెట్టుకోవడం తధ్యమన్నారు. అనంతరం దీక్షలో ఉన్న వారికి నిమ్మరం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, దేవినేని రమాదేవి, మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు తదితర పార్టీలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు త్వరగా విడుదల కోరుతూ ప్రత్యేక పూజలు

కొల్లూరు, అక్టోబరు 10, ప్రభాత వార్త : మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో నిర్ధోషిగా బయటకు రావాలని, సుప్రీం కోర్టులో క్వాష్ పిటీషన్ కొట్టి వేయాలని కోరుతూ కొల్లూరు మండలంలో మంగళవారం అనంత భోగేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రత్యేక



పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్థానిక లూథరన్ పరిశుద్ధ దేవాలయం నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మైనేని మురళీకష్ణ, సంగం డైరీ డైరెక్టర్ గుత్తికొండ జ్ఞానానంద భగవాన్, యలవర్తి కోటేశ్వరరావు, కోగంటి శివ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, గుమ్మడి శివ, సుంకర రాంబాబు, పోతార్లంక కుటుంబరావు, కాసరనేని మోహన్, దూళిపూడి కృష్ణ, తోట సాంబశివరావు, గద్దె నాగేశ్వరరావు, ప్రకా మధు, కోగంటి సాంబయ్య, మున్నంగి విజయ్, యడ్ల శ్రీనివాస్, బుర్రి జగన్, జోగి, భీమయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో ఫోర్ ఫ్రంట్ స్కూల్ డైరెక్టర్ నవీన్‌పాల్ జన్మదిన వేడుకలు

కొల్లూరు, అక్టోబరు 10, ప్రభాత వార్త : మండల కేంద్రమైన కొల్లూరులో మంగళవారం ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో స్కూల్ డైరెక్టర్ నవీన్‌పాల్ జన్మదిన వేడుకలు మంగళవారం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బారీ కేక్‌ను ఆయన కట్ చేశారు. అనంతరం స్కూల్ విద్యార్ధులకు విజయవాడ ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ నీవన్‌పాల్, ప్రిన్సిపాల్ అనితకుమారి, రాజన్, డాక్టర్లు రాజదినేష్, స్వరూపఖాన్, ఉదయ్‌కిరణ్, ఫాస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## సురక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపిడిఓ విజయలక్ష్మీ

కొల్లిపర, అక్టోబరు 10 ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ విజయలక్ష్మీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నవరంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల వైద్యాధికారి



లక్ష్మీసుధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయలక్ష్మీ మాట్లాడుతూ ఇంటింటి సర్వే ద్వారా ప్రతి కుటుంబంలోని సభ్యులందరికీ ఇళ్ళ వద్ద ఏడు రకాల పరీక్షలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులతో గుర్తించిన వారికి వైద్యశిభిరాల ద్వారా స్పెషలిస్టుల ద్వారా చికిత్స అందించటం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాతా శ్రీలక్ష్మీ, మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, తాతా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగు ...బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ



బెల్లంకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త : బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతుందని మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి అన్నారు. మండల పరిధిలోని బెల్లంకొండ టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఈ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్టీ అభివృద్ధికి బూత్ కమిటీ కన్వీనర్లు కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి కన్వీనర్ 400 కుటుంబాల్ని కలిసి వారికి ఇచ్చే పథకాలను, వాళ్ళకు సంవత్సరానికి వచ్చే ఆదాయాన్ని బాబు షూరిటీ పథకం ద్వారా తెలియజేయాలన్నారు. అప్పుడే పార్టీపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా టిడిపి అధికారంలోకి వస్తుందన్నారు. సమావేశంలో మైనార్టీ సెల్ కార్యదర్శి పిఎస్కే మస్తాన్‌షరీఫ్, బెల్లంకొండ గ్రామ సర్పంచ్ గణపతి నాగేశ్వరరావు, బిసి అధ్యక్షులు గంగారం ఒడిస్సా కొండయ్య, ఎస్.రామయ్య, శ్రీరామమూర్తి, వెన్న సీతారాంరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## క్రోసూరులో కొవ్వొత్తుల ర్యాలీ

క్రోసూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా మంగళవారం మండల కేంద్రమైన క్రోసూరులో టిడిపి ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ



జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ కౌంటర్ కాశీ, నాయకులు మనం శ్రీనివాసరావు, కొమనేని సతీష్, ముస్తఫా, అనిమల్, పూర్ణచంద్రరావులు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ జగన్‌మోహన్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. నైపుణ్యాభివృద్ధి స్కాంలో ఎటువంటి ఆధారాలు లేకపోయినప్పటికీ చంద్రబాబుపై అక్రమంగా నిందమోపి జైలు పాలు చేశారన్నారు. చంద్రబాబుకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ జగన్‌మోహన్‌రెడ్డిని అధికారంలో నుండి దించేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోక వెంకట్రావు, దామచర్ల కాశీ, తాపీ మేస్త్రీ వెంకటరావు, సిల్కాజి, పాలుదుద్దుల యోహాను తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం

పెదకూరపాడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మండలంలోని 75 తాళ్ళూరు గ్రామంలో సచివాలయం నందు విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్ ని గుడ్‌షెఫర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రిసోర్స్‌పర్సన్



బాబు మాట్లాడుతూ బాలలకు ఏమైనా ఇబ్బందులు జరుగుతూ ఉంటే వాటిని మనం ఆపాలన్నారు. అలాగే బాల్య వివాహాలు కానీ, బాలికల వేధింపులు గాని, 14 సంవత్సరాల పిల్లలు పనులకు వెళ్తున్నా అట్టివారిని గుర్తించి స్కూళ్ళకు వెళ్ళే విధంగా చూడాల్సిన బాధ్యతను ప్రభుత్వ అధికారులు అనగా సెక్రటరీ మహిళా పోలీస , అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, ఎన్జీవోస్‌లు తీసుకోవాలన్నారు. అలాగే బాలలకు నాలుగు హక్కులను భారతదేశం 1992వ సంవత్సరంలో నాలుగు హక్కులను బాలలకు కల్పించడం జరిగిందన్నారు. ఒకటి జీవించే హక్కు, రెండు రక్షణ పొందే హక్కు, మూడు అభివృద్ధి చెందే హక్కు, నాలుగు భాగస్వామ్యపు హక్కు, అలాగే వీటితో పాటు చదువు ఒకటే కాకుండా సంస్కృతిక కార్యక్రమాలపై గేమ్స్, డ్రాయింగ్, ఇతర యాక్టివిటీస్ మీద వారికి అవగాహన కల్పించి వారిని పాటిస్పేట్ చేసే విధంగా మనం తయారు చేయాలన్నారు.

## చంద్రబాబు క్షేమం కోరుతూ ప్రత్యేక పూజలు





వినుకొండ, అక్టోబర్10, ప్రభాతవార్త: తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులు తొలగిపోయి కడిగిన ముత్యంలా బయటకు రావాలని స్థానిక గుంటి ఆంజనేయస్వామి దేవాలయంలో తెదేపా నాయకులు, తెదేపా తెలుగు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ చంద్రబాబును ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక జగన్ అక్రమ కేసులు బనాయించారని అన్నారు. కార్యక్రమంలో పి.వి సురేష్‌బాబు, సైదారావు, ఆయూబ్‌ఖాన్, సౌదాగం జానీ, పత్తి పూర్ణ, పెమ్మసాని నాగేశ్వరరావు, గోరంట్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**మోతీ మసీదులో.:** చంద్రబాబునాయుడు అక్రమ కేసుల నుంచి బయటకు రావాలని ముస్లిం మైనార్టీ నాయకులు స్థానిక మోతీ మసీదు వద్ద దువా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు షమీం, సౌదాగర్ జానీ తదితరులు మాట్లాడుతూ జగన్ అవినీతి, అక్రమాలు ఎత్తిచూపినందుకే చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. సైకో జగన్‌ను ప్రజలు తరిమికొడతారన్నారు. కార్యక్రమంలో పఠాన్ ఆయూబ్‌ఖాన్, అజీజ్, దస్తగిరి, కరిముల్లా పాల్గొన్నారు.

## 'పనుల గుర్తింపునకు గ్రామ సభలు నిర్వహించాలి'

నూజెండ్ల, అక్టోబర్10, ప్రభాతవార్త: 2024-25 ఆర్థిక ఏడాదికిగాను పనులు గుర్తింపుకు మండల్ లెవల్ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్, ఎంపిటిసి, పంచాయితీ కార్యదర్శి, ఉపాధి సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లుకు అవగాహన కార్యక్రమం ఎంపిపి మేడం జయరామిరెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముఖ్య



అతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ జోషప్ పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలు నిర్వహించి పనులు తీర్మానం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ చిన్నబ్బాయి యాదవ్, సొసైటీ ఛైర్మన్ పారా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే 'బొల్లా'

ఈపూరు, అక్టోబర్10, ప్రభాతవార్త: మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో నూతన గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రంను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం అవినీతిరహిత పాలన చేస్తుందన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే



మక్కెన, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

వినుకొండ, అక్టోబర్10, ప్రభాతవార్త: పట్టణంలోని బస్‌స్టాండ్ ఎదురుగా గల ఒక మొబైల్ షాపు నందు అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బి. రామకృష్ణ అనే వ్యక్తిని వినుకొండ సెబ్ అధికారులు అదుపులోకి తీసుకొని అతని వద్ద గల 9 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సెబ్ ఇన్స్‌పెక్టర్ ఆర్. విజయభాస్కర్‌రావు తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ అధికారులు, పాల్గొన్నారు.



## విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం



పెదకూరపాడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త : మండలంలోని 75 తాళ్ళూరు గ్రామంలో సచివాలయం నందు విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్ ని గుడ్‌షెఫర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రిసోర్స్‌పర్సన్ బాబు మాట్లాడుతూ బాలలకు ఏమైనా ఇబ్బందులు జరుగుతూ ఉంటే వాటిని మనం ఆపాలన్నారు. అలాగే బాల్య వివాహాలు కానీ, బాలికల వేధింపులు గాని, 14 సంవత్సరాల పిల్లలు పనులకు వెళ్తున్నా అట్టివారిని గుర్తించి స్కూళ్ళకు వెళ్ళే విధంగా చూడాల్సిన బాధ్యతను ప్రభుత్వ అధికారులు అనగా సెక్రటరీ మహిళా పోలీస , అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, ఎన్జీవోస్‌లు తీసుకోవాలన్నారు. అలాగే బాలలకు నాలుగు హక్కులను భారతదేశం 1992వ సంవత్సరంలో నాలుగు హక్కులను బాలలకు కల్పించడం జరిగిందన్నారు. ఒకటి జీవించే హక్కు, రెండు రక్షణ పొందే హక్కు, మూడు అభివృద్ధి చెందే హక్కు, నాలుగు భాగస్వామ్యపు హక్కు, అలాగే వీటితో పాటు చదువు ఒకటే కాకుండా సంస్కృతిక కార్యక్రమాలపై గేమ్స్, డ్రాయింగ్, ఇతర యాక్టివిటీస్ మీద వారికి అవగాహన కల్పించి వారిని పాటిస్పేట్ చేసే విధంగా మనం తయారు చేయాలన్నారు.

# దసరా మహోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం


గుడిలో వెలసిన ముత్యాలమ్మ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 10 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా మహోత్సవాలకు ముస్తాబౌతుంది. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు ఓ వైపు దేవస్థానం మరో వైపు ప్రైవేటు వ్యక్తులు వివిధ దేవి దేవాలయాల్లో నిర్వహణకు సిద్ధం చేస్తున్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఇప్పటికే పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబులు ప్రారంభించారు. ఇక కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు తొమ్మిదిరోజుల పాటు నిర్వహించుటకు సిద్ధం చేస్తున్నారు. దేవస్థానం సారధ్యంలో ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయంలోనూ, ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయం ఆనవాయితి. అలాగే బాల జ్ఞానాంబ ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇక మహిళా భక్తుల భాగస్వామ్యంతో కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ అమ్మవారికి పూజలు అభిషేకాలతో పాటు పొంగళ్ళు పెట్టే సంప్రదాయం అమలులో ఉంది. అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో భారీ ఎత్తున అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఆలయాన్ని శనివారం నుంచే ఏర్పాట్లు చేపట్టారు. కాగా పట్టణ నడిబొడ్డులోని కొత్తపేట శీతలాంబ ఆలయం వద్ద పది రోజుల పాటు రాష్ట్ర స్థాయి కళాకారులను ఆహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ మేరకు ఇక్కడ భారీ ఎత్తున సెట్టింగ్‌లు ఏర్పాటు చేసారు. ఇక పట్టణానికి దక్షిణాన వెలసిన దక్షిణ కాళి మాత ఆలయంలో పూజలతో పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందుకు దక్షిణ కాళి మాత ఆలయం ముస్తాబౌతుంది. పుణ్యక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాలను 12రోజులు నిర్వహిస్తే దసరా మహోత్సవాలను 9 రోజుల పాటు నిర్వహిస్తారు. ఎటు చూసినా చక్కటి చలువ పందిళ్ళతో ముస్తాబు చేసారు.

**ధర్మకర్తల మండలి సౌజన్యంతో:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధర్మకర్తల మండలి, అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఆలయ ఇఓ ,ధర్మకర్తల మండలి, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే దసరా సంబరాల నిర్వహణకు సంబంధించి ఆలయాధికారులు, ధర్మకర్తల మండలి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించారు. ప్రణాళిక రూపొందించారు. భారీ ఎత్తున ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. ఆదివారం నుంచి ఉత్సవాలకు కనకాచలాన్ని ముస్తాబు చేసారు. మహిళా భక్తులకు అనుకూలంగా వేదికను రూపొందించారు. కొండపైకి వెళ్లు రెండు దారుల్లో విద్యుత్ దీపాలంకరణలో ముస్తాబు చేసారు. ముత్యాలమ్మగుడివీధి, పిట్టల వారి సందు నుంచి పెద్ద పెద్ద అమ్మవార్లను తీర్చి దిద్దారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న దేవాలయాల్లో నవరాత్రి మహోత్సవాల్ని భక్తుల భాగస్వామ్యంతో మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించబడుతుందని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నవరాత్రి మహోత్సవాలను కనకాచలంపై, ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మలు నిల్చు స్థలంతో పాటు ఆలయంలో నిర్వహించబడుతుందన్నారు. అలాగే ఆలయంలోని అమ్మవారికి నిర్వహించబడుతుందన్నారు. ఈ సారి ఉత్సవాలను ఈ నెల 15 నుంచి 23 వరకు నిర్వహించబడుతుందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అమ్మవారి ఆలయంలో నిర్వహించే ఉత్సవాల్లో సోమవారం ఆశ్వయుజ వుద్ద పాఢ్యమి నవరాత్రి ప్రారంభమౌతుందన్నారు. 15న ఆదివారం రాజరాజేశ్వరి దేవి అలంకారం, 16 సోమవారం మీనాక్షి, 17 మంగళవారం వైష్ణవీదేవి అలంకారం 18 బుధవారం మహాలక్ష్మీ అలంకారం, 19 గురువారం అన్నపూర్ణాదేవి ఆలంకారం, 20న కాత్యాయిని దేవి, లలిత త్రిపురాసుందరి దేవి ఆలంకారం, 21 న అష్టమి పూజలు శ్రీ సరస్వతి దేవి, 22 న నవమి పూజలు దుర్గాదేవి, అలంకారం, 23 సోమవారం దశమి, మహిషాసుర మర్థిని అలంకారం నిర్వహించబడుతుందని ఆలలయ ఇఓ కెవి సాగర్‌బాబు పేర్కొన్నారు.

# పునఃసమీక్ష ..అంటే రాష్ట్ర ప్రయోజనాలను కాలరాయటమే

## లాలూచీ, కేసుల మాఫీకోసం సిఎం జగన్ తాపత్రయం

**- కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులకోసం పోరాటం - రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి రంగ నిపుణులు, మేధావులు, రాజకీయపార్టీలు, రైతుసంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం**

**- టిడిపి వ్యవసాయ స్టీరింగ్‌కమిటీ సమావేశంలో పార్టీ నేతలు**

**అమరావతి, అక్టోబర్10, ప్రభాతవార్త ప్రతినిధి:** లాలూచీ, కేసుల మాఫీకోసం రాష్ట్రప్రయోజనాలను సిఎం జగన్‌రెడ్డి తాకట్టు పెడుతున్నారని రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.. కృష్ణా జలాల్లో హక్కులు కోల్పోతే రాష్ట్రంఎడారిగా మారిపోతుందని పేర్కొన్నారు. కృష్ణా జలాల పున:పరిశీలనపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అధికారం కట్టబెట్టటంపై తెదేపా జాతీయ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ స్టీరింగ్‌కమిటీ సమావేశం నిర్వహించారు.. 25 మందికి 25 మంది ఎంపిలను ఇస్తే విభజన హామీలను నెరవేర్చటంతో పాటు ప్రత్యేక హోదా సాధిస్తామని జగన్‌రెడ్డి ప్రగల్భాలు పలికారని, నేడు 31 మంది ఎంపిలున్నా లాలూచీ, కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెడుతున్నారని స్టీరింగ్ కమిటీ సభ్యులు మండిపడ్డారు.. రాష్ట్రానికి మేలు చేయకపోగా, మరింత నష్టం చేకూరుస్తున్నారని సభ్యులు మండిపడ్డారు.. తెలంగాణలోఆస్తులు కాపాడుకోవటం కోసం లాలూచీ పడుతున్నారని అన్నారు..పోలవరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలోజగన్‌రెడ్డి వైఫల్యాలను చంద్రబాబు ఎండగట్టటం వల్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. నేడు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం జరుగుతోందని, కృష్ణాజలాల్లో హక్కులు కోల్పోతే రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ఆయుకట్టు ప్రమాదంలో పడుతుందని అన్నారు. మిగులు జలాలపై అధికారం దిగువ రాష్ట్రాలకే ఉంటుందని అన్నారు. దీన్ని పున:సమీక్ష చేయటం అంటే రాష్ట్ర ప్రయోజనాలను కాలరాయటమే అన్నారు. కనీసం మంచినీరు కూడా లభించని పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. జగన్‌రెడ్డి కనీస అవసరాలను కూడ తాకట్టుపెడుతున్నారని అన్నారు.. రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే వర్షాభావంతో కరువు తాండవిస్తోందని, దాదాపు 30లక్షల ఎకరాల్లో విత్తనం పడలేదన్నారు.. ఇపుడు నీటి హక్కులను కాపాడటంలో కూడ విఫలమయ్యారన్నారు. ఈ నేపథ్యంలోకృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులు కాపాడటం కోసం టిడిపి పోరాటం చేస్తుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి రంగ నిపుణులు, మేధావులు, రాజకీయపార్టీలు, రైతు సంఘాలతోరౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించటంతోపాటు ఆయా జిల్లాల్లో రైతులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ బహిరంగ సభల ఏర్పాటు, కరపత్రాలు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు.. దీనిపై భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రకుమార్, కోన రవికుమార్, బోడె ప్రసాద్, యరపతినేని శ్రీనివాసరావు, బీసి జనార్ధన్‌రెడ్డి, జ్యోతులనెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, మన్నవ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ ఎవస్ రామకృష్ణ, అక్తర్ చాంద్‌బాషా, గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కాకినాడ కార్తికేయ బిల్డింగ్ సొసైటీ ఖాతాదారులకు 21కోట్లు టోకరా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** కాకినాడ కారి ్తకేయ బిల్డి్ంగ్ సొసైటీ ఖాతాదారులకు రూ.21కోట్లు టోకరా చేయడంతో మంగళవారం కాకినాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద బాధితులు ఆందోళన చేపట్టారు. దీంతో మాజీ మేనేజర్ హుస్సేన్, భార్య మాజీ డైరెక్టర్ అంజుమ్ సులా ్తనా ఇద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ బ్యాంకుకు చెందిన 356 ఖాతాదారుల 21 కోట్ల 58 లక్షల రూపాయలు మాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అధ్వాన్నంగా ఉన్న రోడ్లన్నీ పూర్తి చేసి బస్సు యాత్ర చేయండి

## మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ - సూదికొండ, జగన్నాథపురం వరకు పాదయాత్ర



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అద్వాన్నంగా ఉన్న రోడ్లను బాగుచేసే వరకు జగన్మోహనరెడ్డి్డకి బస్సు యా త్ర చేపట్టే అర్హత లేదని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. రోడ్లు గుంతలు పడి ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నా ముఖ్యమంత్రికి చీమకుట్టి్టనట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై జగన్‌రెడ్డి్డకి చిత్తశుద్ధి ఉంటే రోడ్లు వేసిన తర్వాతే బస్సు యాత్ర చేపట్టా్టలన్నారు. తెదేపా నాయకులతో కలిసి మంగళవారం అద్వాన్నంగా ఉన్న సూదికొండ జగన్నాథపురం వరకు తెలుగుదేశం పార్టీ జెండాలు పట్టుకుని పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శాంక్షన్ అయినా నిధులు ఖరు ్చ పెట్టి్ట రోడ్లు్ల వేయలని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని రోడ్లుకు ఇరువైపులా నీడనిచ్చే చెట్లు నరికేసి అమ్ముకుని సొమ్ములు చేసుకున్నారని ఆరోపించారు. పెద్దాపురం గుర్రాల సెంటర్ నుండి కాట్రావులపల్లి వరకు, మల్లిశాల నుండి గోకవరం వరకు 14 కోట్ల రూపాయలతో గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి ఎనిమిది కోట్ల రూపాయలు పనులు పూర్తి చేస్తే నాలుగు కోట్ల్ల రూపాయలు కాంట్రాక్ట్టర్‌కి బిల్లులు చెల్లించిన కారణంగా పనులు ఆగిపోయాయి. నిధులు ఉండి ఖరు ్చపెట్టి్ట రోడ్లు వేయకుండా అద్వాన్నంగా తయారు చేసినందుకు నిరసన తెలియజేసు ్తన్నట్లు నెహ్రూ తెలిపారు. రోడ్ల్లపై ఏర్పడిన గుంతల్లో ఒక తట్ట్ట మట్టి కూడా వెయ్యలేదని ఆ పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. ఈ ముఖ్యమంత్రి బస్సు యాత్ర చేస్తాను అని ప్రకటించడం విడ్డూరంగా ఉందని రాష్ట్రంలో రోడ్లు బాగోక అవస్థలు పడుతుంటే ఇన్నాళ్లూ గాల్లో తిరిగిన ఈ ముఖ్యమంత్రి ఎన్నికలు వస్తున్న సందర్భంలో ప్రజలపై కపట ప్రేమ వలకబోస్తూ బస్సు యాత్ర చేస్తున్నానని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఈ రోడ్లకు ప్యాచ్ వర్క్ చేసి వెంటనే రోడ్లు పూర్తి చేయాలని లేదంటే వివిధ రూపాల్లో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వివిఎస్ అప్పలరాజు, అడపా భరత్‌బాబు, మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి్ట భద్రం, పాలూరి బోసుబాబు, ఉంగరాల రాము, యర్రంశెట్టి్ట బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రలేఖనంలో ప్రతిభ చాటిన విద్యార్థిని నీహారిక


రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకుంటున్న దృశ్యం

**రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న తోలాటి నిహారిక రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో టాప్ 10 నిలిచి ప్రతిభ చాటింది, వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 8తేదీన అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో క్రియేటివ్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపక అద్యక్షులు ఆకొండి అంజి ఆద్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ీ ం వందే వేదభారతయి అనే అంశంపై చిత్రలేఖనంలో ప్రత్యేకత పొందింది. నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ నంద్యాల మనువిహార్, చిత్రకారుడు యం.రాంబాబు చేతులు మీదుగా ప్రసంశాపత్రం, షీల్డ్‌ను నిహారిక అందుకుంది. ఈసందర్భంగా రాజవొమ్మంగి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం.డి.వి.గోపాలకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని నిహారిక, డ్రాయింగ్ ఉపాద్యాయులు మిరియాల కొండబాబును చైర్మన్ చింతలపూడి వీరబాబు, ఉపాద్యాయులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిహెచ్.శివకృష్ణ, సిహెచ్.వి.వి మూర్తి, ఎస్.అప్పారావు, జి.సూర్యనారాయణ, వి.పాల్‌బాబు, ఉదయ్, విఘ్నేశ్వరరావు, నాగరాజు, ప్రసాద్‌రెడ్డి, ఆర్.వెంకటరమణ, వి.రాజమ్మ, కె.జయలక్ష్మి, గంగాభవాని, ఏసుకుమారి, జ్యోతి, శాంతిప్రియ, కె.అప్పారావు, నూకరాజు, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# కానిస్టేబుల్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం సహచర బ్యాచ్ మేట్ల ఆర్థిక సాయం

**- సాయం అందించిన సహచర బ్యాచిమేట్లకు ఎస్పీ అభినందన**




బాధిత కానిస్టేబుల్‌కు రూ.2.13 లక్షల నగదు అందజేస్తున్న జిల్లా ఎస్పీ

**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం డిటిసిలో పని చేస్తున్న కానిస్టేబుల్ ఎన్.రవికుమార్ (పిసి నెంబర్ 3144)కు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం సహచర బ్యాచిమేట్లు ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ శ్రీకెకెఎన్ అన్బురాజన్ ఐపిఎస్ చేతుల మీదుగా బ్యాచిమేట్లు, డీసీఆర్బి, రాయదుర్గంరూరల్, కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం రూరల్ సిఐలు విశ్వనాథచౌదరి, యుగంధర్, తేజోమూర్తి, శ్రీనివాసులాధ్వర్యంలో సమీకరించిన మొత్తం రూ.2.13 లక్షల నగదును ఈ రోజు అందజేశారు. ఇది వరకే ఆర్డిటి వారు జిల్లా ఎస్పీ సూచనలతో సదరు కానిస్టేబుల్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం రూ.6 లక్షలు అందజేశారు. మానవత్వంతో సదరు మొత్తాన్ని అందజేసిన, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌కి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా రూ.2.13 లక్షల సాయం అందించిన సహచర బ్యాచిమేట్లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, డిసిఆర్‌బి సిఐ విశ్వనాథ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుదాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, సహచర కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# నవీ ముంబైలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం

## టిటిడి, సింఘానియా గ్రూప్ మధ్య అవగాహన ఒప్పందం

**తిరుమల, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** నవీ ముంబైలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం తిరుమలలోని సింఘానియా గ్రూప్‌తో టిటిడి ఎంఓయూ కుదుర్చుకుంది. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టిటిడీ ఈవో ఏవి ధర్మారెడ్డి, రేమండ్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ హరి సింఘానియా సమక్షంలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ ముంబాయి ఉల్వే ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల భూమిలో రూ. 70 కోట్లతో శ్రీ వారి ఆలయాన్ని నిర్మించేందుకు దాత ముందుకు వచ్చారని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి ఏడాది కాలంలో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఈ నాగేశ్వర రావు, శ్రీ వారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, డిప్యూటీ ఈవో (డోనర్ సెల్) సెల్వం తదితరులు పాల్గొన్నారు.


టిటిడి, సింఘానియా గ్రూప్ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న దృశ్యం

# మా బాధలు తొలగించి ప్రశాంతత ప్రసాదించు: షణ్ముఖి ముత్యాలమ్మకు భక్తుల ప్రత్యేక పూజలు, అభిషేకాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడసాభిషేకాలు నిర్వహించారు. మాబాధలు తొలగించి మమ్ములను చల్లంగా చూడు స్వామీ! ప్రశాంతత ప్రసాదించు షణ్ముఖా అంటూ వేడుకున్నారు. మరో వైపు మంగళవారం రాహుకాలంలో ముత్యాలమ్మకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ ఆలయానికి మహిళల సంఖ్య అత్యధికంగా వచ్చారు.

ఆధ్మాత్మిక నిలయంలో భక్తుల సందడి: పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళ హస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడసాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టే ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు.

భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.

కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# వైభవంగా శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

## టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో భక్తులకు సేవలు: టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి

## ప్రభుత్వపరంగా పూర్తి సహకారం : జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పి పరమేశ్వర రెడ్డి

**తిరుమల, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** తిరుమల శ్రీ వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 15 నుంచి 23వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పి పరమేశ్వర రెడ్డి తో కలిసి ఈవో బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ అక్టోబరు 14వ తేది అంకురార్పణంతో ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలకు టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన చెప్పారు. అక్టోబరు 19న గరుడసేవ, 20న పుష్పక విమానం, 22న స్వర్ణరథం, అక్టోబర్ 23న చక్రస్నానం నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో వయోవృద్ధులు, దివ్యాంగులు, సంవత్సరం లోపు చిన్న పిల్లల తల్లిదండ్రుల ప్రత్యేక ప్రవేశ దర్శనాలను రద్దు చేసినట్లు ఈవో చెప్పారు. అక్టోబర్ 19న గరుడసేవ సందర్భంగా ద్విచక్ర వాహనాలను అనుమతించరన్నారు. గరుడసేవనాడు గరుడ వాహనాన్ని వీక్షించేందుకు ముందు రోజు రాత్రి నుండే అసంఖ్యాకంగా భక్తులు గ్యాలరీలలో వేచి ఉంటారన్నారు. కావున భక్తుల సౌకర్యార్థం గరుడ వాహనాన్ని ముందుగా ప్రారంభించేందుకు సాధ్యాలను అర్చకులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ నవరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడానికి టిటిడితో సమన్వయం చేసుకుని అన్ని ప్రభుత్వ విభాగాలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అంతకుముందు ఈవో విభాగాల వారగా ఏర్పాట్లపై సమగ్ర సమక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఈ నాగేశ్వర రావు, టిటిడి, జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఆర్టీసి అదికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ఇఓ ఏవి ధర్మా రెడ్డి

# రాష్ట్రంలో అన్ని పోలీస్‌స్టేషన్లలో సిసి టివీలు 14 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

**రాజంపేట అర్బన్, అక్టోబరు 10 ప్రభాతవార్త** రాష్ట్రంలో అన్ని పోలీసుస్టేషన్లకు సిసి కెమెరాల వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాధ్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అన్ని పోలీసుస్టేషన్‌లో సిసి టీవీలను సమకూర్చి కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానించి పోలీసు వ్యవస్థను పటిష్టం చేసేందుకు చర్యలు చేపట్టారు. రాష్ట్రస్థాయిలో ఈ వ్యవస్థను మానటరింగ్ చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. తద్వారా రాష్ట్రంలో ఏ పోలీసుస్టేషన్‌లో ఏమి జరుగుతున్నది తెలుసుకునేలా సర్వేలెన్స్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర పోలీసుశాఖ టెండర్లను ఆహ్వానించింది. ఇప్పటికే మొదటి దశ కింద టెండర్లు పిలిచి ఉన్నారు. తాజాగా ఫేజ్-2 కింద పోలీసుస్టేషన్లలో సిసి టివి, సర్వేలెన్స్ ఎక్విప్‌మెంట్ సరఫరా చేసేందుకు, ఇన్‌స్టాల్ చేసేందుకు, నిర్వహణ కోసం 14.90 కోట్లతో టెండర్లు పిలిచింది. ఈ మేరకు పోలీసుశాఖ ఐజి టెండరు నోటీసు ఉత్తర్వులను జారీ చేశారు. టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 16 నాటికి టెండరు గడువు ముగుస్తుందని ఐజి టెండరు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.



రాజంపేట అర్బన్ పోలీసుస్టేషన్

# లేని అవినీతిని చంద్రబాబుపై రుద్దాలని చూస్తున్నారు

**- జగన్ బెదిరింపులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు భయపడరు**

**- నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత**

**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** సీఎం జగన్‌కు ప్రతిపక్షాలపై కక్ష సాధింపు మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ కేసులతో మమ్మల్ని భయపెట్టాలని చూడటం జగన్ అవివేకం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తుండటంతో దానికి భయపడిన జగన్ అవినీతి అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు. నాలుగున్నరేళ్లుగా ఒక రూపాయి అవినీతి నిరూపించలేని జగన్, ఇప్పుడు వారిపై అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎంత అవినీతి జరిగిందనేది.. సీఐడి అధికారులు చెప్పే మాటలు చూస్తే హాస్యాస్పదంగా ఉంటుందన్నారు. అసలు అవినీతి లేని స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో కేసులు పెట్టి చంద్రబాబుని అక్రమంగా నిర్బందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కేసులో ఎక్కడ బెయిల్ వస్తుందోన్న అనుమానంతో వరుసగా కేసులు పెడుతున్నారని దీనిని బట్టే ప్రభుత్వ కక్ష సాధింపు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. టిడిపి అధికారంలో ఉండగా 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని చెప్పిన సీఎం జగన్ ఇప్పటి వరకు ఒక్క రూపాయి అవినీతి నిరూపించగలిగారా అని ప్రశ్నించారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్రబాబుకు బెయిల్ రాకుండా చేస్తున్నారని సునీత విమర్శించారు. మనుషుల్ని హత్యలు చేసి, దోపిడిలు చేసిన నేరస్తులు బయట తిరుగుతుంటే ఏ తప్పు చేయని చంద్రబాబుని జైలులో నిర్భందించారని ఆమె అన్నారు.



# అక్రమ కేసుల నుండి చంద్రబాబును కాపాడాలని పూజలు చేసిన టిడిపి నేతలు

**తిరుపతి, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** రాజకీయ కక్షతోనే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పై కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురి



చేస్తున్నారని తిరుపతి తెలుగు దేశం పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు చంద్రబాబు నాయుడు చేసిన తప్పును వైకాపా సర్కార్ నిరూపించలేకపోయిందని ఆయన నిర్దోషిగా బయటపడుతారని తెలుగు తమ్ముళ్లు ఆశా భావం వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ కేసుల నుండి బయటపడాలని కోరుతూ మంగళవారం టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్, తిరుపతి టిడిపి నియోజకవర్గం ఇన్చార్జి సుగుణమ్మ నేతృత్వంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. జైల్లో ఉన్న చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, ఆయనపై పడిన నిందారోపణలు తొలగిపోవాలని దేవుళ్ళను ప్రార్ధించారు. అనంతరం నరసింహా యాదవ్, సుగుణమ్మలు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విదానాలు ఆంధ్రప్రదేశ్‌ను అపహాస్యం పాలు చేశాయన్నారు. ఏపీని కుట్రలు, కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఏదేమైనా ఏ తప్పు చేయని చంద్రబాబుకుప్రజా ఆశీర్వాదం ఉందని దేవుని దయతో ఆయన నిర్దోషిగా బయలపడతారని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## నేడు బెంగళూరు ధర్మవరం మధ్య రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 10 ప్రభాతవార్త** నైరుతీ రైల్వే బెంగుళూరు డివిజన్ పరిధిలోని యలహంక-పెనుకొండ-సత్యసాయి ప్రశాంతి నిలయం-ధర్మవరం సెక్షన్‌లో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులు కారణంగా బుధవారం (ఈ నెల 11న) ఈమార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం-బెంగుళూరు మధ్య తిరిగే నెంబర్ 06515/16 మెమో ప్రత్యేక పాసింజర్ రైళ్లతోపాటు, బెంగుళూరు-ధర్మవరం- బెంగుళూరులమధ్య తిరిగే నెంబర్06595/96 మెమో పాసింజర్ రైలు సర్వీసులను కూడా బుధవారం (ఈ నెల 11న) ఒక రోజు పాటు రద్దు చేస్తామని తెలిపారు.

## 11న కళ్యాణదుర్గంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

### - కళ్యాణదుర్గం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



వృద్దునితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** ఈ నెల 11వ తేదిన కళ్యాణదుర్గంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. ప్రతివారంలో బుధవారం, శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా కళ్యాణదుర్గం మండల ప్రజల కోసం ఈ నెల 11వ తేదీన బుధవారం కళ్యాణదుర్గం మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని దొడగట్ట రోడ్డులో ఉన్న ఆర్డీటి ఎకాలజీ సెంటర్‌లో బుధవారం ఉదయం 10:00 గంటల నుంచి జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# కుల సమీకరణలపై రాజకీయ పార్టీల ఫోకస్

**కుల సంఘాల నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు**

**సామాజికవర్గాల వారీగా తాయిలాలు ప్రకటిస్తూ ఆకట్టుకునే యత్నం**

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాష్ట్రంలో రాజ కీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీలన్నీ రాజకీయ రణ క్షేత్రంలో యుద్ధానికి సిద్ధమవు తు న్నాయి. ఎన్నికలకు ఇంకా రెండు నెలల సమయం ఉన్నప్పటికీ ఇప్పటికే ఆయా కులసంఘాల నేతలను ఆకట్టుకునే ప్రయత్నాల్లో అభ్యర్థులు ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో తమను గెలిపిస్తే ఆయా సామాజిక వర్గాలకు పక్కా భవనాలు నిర్మించి ఇస్తామనీ, లేదా వారు అడిగిన మరేదైనా ప్రయో జనం కల్పిస్తామని హామీలు ఇస్తున్నారు. తమ నియోజకవర్గంలో ఏ సామా జిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు అనే వివరాలను సేకరించి ఒకేసారి గంపగుత్తగా ఓట్లన్నీ తమ వైపు తిప్పుకునేందుకు శాయ శక్తులా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఆయా కులాలకు చెందిన వారికి వృ త్తుల వారీగా జీవనోపాధికి పనిముట్లు కొనిస్తామనీ, లేదా ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారం అందిస్తామనీ, పలు పథకాలలో రాయితీలు, సబ్సిడీలు ఇప్పిస్తామని హామీలు ఇస్తున్నాయి. ఇక ఒకవేళ తమ సామాజికవర్గానికి చెం దిన ఓటర్లు ఎక్కువగా ఉన్న నేతకు సదరు పార్టీ టికెట్ దక్కినట్లయితే, ఇతరఅంశాలతో పాటు కుల బలమే ప్రధాన ఆయుధంగా ముందుకు సాగు తున్నారు. ఇదే అదనుగా రాష్ట్రంలోని కుల సంఘాలన్నీ సామాజిక వర్గాల వారీగా భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నాయి. అభ్యర్థిని గెలిపిస్తే తమ సామాజిక వర్గానికి ఏం చేస్తారని ప్రశ్నిస్తున్నాయి. ఇంకా కొన్ని కుల సంఘాలు మరో అడుగు ముందుకేసి ఏకంగా ఆయా నియోజకవర్గాలలో తమ సామాజిక వర్గం ఓటర్ల సంఖ్యను బట్టి టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తు న్నాయి. ఓట్లు మావి సీట్లు మీవా అంటూ నినదిస్తున్నాయి. తమ సామాజిక వర్గానికి చెందిన నేతకు టికెట్లు ఇవ్వని పార్టీల అభ్యర్థులను ఓడ గొడతామని శపథం చేస్తున్నాయి. దీంతో ఆయా సామాజిక వర్గాల ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రధాన పార్టీలకు వారి డిమాండ్లను ఒప్పుకోక తప్పడం లేదు. త్వరలో ప్రకటించే అభ్యర్థుల జాబితాలో తప్పనిసరిగా ఆయా సామాజిక వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇస్తు న్నాయి. రాజకీయ సమీకరణాల నేపథ్యంలో టికెట్లు ఇవ్వడం సాధ్యం కాని పక్షంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే ఆయా సంఘాలకు నామినేటెడ్ పదవులు ఇస్తామని బుజ్జగిస్తున్నాయి.

# గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై టీఎస్‌పీఎస్‌సీ మల్లగుల్లాలు!

### తిరిగి నిర్వహించే తేదీపై లేని స్పష్టత

### సుప్రీంకు వెళ్లే యోచనలో కమిషన్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తిరిగి పరీక్షను ఎప్పుడు నిర్వహించాలనే దానిపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) స్పష్టత ఇవ్వలేదు. అయితే హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుపై టీఎస్‌పీఎస్‌సీ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఒకసారి పరీక్షను రద్దు చేసి తిరిగి రెండోసారి నిర్వహించిన నేపథ్యంలో మరోసారి పరీక్షను నిర్వహించడం అంటే మెయిన్స్‌కు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఇబ్బందికరంగా ఉంటుందని.. అలాగే తిరిగి పరీక్షను నిర్వహించాలంటే శ్రమతో కూడుకున్నది.. ఖర్చు కూడా అవుతుందని ఈ నేపథ్యంలో కమిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను దాఖలు చేయడానికి ఇప్పటికే కమిషన్ సభ్యులు ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలుస్తోంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను సుప్రీంకోర్టులో దాఖలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ సుప్రీంకోర్టు కూడా పరీక్షను తిరిగి నిర్వహించాలని తీర్పును ఇస్తే వచ్చే ఏడాది(2024) ఫిబ్రవరిలో నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం 2022 ఏప్రిల్‌లో టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికే షన్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్-1 పరీక్ష కోసం సుమారు 3 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వారికి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను 2022 అక్టోబర్ 16న నిర్వహించారు. ఈ పరీక్షకు 2.82 లక్షల మంది పరీక్ష రాశారు. వారిలో 25,050 మందిని మెయిన్స్ పరీక్షలకు అర్హులుగా ప్రకటించారు. అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో టీఎస్‌పీఎస్‌సీ నిర్వహిం చిన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు లీక్‌కావడంతో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తున్నట్టు మార్చి 15న టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. అనంతరం జూన్ 11న రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించింది. ఈ సారి జరిగిన పరీక్షకు 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే ఈ పరీక్షలో అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్ లేకుండా ఉన్న ఓఎంఆర్ షీట్స్‌ను అనుమతించారని.. అలాగే బయోమెట్రిక్‌ను అమలు చేయలేదని కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయిం చారు. దీంతో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని సింగిలన జడ్జి తీర్పునిచ్చారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ టీఎస్‌పీఎస్‌సీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా గ్రూప్-1ప్రిలిమ్స్ పరీక్షనురద్దు చేసి తిరిగి నిర్వహిం చాలని తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో టీఎస్‌పీఎస్‌సీ సుప్రీంకోర్టును ఆశ్ర యించాలని నిర్ణయించి అందుకు తగ్గప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది.

## రూ.5వేల కోట్లతో గౌడల సంక్షేమానికి సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాలి

### తెలంగాణ గౌడ కల్లుగీత సమన్వయ కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** రూ.5వేల కోట్లతో గౌడల సంక్షేమానికి సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాలని తెలంగాణ గౌడ కల్లుగీత సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ కోరారు. మంగళ వారం సమన్వకమిటీ ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సలహాదారు మల్లు రవికి గౌడ్‌ల సమస్యలపై మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలోని కమిటీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడారు. వైన్స్, బార్లలో 50శాతం సబ్సిడీతో కల్లు గీత సొసైటీలకు ఇవ్వాలని, లిక్కర్ కంపెనీలకు 50శాతం గౌడ్‌లకే ఇవ్వాలని, 50సంవత్సరాలు పైబడిన గీత వృత్తిదారులకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, గీత వృత్తిని ఆబ్కారీ శాఖ నుంచి తొలగించి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయా లని, జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పేరు పెట్టాలని, సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరును పెట్టాలని, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాల యానికి పాపన్న పేరును పెట్టాలని వినతిపత్రాన్ని అందించి కోరడం జరిగిం దన్నారు. అంతేకాకుండా ఎన్నో సంవత్సరాల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్న మైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన సోనియాగాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. గౌడల సమస్యలను ఏ పార్టీ అయితే తమ మేనిఫెస్టోలో చేర్చుతుందో ఆపార్టీలకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందన్నారు.

## టిఎస్ఆర్టీసీ దసరా ధమాకా..

### బస్కెక్కితే బహుమతులు, విజయదశమికి లక్కీడ్రా నిర్వహణ

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** దసరా పండుగకు సొంత ఊళ్లకు ప్రయాణించే వారికి టీఎస్ఆర్టీసీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలసి సొంత ఊళ్లకు వెళితే రూ.11 లక్షల విలువైన బహుమతులు గెలుచుకునే అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది. ప్రయాణికులు తమ ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనకాల పూర్తి పేరు ఫోన్ నంబరు వారి బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లలో వేస్తే సరిపోతుంది. రాఖీ పౌర్ణమి మాదిరిగానే దసరాకు సైతం లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన ప్రయాణికులకు రూ.11లక్షల నగదు బహుమతులు అందిం చనుంది. ప్రతీ రీజియన్‌కు ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు కలిపి మొత్తంగా 110మందికి ఒక్కొక్కరికి రూ.9900 చొప్పున బహుమతులు ఇవ్వ నుంది. ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఎండి వీసీ సజ్జన్నార్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ, దసరా చాలా పెద్ద పండుగలనీ, ఈ పర్వదినాల్లో పెద్ద సం ఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని చెప్పారు. ఈనెల 21 నుంచి 23 తేదీ వరకు తిరిగి 28 నుంచి 30 తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రతీ ఒక్కరూ ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆయా తేదీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఈ లక్కీ డ్రాకు అర్హులేనని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యార్థం 5265 బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈనెల 13 నుంచి 24 వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది.

# ముఖ్యమంత్రికి ఇంద్రకీలాద్రి మహోత్సవాల ఆహ్వానపత్రిక



ముఖ్యమంత్రి ఆహ్వానపత్రిక అందిస్తున్న ఆలయాధికారులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 10, ప్రభాతువార్త" :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశ్వీయూజ మాసం అక్టోబర్ 15 నుండి 23 వరకు జరిగే దసరా నవరాత్రి మహోత్సవాలకు డిప్యూటి సిఎం మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు'లు రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆహ్వానపత్రికతో పాటు వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ప్రసాదాలు అందచేశారు.

- దసరా నవరాత్రుల పర్యవేక్షణ:

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశ్వీయూజ మాస దసరా నవరాత్రుల ఏర్పాట్లను గత అనుభవం దృష్టిలో పెట్టుకొని అధికారుల సమన్వయంతో ఉత్సవాలలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను మంగళవారం దేవదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.కరికల్ వలవెన్, కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, పోలీస్ కమీషనర్ కాంతిరాణా టాటా, ఆలయ ఈవో భ్రమరాంబ ఇతర అధికారులతో బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి రోజు దాదాపు 50 నుండి 60వేల మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకోనున్నారని 20తేదీన మూల నక్షత్రం రోజు ఒక లక్షా 50వేల నుండి 2 లక్షల వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకోనున్నారని అంచనావేయడం జరిగిందన్నారు. కెనాల్ రోడ్డులోని వినాయకుడి గుడి నుండి క్యూలైన్లు భవానీపురం నుండి వచ్చే భక్తులకు కుమ్మరిపాలెం సెంటర్ హెడ్ వాటర్ వర్క్ నుండి క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, కెనాల్‌రోడ్డులో గతంలో వినాయకుడి గుడి నుండి భక్తులకోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు మోడల్ గెస్ట్‌హౌస్ ఎదురూ కొండ పక్క నుడి టోల్‌గేట్ మీదుగా చేరుకునేలా ఏర్పాటు చేశారు. ఇటీవల కొండచరియలు విరిగి పడినందున మోడల్ గెస్ట్ హౌస్ వద్ద ఎడమవైపుకు మళ్ళించి ఫ్లై ఓవర్ కింద నుండి ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై నుండి ఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి చేరుకునేలా నిర్ణయించడమైనది. ఫుట్ ఓవర్ బ్రిడ్జి కింద నుండి అవసరమైన వాహనాలు ఉత్సవ విగ్రహాల ఊరేగింపులను మాత్రమే అనుమతించడం జరుగుతుందని మిగిలిన వాహనాలు ఫ్లై ఓవర్ మీదుగా కుమ్మరిపాలెం వైపు నుండి గాలి గోపురం ఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి చేరుకునేల చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, డిసిపి విశాల్ గున్ని, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.భ్రమరాంబ, ట్రస్టుబోర్డు సభ్యులు, అడిషనల్ డిసిపి ప్రసాద్, ఎసిపిలు హనుమంతరావు, రామచంద్రరావు, సిఐలు సురేష్‌రెడ్డి, సుధాకర్, రామచంద్రరావు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోటేశ్వరరావు ఎల్ రమా తదితరులు పాల్గొన్నారు.

- ఆలయంలో ప్రముఖులు :

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె నారాయణస్వామి రాగా ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు ఆశీర్వచనాలు అందచేయగా అధికారులు ప్రసాదము శేషవస్త్రము అందచేశారు.

- నిత్య అన్నదాన విరాళం :

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిత్య అన్నదాన పథకమునకు గుణదలకు చెందిన దేవినేని అవినాష్ భార్య సుధీర, క్రాంతి'లు రూ.2,01,116/-లు విరాళాన్ని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు.

అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు ఆశీర్వచనాలు అందచేయగా అధికారులు ప్రసాదము శేషవస్త్రము అందచేశారు. వీరితో ఆలయ ట్రస్టుబోర్డు సభ్యురాలు బచ్చు మాధవీకృష్ణ కూడా ఉన్నారు.

### సహకార సంఘంలో రూ.30 లక్షలు గోల్‌మాల్

## రుణాలు కట్టినా బకాయిలున్నట్లు రైతులకు నోటీసులు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అవినీతి, అక్రమాలకు చిరునామాగా మారాయి. రైతుల పేర్లతో పంట రుణాలు తీసుకుని స్వాహా చేస్తున్న సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. ఈ విధంగాన రాష్ట్రంలోని నిజామాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో దాదాపు 30 లక్షల రూపాయల మేర పంటల రుణాలకు సంబంధించిన సొమ్ము గోల్‌మాల్ జరిగినట్లు వెలుగుచూశాయి. రుణాలు చెల్లించినా, బకాయిలు కట్టాలని రైతులకు నోటీసులు రావడంతో అసలు విషయం బయటపడింది. దాదాపు 30 మంది రైతులు కోటగల్లీలోని సహకార సంఘం కార్యాలయానికి వచ్చి అక్కడి ఉద్యోగులను నిలదీశారు. తాము తీసుకున్న పంట రుణాలను 2022లోనే చెల్లించామని స్పష్టం చేశారు. రుణాు చెల్లించిన నేపథ్యంలో అప్పటి సహకార సంఘం కార్యదర్శి, క్యాషియర్ ఇచ్చిన రశీదులు, నో డ్యూస్ సర్టిఫికెట్లను సంఘం చైర్మన్, వైస్ చైర్మన్లకు చూపించారు. రుణాలు పూర్తిగా చెల్లించినా, బకాయిలు కట్టాలని నోటీసులు పంపించడం ఏమిటని ప్రశ్నించారు. తమకు ప్రభుత్వం అమలు చేసిన పంట రుణాల మాఫీ కూడా వర్తించ లేదని తెలిపారు. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్లు సహకార సంఘం రికార్డులను పరిశీలించగా, పంట రుణాలకు సంబంధించి వాయిదా మీరిన బకాయిలు ఇప్పటికీ ఉన్నట్లు గుర్తించారు. కాగా అవినీతి ఆరోపణలపై సహకార సంఘం కార్యదర్శి గత ఏడాది సస్పెండ్ అయ్యారు. ఈ రుణాలు కూడా అప్పటి సహకార సంఘం కార్యదర్శి ఆధ్వర్యంలోనే గోల్‌మాల్ జరిగిందని, దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లతామని ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘం చైర్మన్ రైతులకు హామీ ఇచ్చారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్‌తో ఇంకా సీట్లపై అవగాహన కుదరలేదు

### ఎన్నికలకు 6 నెలల ముందు ఎలాంటి హామీలను అమలు చేయకుండా చూడాలి: సీపీఐ జాతీయ కార్యదర్శి




మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న నారాయణ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయ అవగాహన కుదిరిందని, ఇంకా సీట్ల అవగాహన కుదరలేదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. ఊహాగానాలు నమ్మవద్దని, చర్చలు ఆశాజనకంగా ఉన్నాయని అవి పరిష్కారం అవుతాయని విశ్వసిస్తున్నట్టు నారాయణ తెలిపారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో ఆయన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పల్లావెంకట్‌రెడ్డి, ఈటీ నరసింహాలతో కలిసి మంగళవారం మీడియాతో మాట్లాడారు. సీపీఐ, సీపీఎ పార్టీలు చెరి 5 సీట్లు కావాలని కాంగ్రెస్‌ను కోరుతూ జాబితాను ఇచ్చాయని.. దీనిపై జాతీయ నాయకత్వాలు మాట్లాడుతున్నాయని నారాయణ తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కూడా సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, అజీజ్ పాషా, తాను కలిసి మాట్లాడామన్నారు. ఇక్కడ కూడా సీపీఐ, సీపీఎంలతో కాంగ్రెస్ విడివిడిగా చర్చలు జరుపుతోందని నారాయణ వెల్లడించారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రతిపాదించిన స్థానాలలో పరస్పరం వివాదం లేవని, ఇద్దరిని కలిపి చర్చలు జరిపితే బాగుండేదని అభిప్రాయపడ్డారని అన్నారు. జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి ఉన్నాయని, రాష్ట్రాలలో కొన్ని చోట్ల కలిసి కొన్నిచోట్ల విభేదించుకుంటున్నామని తెలిపారు. కేరళ, పశ్చిమబెంగాల్ ఇండియా కూటమి భాగస్వాముల ఆయా రాష్ట్రాలలో జరిగే ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేసినా దేశస్థాయిలో మాత్రం బీజేపీకి వ్యతిరేకంగా ఒక్కటిగా ఉన్నాయని స్పష్టం చేశారు. 5 రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా ఛత్తీస్‌ఘడ్‌లో సీపీఐ బస్తర్ ప్రాంతంలో 7 స్థానాలు, ఇతర ప్రాంతాల్లో 7 స్థానాలు కలిపి 14 చోట్ల పోటీ చేస్తున్నదని సీపీఎం, సీపీఐ కలిసి 40 నుంచి 45 స్థానాల్లో పోటీ చేస్తున్నాయని తెలిపారు. మధ్యప్రదేశ్‌లో కూడా సీపీఐ 15 స్థానాల్లో, సీపీఎం 14 స్థానాల్లో ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయని నారాయణ తెలిపారు. రాజస్థాన్‌లో సీపీఐ 14, సీపీఎం 15 స్థానాల్లో పోటీ చేస్తున్నాయని తెలిపారు. అక్కడ కాంగ్రెస్‌తో అవగాహన లేదని, తెలం గాణలో మాత్రం రాజకీయ అవగాహన ఉన్నదని నారాయణ వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడేందుకు 6 నెలల ముందు నుండే ఎలాంటి ఎన్నికల హామీలు, వరాలు, పథకాలు ప్రకటించకుండా అధికారుల బదలీలు చేయకుండా నిరోధించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ సూచించారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఆయన లేఖ రాశానని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలు వడేందుకు ఒకటి, రెండు ముందు కూడా పోలీసులు, సివిల్ రెవిన్యూ అధికారులను ప్రభుత్వాలు బదలీలు చేస్తున్నాయని తెలిపారు. పాలక పక్షాలు తమ ఇష్టాఇష్టాలను అనుసరించి, ఎన్నికల్లో రాజకీయ ప్రయో జనాలు పొందేవిధంగా ఈ బదలీలు చేస్తున్నాయని విమర్శించారు.

## థర్మల్ పవర్ ప్రాజెక్టు కార్మికుల ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జైపూర్ ఎన్టీపీసీ యాజమాన్యం హక్కులను కాలరాస్తోందని ఆరోపిస్తూ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు ఎదురుగా కార్మికులు నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల సంఘనేతలు మాట్లాడుతూ ఐదేండ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని నొక్కిచెప్పిందన్నారు. అలాగే స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్లను తొలగించాలని, ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల కార్మికులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అంతేకాకుండా ఎన్టీపీసీ క్యాంటిన్‌లో భోజనం నాసిరకంగా ఉందని, వెంటనే క్యాంటిన్ కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు ఎన్టీపీసీ యాజమాన్యం బోనస్ చెల్లించకపోవడం బాధాకరమన్నారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్ని వర్గాలలో నిరాశ

## 14న సడక్ బంద్ విజయవంతం చేయాలి: ప్రొ.కోదండరాం పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రసాజ్వామిక పద్దతుల కారణంగా అన్ని వర్గాల ప్రజలు నిరాశలో కూరుకుపోయారని తెలంగాణ జన సమితి అధినేత ప్రొ.కోదండరాం అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంపై నిరుద్యోగులు, యువత అసంతృప్తిని వ్యక్తం చేయడానికి, టీఎస్‌పీఎస్‌సీ వైఫల్యంపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్‌తో ఈనెల 14న తలపె ట్టిన సడక్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని నాలుగు రహదారులపై అఖిలపక్ష పార్టీలతో కలసి నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ మహబూబ్‌నగర్, హైదరాబాద్ వరంగల్, హైదరాబాద్ రామ గుండం, హైదరాబాద్ విజయవాడ రహదారిలో సడక్ బంద్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టీఎస్‌పీఎస్సీ ప్రస్తుత బోర్డు చైర్మన్‌తో సహా సభ్యులను తొలగించి నిబంధనల ప్రకారం కొత్త సభ్యులను నియమించాలనీ, టీఎస్‌పీఎస్సీని సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలనీ, పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి పరీక్ష రాసిన అభ్యర్థులకు రూ.మూడు లక్షల పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం డిమాండ్ చేశారు.

## తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో విభిన్న వాతావరణం చోటు చేసుకుంటోంది. గత పది రోజులుగా వర్షం జాడ లేకుండా పోవమే కాకుండా ఉష్ణోగ్రతలు సైతం భారీగా పెరిగాయి. ఈ క్రమంలో వర్షాలపై హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక సమాచారం అందించింది. రాష్ట్రంలో ఈ నెల 11వ తేదీ నుండి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా ఒకటి, రెండు చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాల తిరోగ మనం ఇప్పటికేన ప్రారంభం కాగా, వీటి ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. కాగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కాగా, జూన్ నెలలో ఆశించినంతగా వర్షాలు కురవలేదు. జూలై చివరి వారంలో వానలు దంచి కొట్టగా, వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఇక అగస్టు నెలలో అంతంత మాత్రంగానే వర్షాలు పడ్డాయి. సెప్టెంబరు నెలలో అడపాద డపా వానలు కురిశాయి. ఈ సారి తెలంగాణలోని 18 జిల్లాల్లో అధిక వర్షపా తం నమోదు కాగా, మిగిలిన జిల్లాల్లో లోటు వర్షపాతం రికార్డయింది.

## ఇంగ్లాండ్ చేతిలో బంగ్లా చిత్తు

### 134 పరుగుల తేడాతో విజయం

**ధర్మశాల :** బంగ్లాదేశ్‌పై ఇంగ్లాండ్ ఘనవిజయం సాధించింది. వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ధర్మశాల వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ ప్రదర్శన చేసిన ఇంగ్లండ్ ..137 పరుగులు తేడాతో బంగ్లాను చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 364 పరుగులు చేసింది. ఓపెనర్ డేవిడ్ మలన్ (140: 107బంతుల్లో 16ఫోరున్న, 5సిక్స్‌లు )సెంచరీరితో విరుచు కుపడగా ..జోరూట్ (82: 68బంతుల్లో 8ఫోర్లు, 1సిక్స్)తో మెరుపులు మెరిపించాడు. బెయిన్‌స్టో (52: 59బంతుల్లో ) ఆఫ్‌సెంచరీ సాధించాడు. అనంతరం లక్ష్యచేధను బరిలో దిగిన బంగ్లాదేశ్ 48.1 ఓవర్లలో కేవలం 227 పరుగులు చేసి ఆలౌటయ్యింది. ఓపెనర్ లిటన్‌దాస్ (76), ముస్పికర్ రహీమ్ (51) పోరాడినా ఫలితం లేకుండా పోయింది. మిగతావారెవ్వరూ చెప్పుకోదగ్గట్లుగా రాణించకపోవడంతో ఇంగ్లాండ్ గెలుపొందింది. ఇంగ్లాండ్ బౌలర్లలో రీస్‌టూప్లే 4వికెట్లు పడగొట్టగా ..వోక్స్ 2 వికెట్లు తీశాడు. సామ్‌కరన్ , మూర్క్‌వుడ్, అదిల్ రషీద్, లివింగ్‌స్టోన్ తలో వికెట్ తీశారు.

# షఫీక్, రిజ్వాన్ సూపర్ సెంచరీలు





## రికార్డు ఛేజింగ్‌తో శ్రీలంకను ఓడించిన పాకిస్థాన్

### ఆరు వికెట్లతేడాతో ఘనవిజయం

**హైదరాబాద్:** వన్డేవరల్డ్‌కప్‌లో భాగంగా ఉప్పల్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ వవిజయం సాధించింది. అబ్దుల్లా షఫీక్ (113), మహ్మద్ రిజ్వాన్ (131) చెరో సెంచరీతో దుమ్మలేపారు. ఫలితంగా శ్రీలంక నిర్దేశించిన 345 పరుగుల లక్ష్యాన్ని 10బంతులు మిగిలి ఉండగానే 4వికెట్ల నష్టానికి చేధించారు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకను ఆదిలోనే దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించింది. కానీ శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లు దుమ్ముదులిపారు. ఓపెనర్ కుశాల్ పెరీరాను పాక్ పేసర్ హసన్ డకౌట్ చేసి ఆరంభంలోనే దెబ్బకొట్టాలని ప్రయత్నించినప్పటికీ చెలరేగి ఆడారు. మరో ఓపెనర్ పాతుమ్ నిసాంక (51) ఆఫ్ సెంచరీతో మెరిశాడు. అతడితో జోడీ కట్టిన కుశాల్ మెండీస్ (122) కూడా పరుగుల వర్షం కురిపించాడు. కేవలం 65బంతుల్లోనే ఆఫ్ సెంచరీ పూర్తి చేశాడు. సమరవిక్రమ కూడా 89బంతుల్లోనే 108 పరుగులు చేశాడు. ఫలితంగా మిగిలిన ప్లేయర్లు అంతా తొందరగానే పెవిలియన్ చేరినప్పటికీ శ్రీలంక 9వికెట్ల నష్టానికి 344 పరుగులు చేసి పాక్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. శ్రీలంక నిర్దేశంచిన 345 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు పాక్ బ్యాట్స్‌మెన్‌లు చివరివరకు చెమటోడ్చారు. ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (12) ,కెప్టెన్ బాబర్ అజామ్ (10) విఫలమైనవేళ అబ్బుదల్లా షఫీక్ (113), మహ్మద్ రిజ్వాన్ (131) చెలరేగి ఆడారు. ఇద్దరూ చెరో సెంచరీతో జట్టుకు భారీ స్కోరును అందించారు. షఫీక్ ఔటైనా తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన సౌద్ షకీల్ (31) ,ఇఫ్తిఖర్ అహ్మద్ కూడా రిజ్వాన్‌కు సపోర్టుగా నిలిచాడు. ఫలితంగా 10బంతులు మిగిలిఉండగానే 6వికెట్లన్న తేడాతో శ్రీలంకపై పాక్ విజయం సాధించింది.

## రెండోమ్యాచ్‌కు టీమ్ ఇండియా రెడీ

### నేడు ఢిల్లీ అరుణ్‌జైట్లీ స్టేడియంలో అఫ్ఘానిస్థాన్‌తో ఢీ

**ఢిల్లీ:** వరల్డ్‌కప్‌లో భాగంగా భారత్ తన రెండోమ్యాచ్‌కు సిద్ధమైంది. బుధవారం ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఆఫ్ఘానిస్తాన్‌తో తలపడనుంది.ఇటీవల అస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ప్లేయర్లు ఏమేరకు రాణించారో అందిరికీ తెలిసిందే. 200పరుగుల టార్గెట్‌ను ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత జట్టు 2పరుగులకే 3వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే అంతటి నిరాశలో ఆశాదీపంగా కేఎల్‌రాహుల్, విరాట్ కోహ్లీ కీలక ఇన్నింగ్ ఆడి జట్టు విజయ తీరాలకు చేర్చారు.దీంతో ఈమ్యాచ్‌లోనూ తొలిపోరులో అదరగొట్టిన కోహ్లీ -కెఎల్ రాహుల్‌పైనే అందరి కళ్లు ఉన్నాయి.
అసీస్‌తో ఆరువికెట్ల తేడాతో గెలిచి ప్రపంచకప్‌లో శుభారంభం చేసిన టీమ్‌ఇండియా మరో విజయంపై కన్నేసింది.అఫ్గాన్‌తో జరిగే మ్యాచ్‌లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది. అస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో బౌలర్లు అదరగొట్టినా ..బ్యాటింగ్‌లో రోహిత్, ఇషాన్, శ్రేయస్ అయ్యర్ డకౌట్ కావడం అభిమానులను ఆందోళనకు గురిచేసింది. అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌లో రాణించాలని కోరుకుంటున్నారు.

**ఆస్పత్రి నుంచి గిల్ డిశ్చార్జ్ ..పాకిస్థాన్ మ్యాచ్‌కూ డౌటే**

అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాడు. గతకొన్ని రోజులుగా డెంగీతో బాధపడుతున్న అతడు ప్రపంచకప్‌లోలో అస్ట్రేలియాతో జరిగిన తొలిమ్యాచ్‌కు దూరమయ్యాడు. బుధవారం అఫ్గానిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కూఅందుబాటులోకి ఉండటం లేదు. మరోవైపు పాక్ మ్యాచ్‌కు మరోమూడురోజుల సమయమే ఉంది. దీంతో ఆమ్యాచ్‌లో గిల్ ఆడేది అనుమానే .అసీస్ మ్యాచ్‌లో గిల్ స్థానంలో ఇషాన్ కిషన్ రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసిన విషయం తెలిందే. శుభ్‌మన్ అందుబాటులోకి వచ్చేవరకు రోహిత్‌తో కలిసి ఇషాన్ ఓపెనింగ్ చేస్తాడు.





మంగళవారం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియలో ఆసియా గేమ్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న ప్రధాని మోడీ

## చరిత్ర సృష్టించారు... దేశం గర్విస్తోంది

### ఆసియా గేమ్స్ విజేతలతో ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ :** దేశానికి రికార్డు స్థాయిలో పతకాల పంట పండించిన ఆసియాగేమ్స్ విజేతలను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అభినందించారు. మంగళవారం సాయంత్రం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆసియన్ గేమ్స్ టీమ్‌ను మోదీ స్వయంగా కలుసుకుని అబినందించారు. అన్నిరంగాల్లో క్రీడాకారులు అద్భుతంగా రాణించి చరిత్రను సృష్టించారంటూ ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా మహిళా అథ్లెట్లు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు.

## జిడిపి వృద్ధి అంచనాను పెంచిన ఐఎంఎఫ్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** అంతర్జాతీయ ప్రతికూలతల్లోనూ భారత్ అద్భుతమైన పనితీరును కనబరుస్తోంది. ఇతర దేశాల ఆర్థికాల కంటే మెరుగ్గా ముందుకు దూసుకుపోతోంది. ఈ క్రమంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ భారతదేశ 2024 జిపిడి వృద్ధి అంచనాను సవరించింది. గతంలో అందించిన 6.1శాతం వృద్ధిరేటును 20 బేసిస్ పాయింట్లు పెంచి 6.3శాతంగా పేర్కొంది. ఐఎంఎఫ్ తన అక్టోబర్ 2023 వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ నివేదికలో ఈ వివరాలను మంగళవారం విడుదల చేసింది.
ఈ క్రమంలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.5శాతానికి పెరుగుతుందని పేర్కొంది. అయితే 2025లో ఇది 4.6శాతానికి చేరుకుంటుందని తన అంచనాల్లో వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో భారత వృద్ధి బలంగా ఉంటుందని అంచనా వేసింది. ఇది ఏప్రిల్-జూన్‌లో ఊహించిన దాని కంటే బలమైన వినియోగాన్ని ప్రతిబింబిస్తున్నట్లు తెలిపింది. ఇదే క్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 2024 జిడిపి వృద్ధి అంచనాను 6.5 శాతంగా ఉంటుందని ఇప్పటికే తమ అంచనాలను ప్రకటించాయి. ఐఎంఎఫ్ మంగళవారం చైనా, యూరో ప్రాంతంలో వృద్ధికి సంబంధించి తన అంచనాలను తగ్గిస్తూ ప్రకటన చేసింది. అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన బలంతో ఉందని పేర్కొన్నప్పటికీ, మొత్తం ప్రపంచ వృద్ధి తక్కువగా, అసమానంగా ఉందని పేర్కొంది. ఐఎంఎఫ్ తన తాజా వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్‌లో 2023 గ్లోబల్ రియల్ జిడిపి వృద్ధిని 3.0శాతం వద్ద మార్చకుండా స్థిరంగా కొనసాగించింది. కరోనా మహమ్మారి, ఉక్రెయిన్‌పై రష్యా దాడి, గత సంవత్సరం ఇంధన ఇంధన సంక్షోభం నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం కొనసాగిందని ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ పియరీ-ఒలివర్ గౌరించాస్ అన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా వృద్ధి పోకడలు చాలా భిన్నంగా ఉన్నాయని, మధ్యకాలిక వృద్ధికి అవకాశాలున్నాయన్నారు. చైనాలో రియల్ ఎస్టేట్ సంక్షోభం, అస్థిర వస్తువుల ధరలు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ద్రవ్యోల్బణంలో పునరుజ్జీవనానికి సంబంధించిన నష్టాల గురించి గౌరించాస్ ఆందోళన వ్యక్తం చేశారు.



## మూడు నెలల కనిష్టానికి సిపిఐ ద్రవ్యోల్బణం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** భారత్ గణాంకాల మంత్రిత్వ శాఖ సెప్టెంబర్‌కు సంబంధించిన వినియోగదారుల ధరల సూచి డేటాను, ఆగస్టులోని పారిశ్రామిక ఉత్పత్తి డేటాను అక్టోబరు 12న విడుదల చేయనుంది. అందుకు నిపుణులు కారణాలను విశ్లేసిస్తున్నారు. భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబరులో మూడు నెలల కనిష్టానికి పడిపోయే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. వినియోగదారుల ధరల సూచి (సిపిఐ) ద్రవ్యోల్బణం ఆగస్టులో 6.83 శాతంగా ఉంది. కానీ సెప్టెంబరు నెలకు అది 5.4శాతానికి తగ్గుతుందని అంచనా. పారిశ్రామికోత్పత్తి సూచి జులైలో 5.7తో పోలిస్తే ఆగస్టులో 9.1కు పెరిగినట్లు తెలుస్తుంది. అయితే ఇది గడచిన 14 నెలల్లో అత్యధికం. సెప్టెంబరులో టమాటా ధరలు సాధారణ స్థితికి రావడంతో నెలవారీగా ఖర్చుల శాతం తగ్గినట్లు నిపుణులు చెబుతున్నారు. దాంతో పాటు ఇండియన్ మార్కెట్‌లు జీవితకాలపు గరిష్టాల్లో ట్రేడయ్యాయి. అయితే అదే సమయంలో ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబర్‌లో ఉల్లి ధరలు 12శాతం పెరిగాయి. తృణధాన్యాలు, పప్పుల ధరలు పెరిగాయి. సెప్టెంబర్‌లో అంతర్జాతీయ చమురు ధరలు దాదాపు 8.8శాతం పెరిగినప్పటికీ, చమురు మార్కెటింగ్ కంపెనీలు మాత్రం ధరలపై ఎలాంటి ప్రభావం చూపకపోవడం కొంత ఊరట కలిగించినట్లు కొన్ని వర్గాలు తెలిపాయి. అన్ని కారణాల వల్ల ద్రవ్యోల్బణం దాదాపు ఒకటిన్నర శాతం తగ్గుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 10:** ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తల నేపథ్యంలో సోమవారం క్షీణించిన సూచీలు, మంగళవారం మాత్రం బలంగా తిరిగి కోలుకున్నాయి. ఇప్పటికిప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, చమురు సరఫరాపై యుద్ధం ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చుననే అంచనాలు మార్కెట్లలో ఉత్సాహం నింపాయి. దీంతో చివరికి సెన్సెక్స్ 566.97 పాయింట్లు పెరిగి 66,079.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 177.50 పాయింట్లు పెరిగి 19,689.85 పాయింట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, మారుతి సుజుకి వంటి షేర్లు లాభా ల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంకు తమయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా శివ్ భజరంగ్ సింగ్ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపింది. బ్యాంకు షేరు 1.53శాతం పెరిగి 409.40 రూపాయల వద్ద నిలిచింది. రెండో త్రైమాసికంలో విక్రయాల బుకింగ్‌లు 52శాతం పెరిగి అజ్మీరా రియాలిటీ అండ్ ఇన్‌ఫ్రా ఇండియా లిమిటెడ్ తెలిపింది. దీంతో ఈ సంస్థ షేరు 11.93శాతం ర్యాలీ చేసి 417.50 రూపాయల వద్ద ముగిసింది.



## ఎల్ఐసి మార్కెట్ వాటా తగ్గుదల

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి మార్కెట్ వాటా క్షీణించింది. జీవిత బీమా రంగంలో తనకు ఎదురులేదంటూ ఇన్నాళ్లు నిరూపించుకుంటూ వచ్చిన ఆ సంస్థ మార్కెట్ వాటా సెప్టెంబరు నెలలో తగ్గుముఖం పట్టింది. ఎల్ఐసి కొత్త బిజినెస్ ప్రీమియం వసూళ్లు దాదాపు 10శాతం మేర తగ్గాయి. గతేడాది ఇదే సమయంలో 68.25శాతంగా ఉన్న ఎల్ఐసి మార్కెట్ వాటా, ఈ యేడాది 58.50 శాతానికి తగ్గింది. అదే సమయంలో ప్రైవేట్ సంస్థల మార్కెట్ వాటా స్వల్పంగా పెరగడం విశేషం. అయితే ప్రైవేట్ సంస్థల అన్నింటి వాటా కలిపినా ఎల్ఐసి మార్కెట్ వాటాకు ఇంకా చాలా దూరంలో ఉండడం విశేషం. ఎల్ఐసి సహా వివిధ జీవిత బీమా సంస్థల సెప్టెంబర్ నెల వ్యాపార సరళికి సంబంధించిన డేటాను లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తాజాగా వెల్లడించింది. సెప్టెంబరు నెలలో రూ.92,462 కోట్ల విలువైన ప్రీమియంలను ఎల్ఐసి విక్రయించడం విశేషం. పార్టిసిపేటింగ్ ప్రొడక్ట్‌లు తక్కువగా అమ్ముడవ్వడం, నాన్ పార్టిసిపేటింగ్ ప్రొడక్ట్‌లు తగినంత లేకపోవడం, కొన్ని బీమా ప్లాన్‌ల ఫీచర్లు, ధరల్లో మార్పులు వంటివి ఎల్ఐసి మార్కెట్ క్షీణతకు కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అదే సమయంలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థల మార్కెట్ వాటా పుంజుకోవడం విశేషం. 2022 సెప్టెంబరులో 31.75 శాతంగా ఉన్న వీటి వాటా, ఈ యేడాది 41.50 శాతానికి పెరిగింది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్‌నే తీసుకుంటే, సెప్టెంబర్‌లో మార్కెట్ వాటా 6.07 శాతం నుంచి 8.31 శాతానికి పెరిగింది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వాటా 7.19 శాతం నుంచి 10.27శాతానికి పెరిగింది. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ అలియాన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ మార్కెట్ వాటా కూడా ఒక్కోన శాతం మేర పెరగడం విశేషం. మరోవైపు ఇప్పటికీ ఏజెంట్ల నెట్‌వర్క్‌పైనే ఎల్ఐసి ఎక్కువగా ఆధారపడుతోందని అనలిస్టులు చెబుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన వ్యాపారంలో 96శాతం కొత్త పాలసీలు, ఏజెంట్లు, ఇన్సూరెన్స్ అడ్వైజర్ల రూపంలో వచ్చినవే. అదే సమయంలో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 18, హెచ్‌డిఎఫ్‌సి 20శాతం పాలసీలు మాత్రమే ఏజెంట్ల నుంచి రావడం విశేషం. ప్రైవేట్ కంపెనీలు ప్రధానంగా డిజిటల్ బాటపడుతుండగా, ఎల్ఐసి మాత్రం ఇంకా ఏజెంట్లపైనే ఆధారపడుతోందని పేర్కొంటున్నారు.

# వాణిజ్యం

## బ్యాంకు ఆఫ్ బరోడా వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల జరిగిన ఎంపిసి సమావేశంలో కూడా వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. దీంతోచాలా బ్యాంకులు తమ రుణరేట్లతో పాటు డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేట్లలో మార్పులు ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకు ఆఫ్ బరోడా ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. ముందుగా మూడేళ్ల వరకు చేసే డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీని పెంచింది. ఈ రేటు రూ.2కోట్ల కంటే తక్కువ మొత్తం డిపాజిట్లపై వర్తిస్తుందని బ్యాంకు పేర్కొంది. 2-3 యేళ్ల మధ్య కాలానికి సీనియర్ సిటిజన్లు చేసే డిపాజిట్లపై ప్రస్తుతం 7.90శాతం వరకు వడ్డీని అందిస్తున్నట్లు సంస్థఅధికారి వెల్లడించారు. సాధారణ పౌరులకు బ్యాంకు 7.40శాతంవరకు, సీనియర్ సిటిజన్లకు 7.90శాతం వరకు వడ్డీరేట్లను అందిస్తోంది. బ్యాంకు తన తిరంగా ప్లస్ డిపాజిట్‌స్కీమ్‌పై వడ్డీరేట్లను 399 రోజులకు మార్చింది. సీనియర్ సిటిజన్లు స్కీమ్ కింద కాల్ చేయని డిపాజిట్లపై 7.80శాతం వడ్డీని పొందుతారని తెలిపింది.

## డిఫెన్స్ స్టాక్స్ ర్యాలీ

**ముంబై,అక్టోబరు 10:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో డిఫెన్స్ రంగ స్టాక్‌లు కొంత లాభాల్లో ట్రేడవుతున్నాయి. అమెరికాకు చెందిన వాటితో పాటు ఇండియన్ మార్కెట్‌లో లిస్ట్ అయిన డిఫెన్స్ స్టాక్‌లో ర్యాలీ కనబడుతుంది. యుద్ధంలో వాడే వార్‌హెడ్‌ల్లో ఉపయోగించే టెక్నాలజీకి సంబంధించిన కంపెనీలు సమా ఆయుధాలు తయారు చేసే కంపెనీల షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇండియన్ మార్కెట్లో లిస్టయిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్, సోలార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పారస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాల జీస్, భారత్ ఫోర్జ్ లిమిటెడ్ వంటి రక్షణ రంగ స్టాక్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయం లోనూ డిఫెన్స్ స్టాక్స్‌లో మంచి ర్యాలీ కనిపించింది.

## ఉద్యోగుల భద్రతకు టిసిఎస్ కసరత్తు!

**ముంబై, అక్టోబరు 10:** భారత ఐటి దిగ్గజ కంపెనీ టిసిఎస్ విభిన్నమైన ప్రాజెక్టులను నిర్వహిస్తూ భారీ సంఖ్యలో ఉద్యోగులను కలిగి ఉన్న విషయం విదితమే. ఈ క్రమంలో తన టెక్కీల విషయంలో కంపెనీ ప్రస్తుతం అప్రమత్తమైంది. ప్రస్తుతం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కంగారు మొత్తం ఇజ్రాయెల్‌లో ఉన్న ఉద్యోగుల గురించే. ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు టెక్ దిగ్గజం టిసిఎస్ ప్రకటించింది. ఏప్రిల్ 2023 నాటికి ఇజ్రాయెల్‌లో దాదాపు 1,100 మంది టెక్ ఉద్యోగులను కంపెనీ కలిగి ఉంది. ఈ క్రమంలో టిసిఎస్ తన ఉద్యోగుల భద్రతపై చర్యలుచేపట్టింది. ఉద్యోగుల రక్షణను నిర్ధారించడానికి ఇజ్రాయెల్‌లోని హెచ్‌ఆర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. దీనికి తోడు విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి దేశీయ సంస్థలు తమ ఇజ్రాయెల్ ఉద్యోగుల భద్రతపై ఆందోళన చెందుతున్నాయి. అలాగే ప్రస్తుతం అక్కడి పరిస్థితుల కారణంగా ఏర్పడబోయే వ్యాపార నష్టాలను, ప్రభావాన్ని కంపెనీలు అంచనా వేస్తున్నాయి. ఎయిరిండియా వంటి ప్రధాన భారతీయ విమానయాన సంస్థలు ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ సహాయంతో సంఘర్షణ ప్రాంతాల నుంచి తమ సిబ్బందిని ఖాళీ చేయగలిగాయి. ఇదే క్రమంలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ విద్యార్థులు, ముఖ్యంగా ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నవారు భారతీయ అధికారుల నుంచి తదుపరి సూచనల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఈ పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవడానికి ఎంత కాలం పడుతుందోనని కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14